



www.aksharamtelugudaily.com

RNI NO: TELTEL/2018/75419

# సుఫల అక్షరం

సామాన్యుడి అస్త్రం / తెలుగు దినపత్రిక

SUPHALA AKSHARAM


## లండన్ వినాయక నిమజ్జనంలో విషాదం

రోడ్డు ప్రమాదంలో ఇద్దరు హైదరాబాదీల మృతి




WEDNESDAY 3RD SEPTEMBER 2025 EDITOR : SHAIK YACOOB PASHA PAGES : 12 VOLUME : 08 ISSUE : 158 COST : 3\- KHAMMAM, TELANGANA

బుధవారం 3 సెప్టెంబర్ 2025 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా పేజీలు : 12 సంపుటి : 08 సంచిక : 158 వెల : రూ.3/- ఖమ్మం, తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, A SIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI


# బీఆర్ఎస్ పార్టీ సంచలన నిర్ణయం

### పార్టీ నుంచి ఎమ్మెల్సీ కవిత సస్పెన్షన్
### హరీష్, సంతోష్‌లపై విమర్శలతో పార్టీ సీరియస్
### అధ్యక్షుడి ఆదేశాలతో సస్పెండ్ చేస్తున్నట్లు ప్రకటన

**హైదరాబాద్,సెప్టెంబర్2:**
బిఆర్ఎస్ సంచలన నిర్ణయం తీసుకుంది. పార్టీ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ కుమార్తె, ఎమ్మెల్సీ కవితను పార్టీ నుంచి సస్పెండ్ చేస్తున్నట్లు-ప్రకటించింది. పార్టీ వ్యతిరేక కార్యకలాపాలను తీవ్రంగా పరిగణిస్తూ ఈ నిర్ణయం తీసుకున్నట్లు-తెలిపింది. ఈ మేరకు భారత రాష్ట్ర సమితి ప్రధాన కార్యదర్శులు సోమ భరత్‌కుమార్, టి.రవీందర్‌రావు పేరిట ఓ ప్రకటన విడుదల చేసింది.



ఇటీవల కాలంలో కవిత ప్రవర్తిస్తున్న తీరు, కొనసాగిస్తున్న పార్టీ వ్యతిరేక కార్యకలాపాలు భారత రాష్ట్ర సమితికి నష్టం కలిగించేలా ఉన్నాయి. అధిష్ఠానం ఈ విషయాన్ని తీవ్రంగా పరిగణిస్తోంది. కవితను పార్టీ నుంచి సస్పెండ్ చేస్తూ అధినేత కేసీఆర్ నిర్ణయం తీసుకున్నారని భారత రాష్ట్ర సమితి పేర్కొంది. కవిత ప్రస్తుతం నిజామాబాద్ స్థానిక సంస్థల కోటా ఎమ్మెల్సీగా ఉన్నారు. కొంతకాలంగా భారత రాష్ట్ర సమితితో విభేదిస్తున్న కవిత.. ఎక్కువగా తెలంగాణ జాగృతి తరఫున నిర్వహించే కార్యక్రమాలకే పరిమితమయ్యారు. కేసీఆర్ చుట్టూ దెయ్యాలున్నాయని.. తనపై కొందరు కుట్రలకు పాల్పడుతున్నారని ఇటీవల ఆరోపించారు. గతంలో పరోక్ష విమర్శలు చేసిన కవిత.. సోమవారం నిర్వహించిన మీడియా సమావేశంలో మాజీ మంత్రి హరీశ్‌రావు, మాజీ ఎంపీ సంతోష్‌పై తీవ్ర ఆరోపణలు చేశారు. కేసీఆర్‌పై సీబీఐ విచారణ వరకు పరిస్థితి వచ్చాక.. పార్టీ ఉంటే ఎం? లేకపోతే ఎం? అని కవిత వ్యాఖ్యానించారు. బీసీ రిజర్వేషన్ల విషయంలో పార్టీ విధానంతో ఆమె విభేదించారు. ఈ పరిణామాల నేపథ్యంలో కవితను పార్టీ సస్పెండ్ చేసింది. ఇకపోతే కేసీఆర్‌కు మరక అంటించడంలో మాజీ మంత్రి హరీశ్‌రావు, మాజీ ఎంపీ సంతోష్‌ల అవినీతే ప్రధాన కారణమని.. ఇందులో ముఖ్యపాత్ర హరీశ్‌రావుదేనని కవిత తీవ్ర ఆరోపణలు చేశారు. వీరిద్దరి వెనుక ఉండి కుట్రలు చేస్తున్నది ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అని ఆరోపించారు. కేసీఆర్‌పై అభాండాలు వేయడం..

# కవితది వారి కుటుంబ సమస్య

### ఆస్తుల పంపకంలో వచ్చిన తగాదాలు
### ఆమె సస్పెన్షన్‌పై మేం స్పందించబోం
### కవితను కాంగ్రెస్‌లో చేర్చుకునేది లేదు
### పిసిసి చీఫ్ మహేశ్ గౌడ్ తదితరుల విమర్శలు



హైదరాబాద్,సెప్టెంబర్ 2: భారత రాష్ట్ర సమితి నుంచి ఎమ్మెల్సీ కవిత సస్పెండ్ కావడంపై తాము స్పందించబోమని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ అన్నారు. ఆమెపై సస్పెన్షన్ ఆ పార్టీ అంతర్గత వ్యవహారమని చెప్పారు. ఆస్తులు, వాటాల్లో వారి మధ్య తగాదాలున్నాయని గతంలోనే తాను చెప్పినట్లు-గుర్తు చేశారు. ఆ తగాదాలే సస్పెన్షన్‌కు దారి తీసి ఉండొచ్చన్నారు. కొందరు కవిత వెనుక ఉన్నామన్నారు. మరికొందరు హరీశ్‌రావు, సంతోష్ వెనుక ఉన్నామని చెబుతున్నారు. కానీ, మేం ప్రజల వెంట ఉన్నాం. మిగతా ఎవరి వెనకాల లేము. మేం ప్రభుత్వాన్ని నడుపుతున్నాం. ప్రజలు మా వెంట

## సీఎం రేవంత్ రెడ్డికి హైకోర్టులో ఊరట

### కేసులో వ్యక్తిగత హాజరు నుంచి మినహాయింపు



**హైదరాబాద్,సెప్టెంబర్2:**
తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డికి హైకోర్టులో ఊరట లభించింది. 2021లో నమోదైన కేసులో వ్యక్తిగత హాజరు నుంచి తెలంగాణ హైకోర్టు మినహాయింపు ఇచ్చింది. కౌంటర్ దాఖలు

## ఘోష్ మిషన్ నివేదిక ఆధారంగా సిబిఐకి నో


### తెలంగాణ ప్రభుత్వానికి హైకోర్టు ఆదేశం

**హైదరాబాద్,సెప్టెంబర్2:**
కాళేశ్వరం ప్రాజెక్టు వ్యవహారంలో జస్టిస్ పీసీ ఘోష్ నివేదిక ఆధారంగా సీబీఐ విచారణ చేపట్టవద్దని తెలంగాణ హైకోర్టు ఆదేశించింది. కాళేశ్వరం కమిషన్ నివేదికను సవాల్ చేస్తూ మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రి హరీశ్‌రావు దాఖలు చేసిన పిటిషన్‌పై ఉన్నత న్యాయస్థానంలో విచారణ జరిగింది. కేసీఆర్, హరీశ్‌రావు దాఖలు చేసిన మధ్యంతర పిటిషన్లకు విచారణార్హత లేదని రాష్ట్ర ప్రభుత్వం తరఫున ఏజీ వాదించారు.



# వారం రోజుల్లో 27,470 మెట్రిక్ టన్నుల యూరియా

- సరఫరాలో రైతులకు
- ఇబ్బందులు రాకుండా పంపిణీ
- 5 రోజులలో పంట నష్టం సర్వే పూర్తి
- అధికారులకు మంత్రి తుమ్మల ఆదేశాలు



# సవాళ్లు ఎదురైనా..భారత్ 7.8 శాతం వృద్ధి రేటు

### పరోక్షంగా అమెరికాసుంకాలపై ఘాటు వ్యాఖ్యలు
### సెమీకాన్ ఇండియా సదస్సులో ప్రధాని మోడీ

న్యూఢిల్లీ,సెప్టెంబర్2:
ఎన్ని సవాళ్లు ఎదురైనప్పటికీ భారత్ 7.8 శాతం వృద్ధి రేటును సాధించిందని.. దేశ ఆర్థిక వ్యవస్థ అంచనాలను మించి రాణిస్తోందని ప్రధాని మోడీ అన్నారు. ఢిల్లీలోని యశోభూమిలో నిర్వహించిన సెమీకాన్ ఇండియా 2025 సదస్సులో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. అమెరికా విధిస్తున్న సుంకాలను ఉద్దేశిస్తూ.. ప్రధాని నరేంద్ర మోదీ కీలక వ్యాఖ్యలు చేశారు. ఇతరుల ఆర్థికస్వార్థం వల్ల ప్రపంచ పరిస్థితుల్లో అనిశ్చితి నెలకొన్నప్పటికీ భారత్ మాత్రం స్థిరంగా అభివృద్ధి వైపు ముందడుగు వేస్తోందన్నారు. ప్రపంచంలోని వివిధ కంపెనీలు మేకిన్ ఇండియా కోసం భారత్‌కు రావాలని.. ప్రపంచం



# బీఆర్ఎస్ పార్టీ సంచలన నిర్ణయం

కాళేశ్వరం బూచి చూపి సీబీఐ విచారణకు ప్రయత్నించడం చూసి ఆవేదన కలుగుతోందన్నారు. అమెరికా పర్యటన ముగించుకొని సోమవారం ఉదయం హైదరాబాద్‌కు చేరుకున్న కవిత విలేకరుల సమావేశంలో సంచలన వ్యాఖ్యలు చేశారు. గతంలో అమెరికా పర్యటన అనంతరం.. కేసీఆర్ దేవుడని.. కానీ, ఆయన చుట్టూ దెయ్యాలున్నాయని పరోక్ష విమర్శలు చేసిన కవిత.. ఇప్పుడు నేరుగా హరీశ్‌రావు, సంతోష్‌లపై విరుచుకుపడ్డారు. కేసీఆర్‌కు మరక ఎలా అంటిందో గులాబీ శ్రేణులు ఆలోచించాలి? పక్కన ఉన్న వాళ్ల వల్లే ఆయనకు ఈ దుస్థితి వచ్చింది. అందువల్లే తెలంగాణ అంటే గిట్టని, పక్క రాష్ట్రం ఎజెండాను అమలుచేసే సీఎం రేవంత్‌రెడ్డి సైతం కేసీఆర్‌ను విమర్శించే పరిస్థితి వచ్చిందన్నారు. అవినీతికి పాల్పడిన హరీశ్, సంతోష్‌లు దగ్గరుండి మరీ కేసీఆర్‌ను బద్నాం చేయిస్తున్నారు. ఇందులో మేఘా కృష్ణారెడ్డి పాత్ర కూడా ఉంది. అవినీతి ఆరోపణలు ఉండడం వల్లే హరీశ్‌రావును రెండోసారి మంత్రివర్గంలోకి తీసుకోవడంలో జాప్యం చేశారు. అందుకే రెండోసారి నీటిపారుదల శాఖ కూడా ఇవ్వలేదు. నాపై వారిద్దరూ ఎన్ని కుట్రలు చేసినా భరించాను. కేసీఆర్‌పై ఈ వయసులో సీబీఐ విచారణ ఏంటి? ఆయన ఏనాడూ ఆస్తులు సంపాదించలేదు. నా వివాహం చేసేందుకు సైతం ఇబ్బంది పడ్డారు. దేవుడి లాంటి మా నాన్నపై సీబీఐ విచారణ అంటే బాధ కలుగుతోందంటూ వ్యాఖ్యలు చేశారు. ఈ క్రమంలో ఆమె వ్యాఖ్యలపై కెసిఆర్ చర్చించాక ఈ నిర్ణయం తీసుకున్నారు. ఈ క్రమంలో ఆమె సొంత కుంపటి పెట్టుకోవడం ఖాయమని
తెలుస్తోంది. ఇకపోతే నా వెనుక కాంగ్రెస్ ఉందని.. భాజపా ఉందని సామాజిక మాధ్యమాల్లో ట్రోల్ చేస్తున్నారు. నాది కేసీఆర్ రక్తం. నేను ఇండిపెండెంట్‌గానే ఉంటానని కూడా వ్యాఖ్యానించడంతో ఆమె అన్నింటికీ సిద్ధమయ్యారని తెలుస్తోంది.

# సవాళ్లు ఎదురైనా..భారత్ 7.8 శాతం వృద్ధి రేటు

కోసం తయారీలు చేపట్టాలని పిలుపునిచ్చారు. సెమీకాన్ ఇండియా 2025 సదస్సులో 40 దేశాల ప్రతినిధులు పాల్గొనడంపై సంతోషం వ్యక్తంచేశారు. తమ ప్రభుత్వ పాలనలో భారత్‌లో రాజకీయ స్థిరత్వం, ఆర్థిక స్థిరత్వం, విధానాల్లో పారదర్శకత వంటి పలు మార్పులు చోటుచేసుకున్నాయని అన్నారు. ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న భారత్.. త్వరలో మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించనుందని విశ్వాసం వ్యక్తంచేశారు. ఈ వృద్ధి కేవలం ఒకే రంగానికి పరిమితం కాకుండా అన్నిరంగాల్లో కనిపిస్తోందని మోదీ అన్నారు. ఆర్థిక స్వార్థం వల్ల ఎదురయ్యే సవాళ్లు ఎదుర్కొంటామని ప్రధాని మోడీ అన్నారు. జూన్ త్రైమాసికంలో భారతదేశం బలమైన ఆర్థిక పనితీరును కనబరించిందని ప్రశంసించారు. ఆర్థిక స్వార్థం ద్వారా నడిచే సవాళ్లను దేశం ఎలా ఎదుర్కొందో ఇదే చక్కని ఉదాహరణ అన్నారు. భారత్ 7.8 శాతం వృద్ధి రేటును సాధించిందని.. దేశ ఆర్థిక వ్యవస్థ అంచనాలను మించి రాణిస్తోందన్నారు. ఇక భారతదేశంలో సెమీకండక్టర్ భవిష్యత్తును నిర్మించడానికి అంతర్జాతీయ సమాజం సిద్ధంగా ఉందనే స్పష్టమైన సందేశాన్ని సెమికాన్ ఈవెంట్ పంపిందని తెలిపారు. తాము మేడిన్ ఇండియా ఉత్పత్తులను వినియోగిస్తున్నట్లు- ప్రపంచదేశాలన్నీ చెప్పుకొనే రోజు త్వరలోనే రానుందని పేర్కొన్నారు. ప్రపంచ దేశాలకు భారత్‌పై నమ్మకం పెరిగిందనడానికి ఇదే ఉదాహరణ అని పేర్కొన్నారు. ప్రపంచవ్యాప్తంగా పోటీ- పెరిగిన తరుణంలోనూ భారత్‌కు ఆదరణ తగ్గలేదన్నారు. భారత్‌పై అమెరికా భారీగా పన్నులు విధిస్తున్న నేపథ్యంలో మోదీ మాటలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. ప్రతి పరికరంలో ఇండియన్ మేడ్ చిప్ ఉండాలనేది తమ కల అని కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్ పేర్కొన్నారు. సెమికాన్ ఇండియా 2025 సదస్సులో తొలి 'మేకిన్-ఇండియా' మైక్రో ప్రాసెసర్ చిప్‌లను ప్రధాని మోదీకి ఆయన అందించారు. భారత్ తయారుచేసిన విక్రమ్ 32-బిట్ ప్రాసెసర్‌తోపాటు- 4 -టెస్ట్ చిప్స్‌ను అందించారు. ఈ తొలి మైక్రో ప్రాసెసర్ చిప్‌ను ఇస్రో సెమీ కండక్టర్ ల్యాబ్ అభివృద్ధి చేసిందన్నారు. వాహక నౌకల్లో కఠిన వాతావరణ పరిస్థితుల్లోనూ పనిచేసేలా దీనిని రూపొందించినట్లు- తెలిపారు. సెమీ కండక్టర్ ఎకోసిస్టమ్ పెంపొందించడమే లక్ష్యంగా కేంద్రం చర్యలు తీసుకుంటుందన్నారు. కొన్నేళ్ల క్రితం ప్రధాని దూరదృష్టితో ఆలోచించి.. దీనిని ప్రారంభించినట్లు- తెలిపారు. దీంతో కేవలం 3.5 సంవత్సరాల వ్యవధిలో ప్రపంచదేశాలు భారతదేశం వైపు నమ్మకంగా చూస్తున్నాయన్నారు. ప్రస్తుతం దేశంలో ఐదు సెమీకండక్టర్ యూనిట్ల నిర్మాణం వేగంగా జరుగుతోందని అన్నారు. ఇటీవల జపాన్ పర్యటనకు వెళ్లిన ప్రధాని మోదీ భారత్-జపాన్ సంయుక్త ఆర్థిక సదస్సు లో ప్రసంగించారు. సెమీకండక్టర్ల పరిశ్రమల నుంచి స్టార్టప్‌ల వరకూ జపాన్ భారత్‌కు అత్యంత కీలక భాగస్వామిగా ఉందని ప్రధాని పేర్కొన్నారు. జపాన్ సంస్థలు భారత్‌లో 40 బిలియన్ డాలర్లకు పైగా పెట్టుబడులు పెట్టాయని గుర్తుచేశారు. జపాన్ ప్రధాని ఇషిబాతో ఏఐ, సెమీ కండక్టర్లు, బుల్లెట్ రైలు, పెట్టుబడులే అజెండాగా ద్వైపాక్షిక చర్చలు జరిపారు.

# వారం రోజుల్లో 27,470 మెట్రిక్ టన్నుల యూరియా

హైదరాబాద్,సెప్టెంబర్ 1: రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని ఎరువుల సరఫరా విషయంలో రాష్ట్ర ప్రభుత్వం అన్ని రకాల చర్యలు తీసుకుంటు-ందని వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు గారు స్పష్టం చేశారు. రైతులకు అవసరమైన యూరియాను అందుబాటు-లో ఉంచడానికి, కేంద్రంతో ఎప్పటికప్పుడు సంప్రదింపులు జరుపుతున్నామని చెప్పారు. నిన్న ఒక్కరోజులోనే రాష్ట్రానికి 9,000 మెట్రిక్ టన్నుల యూరియా సరఫరా కాగా, ఈ రోజు మరో 5,000 మెట్రిక్ టన్నులు చేరనున్నాయని వెల్లడించారు. ఈ యూరియా రైల్వే రేక్ పాయింట్లయిన సనత్ నగర్, వరంగల్, జడ్చర్ల, నాగిరెడ్డిపల్లి, మిర్యాలగూడ, కరీంనగర్, నిజామాబాద్ ప్రాంతాలకు చేరుకుంటు-ందని తెలిపారు. ఇంకా, వచ్చే వారం రోజుల్లో కరాయికల్, గంగవరం, దామ్ర పోర్టుల ద్వారా మరో 27,470 మెట్రిక్ టన్నుల యూరియా రాష్ట్రానికి చేరనుందని తెలిపారు. ఈ ఎరువులను రైతులకు ఎటు-వంటి ఇబ్బందులు కలగకుండా డిమాండ్ కు అనుగుణంగా పంపిణీ చేయాలని సంబంధిత అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసినట్లు- మంత్రిగారు పేర్కొన్నారు. రైతులకు ఎరువుల కొరత ఉండకుండా, అవసరమైన చోట తక్షణమే అందేలా సమన్వయం చేయాలని అధికారులు కృషి చేయాలని ఆదేశించారు.అదేవిధంగా ఇటీ-వల వర్షాల కారణంగా జరిగిన పంట నష్టానికి పరిహారం చెల్లించేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని మంత్రి తెలిపారు. రైతులకు ఎటు-వంటి అన్యాయం జరగకుండా, సకాలంలో సహాయం అందించడమే ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు. అందుకోసం పంట నష్టం సర్వేను వేగవంతంగా పూర్తి చేయాలని, 5 రోజుల్లోపు పంటనష్టంపై పూర్తి నివేదికను పూర్తి చేయాల్సిందిగా సంబంధిత అధికారులకు తక్షణ ఆదేశాలు జారీ చేసినట్లు- మంత్రిగారు వెల్లడించారు. రైతుల సంక్షేమం, వారి పంటల రక్షణ రాష్ట్ర ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యమని మంత్రి పునరుద్ఘాటించారు.

# షాంఘై సదస్సులో దౌత్య విజయం !

షాంఘై సదస్సు ఎలా ఉన్నా దాని ఫలితాలు మాత్రం ఇండియా కోరుకున్నట్లుగానే కనిపిస్తున్నాయి. ప్రధానంగా పాక్ ప్రధాని షహబాజ్ షరీఫ్‌కు కొంత అవమానకర పరిస్తితి తలెత్తింది. అలాగే ట్రంప్‌కు చురకు అంటించేలా మోడీ, జిన్‌పింగ్,పుతిన్‌లతో స్వేచ్ఛగా కలియతిరుగుతూ కనిపించారు. ఓ రకంగా భారత్, చైనాల మధ్య పెద్దగా సంబంధాలు లేవు. ఈ క్రమంలో తాజా సదస్సు ఓరకంగా ట్రంప్‌కు చెక్ పెట్టేలా ఉందనే భావించాలి. సుంకాలతో రెచ్చిపోతున్న ట్రంప్‌కు ఇది మింగుడు పడని వ్యవహారంగా చూడాలి. అలాగే ట్రంప్ వ్యతిరేక వర్గం కూడా ఈ సదస్సు ద్వారా అమెరికాకు తీవ్రనష్టం కలిగించే వ్యవహారంగా భావిస్తోంది. ఇదే అదనుగా కొందరు అప్పుడే విమర్శలు మొదలు పెట్టారు. ట్రంప్ భారీ సుంకాల మోతల దశలో చైనా వేదికగా సాగిన షాంఘై భేటీ ప్రాధాన్యతను సంతరించుకుంది. ఇకపోతే పాకిస్థాన్ ప్రధాని షహబాజ్ సమక్షంలోనే షాంఘై సదస్సు వేదికపై భారతదేశానికి అత్యంత కీలకమైన దౌత్య విజయం దక్కింది. భారత్‌లోని కశ్మీర్‌లో జరిగిన పహల్గామ్ ఉగ్రదాడిని ఖండిస్తూ షాంఘై సహకార శిఖరాగ్ర సదస్సు సంయుక్త తీర్మానంలో స్పందన వెలువడింది. ఇతర అంతర్జాతీయ విషయాలతో పాటు ఈ ఉగ్రదాడిని ప్రస్తావించిన షాంఘై సదస్సు విషయంలో భారతదేశానికి పూర్తి సంఘీభావం, సంపూర్ణ సహకారం ఉంటుందని ప్రకటించింది. రెండు నెలల క్రితం క్వింగ్డావో షాంఘైసదస్సులో తమ పట్టు నెగ్గకపోవడంతో వాకౌట్‌కు దిగిన భారత్ ఇప్పుడు తన పంతం నెగ్గించుకుంది. ఎప్రిల్ 22వ తేదీన పహల్గామ్ ఉగ్రదాడిని సభ్యదేశాలన్ని ఖండిస్తున్నాయని తీర్మానంలో తెలిపారు. బాధిత కుటుంబాలకు ప్రగాఢ సంతాపం సానుభూతి వ్యక్తం చేశారు. ఇటువంటి ఉగ్రదాడులకు ప్రేరకులు పాత్రధారులు సూత్రధారులు ఎవరైనా సరైన శిక్షలకు విచారణకు అర్హులు, వారికి తగు శిక్ష పడాల్సిందే అని తెలిపారు. ఉగ్రవాదం వేర్పాటువాదం, తీవ్రవాదం పట్ల ఎటువంటి ఉపేక్ష తగదు. ఏ దేశం కూడా ఉగ్రవాద స్థావరాలకు వేదికలు కారాదు. ఈ క్రమంలో ఎక్కడైనా ప్రయత్నాలు జరిగితే అటువంటి చర్యలను ఆయా దేశాల ప్రభుత్వాలు మొగ్గలోనే తుడిచిపెట్టాల్సి ఉంటుందని ప్రకటించారు. ఉగ్రవాదానికి ఊతం ఇస్తోన్న దేశాలను కూడా ఉగ్రవాద దేశాలుగా ప్రకటించాల్సి ఉందనే భారత్ వాదనకు షాంఘై సదస్సు మద్దతు పలికింది. ఉగ్రవాదం ఏ రూపంలో ఏ కోణంలో ఉన్నా అది గర్హనీయం అవుతుంది. ఉగ్రవాద నిర్మూలనలో ద్వంద్వ ప్రమాణాలు, సాకులు వెతకడం కుదరదు. కేవలం ఈ జటిల సమస్య పరిష్కారమే లక్షంగా అంతర్జాతీయ సమాజం కలిసికట్టుగా సాగాల్సి ఉందని ఈ సదస్సు ద్వారా పిలుపు నిచ్చారు. ఇది ఓ రకంగా పాక్‌కు చెంపదెబ్బగా భావించాలి. అలాగే పాక్‌ను సమర్థించిన చైనాకు కూడా ఓ హెచ్చరికగా చూడాలి. మొత్తంగా ఈ రెండు విషయాల్లో భారత్ ఓ రకంగా దౌత్య విజజయం సాధించిందనే చెప్పాలి. ఎందుకంటే అంతకు ముందు రెండు నెలల క్రితం చైనాలోని క్వింగ్డావోలో జరిగిన షాంఘై సదస్సులో ఇటువంటి ప్రకటన లేకపోవడంపై రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ వాకౌట్ జరిపారు. ఇప్పుడు షాంఘై సదస్సు ద్వారానే భారత్ వాదనకు బలం చేకూరింది. షాంఘై వేదిక పై ప్రసంగించిన ప్రధాని మోడీ ఉగ్రవాదం అణచివేతలో శషభిషలు వద్దు, దాటివేతలు, ద్వంద్వ ప్రమాణాలు పనికి రావని తేల్చిచెప్పారు. పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ పేలవ హాజరీ, చైనా అధినేత జిన్‌పింగ్, రష్యా అధినేత పుతిన్ ఇతర దేశాల అధినేతలతో జరిగిన వార్షిక సదస్సులో ప్రధాని మాట్లాడుతూ ఉగ్రవాదంపై పోరు, కలిసికట్టు- పోరు మానవీయ కోణంలో జరిపే విద్యుక్త ధర్మంగా గుర్తు చేశారు. పాకిస్థాన్‌కు, ఉగ్రవాదానికి మద్దతు ఇస్తోన్న ఇతరులకు ప్రధాని మోడీ ఈ వేదిక నుంచి నిర్థిష్ట హెచ్చరికలు చేశారని గుర్తించాలి. ఇకపోతే ఉగ్రవాదాన్ని భారత్ తిప్పికొడుతుంది.ఈ క్రమంలోనే భారత్ మే
10వ తేదీన ఆపరేషన్ సిందూర్‌ను నిర్వహించింది. ఇతర దేశంలోని ఉగ్ర స్థావరాలను ధ్వంసం చేసిందని గుర్తు చేశారు. ఇక్కడ మిత్రదేశాల కలయికతో సాగే ఎస్‌సిఒ అంటే సెక్యూరిటీ, కనెక్టివిటి ఆపర్చునిటి అని భద్రతా అనుసంధాన సమాన అవకాశాల వేదిక ఇది కావాలని పిలుపు ఇచ్చారు. ఎస్‌సిఒ మరింత కీలక శక్తి కావల్సి ఉంది. ఇక్కడ నుంచి ప్రాంతీయ సహకారానికి, ప్రపంచ శాంతి సుస్థిరత భద్రతలకు సరైన పిలుపు వెలువడాల్సి ఉందన్నారు. ఎస్‌సిఒ నుంచి నాగరికతల పరిరక్షణ వేదిక కూడా ఏర్పాటు కావల్సి ఉందని పిలుపు నిచ్చారు. ఇకపోతే చైనాలోనే జరిగిన ఈ వేదిక ద్వారా ప్రధాని మోడీ చైనా ప్రతిపాదిత బెల్ట్ రోడ్ ఇన్షియేటివ్ పట్ల నిరసన వ్యక్తం చేశారు. ఇతర దేశాల సార్వభౌమాధికారం, సమగ్రత, ప్రాదేశికతకు సవాలు విసిరే నిర్మాణాల పరస్పరం విశ్వాసం కోల్పోయే స్థితిక తీసుకువస్తాయని హెచ్చరించారు.ఈ దశలో ఆయన పాక్, చైనాలను కలిపి విమర్శించారు. ప్రధాని మోడీ తమ ప్రసంగంలో భారతదేశ ప్రగతి ప్రస్థానం వివరించారు. రిఫార్మ్ పర్ఫాం, ట్రాన్స్‌ఫామ్ ఆర్‌పిటితో కదులుతున్నామని, దీనిని ఈ వేదిక ద్వారా ప్రపంచానికి తెలియచేస్తానని వివరించారు. మొత్తంగా ప్రత్యక్షంగా పాకిస్థాన్‌కు, పరోక్షంగా ట్రంప్‌కు షాంఘై సదస్సు ద్వారా భారత్ గట్టి సమాధానం ఇచ్చినట్లుగా భావిస్తున్నారు. ఇది మన దౌత్య విజయంగా కూడా చూడాలి. అలాగే మన వ్యవహారాలు ఎలా ఉన్నా కలసి నాడవాలని చైనాకు కూడా సూచించారు. రష్యాతో తమ బంధం విడదీయరానిదని తేల్చి చెప్పారు. ట్రంప్ విధిస్తున్న సుంకాలను కలసికట్టుగా ఎదుర్కొనే అవకాశాలను పరోక్షంగా షాంఘై సదస్సు ప్రపంచానిక తెలిపింది. మిగతా దేశాలు కలిసి నడిస్తే నీ పెత్తనం సాగదన్న హెచ్చరికను తెలిపారు. అందుకే ట్రంప్ వ్యతిరేకులు దీనిని అప్పుడే ప్రస్తావిస్తూ రావడం గమనార్హం.

**షాంఘైలో అరుదైన సంఘటన**

**జిన్‌పింగ్ కుడిభుజం కైక్వీతో మోడీ భేటీ**

: చైనా కమ్యునిస్టు పార్టీలో కఠినమైన వ్యక్తి. పేరున్న కైక్వీ ప్రధాని మోడీతో భేటీ కావడం ప్రాధాన్యం సంతరించుకుంది. ప్రధాని మోదీ చైనా పర్యటన సందర్భంగా అధ్యక్షుడు జిన్‌పింగ్ స్వయంగా కైక్వీని రంగంలోకి దింపారు. భారత ప్రధానితో ఇరుదేశాల సంబంధాలపై చర్చించాలని సూచించారు. ప్రధాని మోదీ,కైక్వీ మధ్య దాదాపు 45 నిమిషాలపాటు సమావేశం జరగడం తింజాయన్ దౌత్యవర్గాల్లో ప్రకంపనలు సృష్టించాయి. ఈసందర్భంగా ప్రధాని తన ఆలోచనలను ఆయనతో పంచుకొన్నారు. ఎందుకంటే కైక్వీకి నవ్వడమే తెలియదట. అంటే అంత సీరియస్‌గా ఉండే వ్యక్తి మోడీ చర్చలు జరపడం నిజంగా ఓ శుభపరిణామం. అతడు అధ్యక్షుడు జిన్‌పింగ్‌కు కుడిభుజం అని చైనా కమ్యూనిస్ట్ పార్టీ వర్గాలు చెబుతుంటాయి. పార్టీలో పలు కీలక పదవులను ఆయన నిర్వహిస్తున్నారు. బీజింగ్‌లోని విదేశీ దౌత్యవేత్తలు ఆయనతో భేటీ కావడానికి ఆసక్తి చూపినా.. చాలావరకు ఆయన వాటికి దూరంగా ఉంటారు. కానీ, ఇటీవల ఎస్‌సీవోలో పాల్గొన్న ఏ దేశ నాయకుడినీ ఆయన బహిరంగంగా కలవలేదు. కానీ, మోదీ-జిన్‌పింగ్ ద్వైపాక్షిక భేటీకి మాత్రం హాజరయ్యారు. ఇరుదేశాల సంబంధాలు వేగంగా సాధారణ స్థితికి చేరడానికి ఈ భేటీ- దోహదపడుతుందని నమ్ముతున్నారు. చైనాలోని భారత వ్యతిరేక వర్గాలకు ఈ భేటీ- బలమైన సంకేతాలు పంపినట్లు భావిస్తున్నారు. కైక్వీ ప్రస్తుతం కమ్యూనిస్టు పార్టీ సెక్రటేరియట్‌లో ఫస్ట్‌ర్యాంకింగ్ హోదా, పొలిట్‌బ్యూరో స్టాండింగ్ కమిటీలో సభ్యుడిగా ఉన్నారు. అన్నింటికీ మించి జిన్‌పింగ్‌కు అత్యంత సన్నిహితుడు. ఆయనకు చీఫ్ ఆఫ్ స్టాఫ్. మావో యుగం తర్వాత ఈ రెండు
పదవులు ఏకకాలంలో చేపట్టిన వ్యక్తి ఆయనే. చైనాలోని అధికార క్రమంలో ఐదో స్థానంలో ఉన్నారు. ఫుజియాన్ ప్రావిన్స్‌కు చెందిన కై, షీ జిన్‌పింగ్ ను 1980ల్లో తొలిసారి కలిశారు. ప్రస్తుతం ర్యాంకులు ఎలాఉన్నా.. చైనా ప్రీమియర్ లి క్వియాంగ్‌తో సమానంగా ఆయన మాట చెల్లుబాటవుతుంది. పార్టీలో తెలివైన వ్యక్తిగా.. అందుబాటులో ఉండే నేతగా ఆయనకు పేరుంది. గతంలో సోషల్ మీడియాలో ఆయనకు కోటి మంది ఫాలోవర్లు ఉండేవారు. జిన్‌పింగ్ అధ్యక్ష పదవి చేపట్టాక దానిని ఆయన పక్కనపెట్టారు. దీంతోపాటు- ఆయన బయట కనిపించడం కూడా అరుదుగా మారింది. ఆ తర్వాత చాలా వేగంగా పొలిట్ బ్యూరోలోకి వెళ్లారు. జిన్‌పింగ్‌ను బహిరంగానే మావోతో పోల్చిన తొలి నాయకుడు ఆయనే. అలాంటి వ్యక్తి
అనూహ్యంగా భారత ప్రధాని మోడీతో సమావేశం కావడం భవిష్యత్ బంధానికి ప్రేరణగా చెబుతున్నారు. ఇది భారత, చైనా సంబంధాలను బలోపేతం చేస్తుందని కూడా అంటున్నారు.



# కవితది వారి కుటుంబ సమస్య

ఉన్నారు. ఎవరికో వత్తాసు పలకాల్సిన అవసరం మా పార్టీకి, సీఎంకు లేదని మహేశ్ కుమార్ గౌడ్ స్పష్టం చేశారు. అవినీతిపరులందరినీ దూరం పెడతాం. కేసీఆర్ కుటుంబం కూడా అవినీతిలో కూరుకుపోయింది. అవినీతి సంపదలో వాటాల విషయంలో తగాదా వచ్చినట్లుంది. వారి తగాదాలతో మాకు సంబంధం లేదని మహేశ్‌కుమార్ గౌడ్ అన్నారు.అలాగే కవితను కాంగ్రెస్‌లో చేర్చుకునేది లేదని, అవినీతిపరులకు ఇందులో స్థానం లేదన్నారు. ఇదిలావుంటే కల్వకుంట్ల కవితను బీఆర్ఎస్ పార్టీ సస్పెండ్ చేయడంపై కాంగ్రెస్ పార్టీ ఎంపీ అనిల్ కుమార్ యాదవ్ మంగళవారం హైదరాబాద్‌లో స్పందించారు. కల్వకుంట్ల కవితది కుటుంబ సమస్య, డబ్బులు సమస్య అని ఆయన అవర్ణించారు. కవిత సస్పెన్షన్ విషయం కాంగ్రెస్ పార్టీతో సంబంధం లేని అంశమని స్పష్టం చేశారు. పంపకాలలో తేడా వచ్చినందుకే కవిత మాట్లాడుతోందని విమర్శించారు. గత పదేళ్ల పాలనలో జరిగిన అవినీతిపై పూర్తి విషయాలు బయట పెట్టాలంటూ కవితను ఎంపీ అనిల్ కుమార్ యాదవ్ డిమాండ్ చేశారు. హరీష్ రావు, సంతోష్ రావు వెనక రేవంత్ రెడ్డి ఎందుకు ఉంటారని ఆయన సందేహం వ్యక్తం చేశారు. హరీష్, సంతోష్ బాగోతాన్ని బయటపెట్టిందే సీఎం రేవంత్ రెడ్డి అని ఈ సందర్భంగా ఎంపీ అనిల్ గుర్తు చేశారు. ఇక ఇదే అంశంపై భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. కవిత చెప్పిన విషయాలను సాక్ష్యంగా తీసుకోవాలని ఆయన అభిప్రాయ పడ్డారు. 10 ఏళ్ల అవినీతి విషయాలను రాతపూర్వకంగా సీబీఐకి ఇవ్వాలని ఈ సందర్భంగా కవితకు ఆయన సూచించారు. తన కుటుంబంలో ఎవరెంత అవినీతి చేశారో కూడా బయట వచ్చి చెప్పాలంటూ కవితను ఆయన డిమాండ్ చేశారు. అయితే కాంగ్రెస్ పార్టీలోకి కవితను తీసుకునేదే లేదని ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు.

# లండన్ వినాయక నిమజ్జనంలో విషాదం

హైదరాబాద్,సెప్టెంబర్2: లండన్‌లో జరిగిన వినాయక నిమజ్జనం రెండు కుటుంబాల్లో విషాదం నింపింది. నిమజ్జనానికి వెళ్లి తిరిగి వస్తుండగా జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు హైదరాబాద్ వాసులు మృతిచెందారు. వినాయక నిమజ్జనానికి వెళ్లి వస్తుండగా రెండు కార్లు ఢీకొనడంతో ఈ ప్రమాదం జరిగింది. మృతులను నాదర్‌గుల్‌కు చెందిన తర్రె చైతన్య (23), ఉప్పల్‌కు చెందిన రిషితేజ (21)గా గుర్తించారు. ఈ ఘటనలో మరో ఐదుగురికి గాయాలయ్యాయి. క్షతగాత్రులు అక్కడి ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. వీరిలో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉంది. బాధితులంతా తెలుగు రాష్ట్రాలకు చెందినవారిగా గుర్తించారు.
నాదర్‌గుల్‌కు చెందిన తర్రె ఐలయ్య, మంగమ్మల చిన్నకుమారుడు చైతన్య. బీ-టె-క్ పూర్తిచేసిన ఆయన.. ఉన్నత చదువుల కోసం 8 నెలల క్రితం లండన్ వెళ్లాడు. వినాయక ఉత్సవాలను ఘనంగా నిర్వహించుకుని 8 మంది స్నేహితులతో రెండు కార్లలో నిమజ్జనానికి బయల్దేరారు. తిరిగి వస్తున్న సమయంలో వీరి కార్లు ఒకదానికొకటి ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో చైతన్య, రిషితేజ మృతిచెందారు. ఈ ఘటనకు సంబంధించి సోమవారం రాత్రి కుటుంబసభ్యులకు సమాచారం అందింది. వీరి మృతితో కుటుంబసభ్యులు కన్నీరు మున్నీరయ్యారు. ఈ ఘటనతో చుట్టుపక్కల వారు కూడా కన్నీరు మున్నీరయ్యారు.

# సీఎం రేవంత్ రెడ్డికి హైకోర్టులో ఊరట

చేయాలని పబ్లిక్ ప్రాసిక్యూటర్ పల్లె నాగేశ్వర్ రావును కోర్టు ఆదేశించింది. తదుపరి విచారణ అక్టోబర్ 7వ తేదీకి వాయిదా వేసింది. సైఫాబాద్ పోలీస్‌స్టేషన్‌లో తనపై నమోదైన కేసును కొట్టేయాలని సీఎం రేవంత్ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు.ఏఐసీసీ పిలుపు మేరకు 2021లో పీసీసీ ఆధ్వర్యంలో రేవంత్ రెడ్డి రాజ్ భవన్ ముట్టడి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సైఫాబాద్ పోలీస్ స్టేషన్‌లో ఆయనపై కేసు నమోదు అయింది. రేవంత్ రెడ్డిపై పలు సెక్షన్ల కింద పోలీసులు కేసు నమోదు చేశారు. ప్రస్తుతం నాంపల్లి ప్రజాప్రతినిధుల కోర్టులో ఈ కేసు పెండింగ్‌లో ఉంది. ఈ కేసును కొట్టివేయాలని హైకోర్టును ఆశ్రయించారు. ఈ పిటిషన్‌పై విచారణ జరిపిన కోర్ట్.. రేవంత్ రెడ్డికి హాజరు మినహాయింపు ఇచ్చింది. తదుపరి విచారణ వచ్చే నెల 7వ తేదీకి వాయిదా వేసింది. మరోవైపు మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ-ఆర్ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. బంజారాహిల్స్ పోలీస్ స్టేషన్‌లో తనపై నమోదైన కేసును కొట్టేయాలని పిటిషన్ దాఖలు చేశారు. సృజన్ అనే వ్యక్తి ఇచ్చిన ఫిర్యాదు మేరకు బంజారాహిల్స్ పోలీసులు కేసు నమోదు చేశారు. దీనిపై కౌంటర్ దాఖలు చేయాలని తెలంగాణ హైకోర్టు పీపీని ఆదేశించింది. తదుపరి విచారణ వచ్చే నెల 9కి వాయిదా వేసింది.

# ఘోష్ మిషన్ నివేదిక ఆధారంగా సిబిఐకి నో

కాళేశ్వరం ప్రాజెక్టుపై విచారణను సీబీఐకి ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించిందని తెలిపారు. ఎన్‌డీఎస్‌ఏ నివేదిక ఆధారంగా సీబీఐ దర్యాప్తు చేపడుతుందని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. తదుపరి విచారణను న్యాయస్థానం అక్టోబర్ 7కి వాయిదా వేసింది. కాళేశ్వరం కమిషన్ నివేదిక ఆధారంగా తమపై చర్యలు తీసుకోకుండా.. ఆదేశాలు ఇవ్వాలని పిటిషన్‌లో కేసీఆర్, హరీష్‌రావు పేర్కొన్నారు. న్యాయస్థానంలో వారు వేసిన పిటిషన్లకు అర్హత లేదని అడ్వకేట్ జనరల్ ధర్మాసనం దృష్టికి తెచ్చారు.
కాళేశ్వరం ప్రాజెక్టు రిపోర్ట్‌పై అసెంబ్లీలో చర్చించినట్లు- కోర్టు దృష్టికి ఏజీ తీసుకెళ్లారు. ఈ కేసును తెలంగాణ ప్రభుత్వం సీబీఐకి అప్పగించనున్నట్లు- హైకోర్టుకు తెలిపారు. ఇప్పటివరకూ వారిపై ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోలేదని న్యాయస్థానానికి స్పష్టం చేశారు. సీబీఐ విచారణ తర్వాత కేసీఆర్, హరీష్‌రావులపై చర్యలు ఉంటాయని హైకోర్టుకు అడ్వకేట్ జనరల్ వెల్లడించారు. కాగా, తదుపరి విచారణ వరకు వారిపై చర్యలు తీసుకోవద్దని రాష్ట్ర ప్రభుత్వానికి తెలంగాణ హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. ఈ మేరకు కేసీఆర్, హరీష్‌రావు పిటిషన్ల విచారణను అక్టోబర్ 7వ తేదీకి వాయిదా వేసింది.

# జస్టిస్ సుదర్శన్ రెడ్డి గెలుపు అత్యావశ్యకం

## మీడియాతో ప్రొఫెసర్ కోదండరామ్

హైదరాబాద్,సెప్టెంబర్ 1: ఈ ఉపరాష్ట్రపతి ఎన్నికలు.. దేశ ప్రయాణం ఏ దిశలో సాగాలో నిర్దేశించే ఎన్నికలని తెలంగాణ జన సమితి అధ్యక్షుడు ప్రొఫెసర్ కోదండరామ్ అన్నారు. రాజ్యాంగ నిపుణుడైన సుదర్శన్ రెడ్డి గెలుపు అవసరమన్నారు. కొందరి ఆధిపత్యం అడ్డుకోవాలంటే ఆయన గెలవాలని కోదండ అన్నారు. ఇండియా కూటమి ఉపరాష్ట్రపతి అభ్యర్థి జస్టిస్ సుదర్శన్‌రెడ్డికి మద్దతుగా సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో కోదండరామ్ మీడియాతో మాట్లాడారు. ప్రజాస్వామ్య పరిరరక్షణ దేశ ప్రయోజనాలను జస్టిస్ సుదర్శన్ రెడ్డి కాపాడతారు. ఆయనకు మద్దతు ఇవ్వాలని కోరుతున్నట్లు కోదండరామ్ అన్నారు. ఆధిపత్యం, అధికారం కోసం మాత్రమే ఆలోచిస్తున్న కొందరికి అడ్డుకట్ట వేయాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థలను రక్షించడం కోసం పార్టీలకు అతీతకంగా ముందుకొచ్చి జస్టిస్ సుదర్శన్‌రెడ్డిని గెలిపించాలన్నారు. న్యాయ కోవిదులు, యూనివర్సిటీల మాజీ వీసీలు, రాజ్యాంగబద్ధ సంస్థల మాజీ ఛైర్మన్‌లు, సీనియర్ జర్నలిస్ట్‌లు, రచయితలు, సామాజిక కార్యకర్తలు, సినీ ప్రముఖులు, జాతీయ స్థాయిలో గుర్తింపు పొందిన వ్యక్తులు సుదర్శన్ రెడ్డికి మద్దతుగా సంతకాల చేశారని చెప్పారు. అర్బన్ నక్సలైట్ అంశంపై కోదండరామ్ మాట్లాడుతూ.. అర్బన్ నక్సలైట్ అంటే అర్థం ఏంటో నాకు ఇప్పటికీ అర్థం కాలేదు. అర్బన్ ఏరియాలో పని చేసినంత మాత్రాన నక్సలైట్ ముద్ర వేయడం ఏంటి?ప్రజాస్వమ్య పరిరక్షణ కోసం పనిచేస్తే ఆ ముద్ర వేసేస్తారా?సామాజిక అభివృద్ధి, వికాసం పట్ల ఈ ముద్ర వేసేవారికి వ్యతిరేకత ఉందని అనుకోవాలి. అణచివేసే ప్రయత్నం చేస్తున్నారంటేనే.. ప్రజాస్వామ్యం పట్ల వ్యతిరేకత ఉందని అర్థం అన్నారు.



# రైతులకు యూరియా పంపిణీ మీద వ్యవసాయ శాఖ, సహకార శాఖ,పోలీస్ శాఖలతో సమీక్ష సమావేశం

**మహబూబాబాద్ /కేసముద్రం /సెప్టెంబర్ 2/అక్షరం న్యూస్ :-**

వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయం కేసముద్రం యందు,మార్కెట్ కమిటీ చైర్మన్ కేసముద్రం గంట సంజీవరెడ్డి,మరియు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ధనసరి మరియు కేసముద్రం అధ్యక్షులు మర్రి రంగారావు మరియు దీకొండ వెంకన్న అధ్యక్షతన,ప్రస్తుతము కేసముద్రం మండలంలోని రెండు సొసైటీల పరిధిలోని రైతులకు యూరియా పంపిణీ మీద, వ్యవసాయ శాఖ, సహకార శాఖ మరియు పోలీస్ శాఖల అధికారులకు సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది కేసముద్రం మార్కెట్ కమిటీ చైర్మన్ గంట సంజీవరెడ్డి మాట్లాడుతూ జిల్లా కలెక్టర్, మెజిస్ట్రేట్,మహబూబాబాద్, మరియు జిల్లా వ్యవసాయ అధికారి మహబూబాబాద్ ఆదేశాల మేరకు యూరియా పంపిణీ రైతు భరోసా పోర్టల్ నుండి రెవిన్యూ గ్రామాల వారీగా డౌన్లోడ్ చేసి అటువంటి,జాబితాను సీరియల్ నంబర్ ఆదారంగా ఒకరోజు ముందు రెవిన్యూ గ్రామాలలో లిస్ట్ పెట్టి రైతులకు తెలియజేసి యూరియా పంపిణి చేయాలనీ కోరారు. మండలానికి కావలసిన యూరియా తెప్పించే ప్రయత్నం చేస్తున్నామని,తెలియ జేశారు. దన్న సరి,కేసముద్రం అధ్యక్షులు మాట్లాడుతూ టోకెన్ విధానం ద్వారా రైతులు చాలా ఇబ్బంది పడుతున్న దృశ్య,జిల్లా కలెక్టర్,జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఆదేశలమేరకు టోకెన్ విధానం రద్దు చేసి,నుండీ రెవిన్యూ గ్రామాల వారీగా రైతులకు యూరియా పంపిణి చేయాలనీ సూచించారు. మంగళవారం రైతు భరోసా లిస్ట్ ప్రకారం కాట్రపల్లి రెవిన్యూ గ్రామం లో 222 బస్తాల యూరియా,రైతులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా, పంపిణి చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో మండల వ్యవసాయ అధికారి బి. వెంకన్న, ఎస్ హెచ్ ఓ మురళీధర్ సొసైటీ డైరెక్టర్లు, ఏఎంసీ డైరెక్టర్స్, పిఏసిఎస్ సీఈఓస్,ఆయా క్లస్టర్ల ఏ ఈ ఓ ఎస్ పాల్గొన్నారు.



## ఘనంగా పవన్ కళ్యాణ్ పుట్టినరోజు వేడుకలు



**మహబూబాబాద్/కేసముద్రం/సెప్టెంబర్ 2/అక్షరం న్యూస్:-**

కేసముద్రం మున్సిపాలిటీ కేంద్రంలో గాజుల రవి కళ్యాణ్ ఆధ్వర్యంలో మంగళవారం పొలిటికల్ తుఫాన్ నిస్వార్థ రాజకీయ నాయకుడు జనసేన పార్టీ అధినేత ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం కొణిదల పవన్ కళ్యాణ్ పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం కేక్ కట్ చేసి పవన్ అన్నకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపి స్వీట్స్ పంచారు. ఈ కార్యక్రమంలో ఎసల్ల సత్యనారాయణ,కూన శ్రీనివాస్,మోరపాక జగన్,చంద్రగిరి వంశీకృష్ణ,జన్ను శ్రీనివాస్,గొట్టి ముక్కుల రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్ టి పి సి అన్నపూర్ణ కాలనీలో కొనసాగుతున్న కూల్చివేతలు..





ఆగ్రహంలో పోలీసులు గట్టి బందోబస్తు నిర్వహిస్తున్నారు. కాగా వినాయక చవితి వేళ కూల్చివేతలు



కొనసాగించడంతో స్థానికులు విస్మయం వ్యక్తం చేస్తున్నారు.

## ఆందోళనలో స్థానికులు.. స్పృహ తప్పిన గృహిణి

జ్యోతి నగర్ ఎన్టిపిసి సెప్టెంబర్ 2 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

ఎన్ టి పి సి అన్నపూర్ణ కాలనీలో మంగళవారం సాయంత్రం పెద్ద ఎత్తున బిల్డింగ్ల కూల్చివేత కార్యక్రమం చేపట్టారు. తాజా మాజీ కార్పొరేటర్ టిఆర్ఎస్ కు చెందిన ఎన్వీ రమణారెడ్డి బిల్డింగ్ను కూల్చివేస్తున్న క్రమంలో ఆయన భార్య స్పృహ తప్పిపోయింది. తమకు హైకోర్టు నుంచి పదవ తేదీ వరకు ఆర్డర్ ఉన్నప్పటికీ కూల్చివేసారని వారు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మాజీ కార్పొరేటర్ రమణారెడ్డి మాట్లాడుతూ ఇది ప్రజాస్వామ్యానికి విరుద్ధమని అన్నారు. ఈ సమాచారం తెలుసుకున్న బీఆర్ఎస్ నేత కౌశిక హరి వచ్చి మాట్లాడుతూ పండగ పూట రాత్రి సాయంత్రం కూల్చివేతలు ఏమిటని ప్రశ్నించారు ఈ రోడ్డు వెంట పెద్ద వాహనాలు ఏమి తిరగవని ఇప్పటికే ఈ రోడ్లు పెద్దగానే ఉన్నాయని రోడ్డు వెడల్పు పేరిట అనేక ఇండ్లు బిల్డింగ్ కూల్చి వేస్తున్నారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు స్థానిక ఎమ్మెల్యే కక్ష గట్టి

ఇలాంటి కార్యక్రమాలు చేస్తున్నాడని దీంతో ప్రజలు ఊరు విడిచి వెళ్లిపోతున్నారని అన్నారు. గోదావరిఖని మొత్తం ఎక్కడ చూసినా కూల్చిన ఇండ్లు రోడ్డున పడ్డ జనం కనిపిస్తున్నారని అన్నారు. వినాయక చవితి మండపాలకు సమీపంలోనే ఈ కూల్చివేతలు జరుగుతున్నాయని ప్రమాదాలు కూడా జరిగే అవకాశం ఉందని అన్నారు. కాగా అన్నపూర్ణ కాలనీలో కూల్చివేతల క్రమంలో మాజీ కార్పొరేటర్ కత్తిరిమల రమేష్ ఇంటి ముందు భాగాన్ని కూల్చివేశారు. రోడ్డుకు రెండు వైపులా ఉన్న అనేక బిల్డింగులు గోడలు రేకుల షెడ్లు తొలగిస్తున్నారు. రామగుండం నగర పాలక సంస్థ టౌన్ ప్లానింగ్ అధికారులు దగ్గరుండి ఈ కార్యక్రమాన్ని చేపట్టగా ఎన్టిపిసిఎస్ఐ ఉదయ్ కిరణ్

## అభయ గణపతి అసోసియేషన్స్ ఉత్సవ కమిటీలో శాశ్వత సభ్యత్వం తీసుకున్న జాటోతు హరీష్ నాయక్.


### అనంతరం ఉత్సవ కమిటీకి రూ 5016 చందా సమర్పణ



**మహబూబాబాద్ /కేసముద్రం 2/అక్షరం న్యూస్ :-**

కేసముద్రం మున్సిపాలిటీ అమీనాపురం గ్రామంలో శ్రీ అభయ గణపతి ఉత్సవ కమిటీ, కమిటీ ఆధ్వర్యంలో శాశ్వత సభ్యత్వ%శీ% తీసుకున్నా జాటోతు హరీష్ నాయక్ అదేవిధంగా ఉత్సవ కమిటీ కి 5016/- రూపాయిలు చందా ఇవ్వడం జరిగి%శీ%ధి. ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ వారు ధన్యవాదాలు తెలిపారు.

## వైభవంగా శ్రీ లక్ష్మీ గణపతి హెూమం



భద్రాద్రి కొత్తగూడెం/ చర్ల సెప్టెంబర్ 2/ అక్షరం న్యూస్/uగణేష్ నగర్ నందు గణేష్ నగర్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన బొజ్జ గణపయ్య భక్తులచే పూజలు అందుకొని దే దివ్య మానంగా వెలుగొందుతున్నాడు. మంగళవారం నాడు ఆ లంబోదరుడికి వేద పండితులు శ్రీనివాస్ శర్మ నేతృత్వంలో అత్యంత వైభవంగా వేద మంత్రోచ్చారణ నడుమ గజనాధుడికి శ్రీ లక్ష్మీ గణపతి హెూమాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి దివ్య స్వరూపుడైన విఘ్నేశ్వరుడిని దర్శించుకొని తీర్థ అన్న ప్రసాదాలు స్వీకరించి ఆ పార్వతీ సుతుని కృపకు పాత్రులైయ్యారు.

# కుంకుమార్చనలు అన్నదానాలు.. కళకళలాడిన గణపతి మండపాలు

**కాల్వ శ్రీరాంపూర్, పెద్దపల్లి జిల్లా, సెప్టెంబర్ 2 అక్షరం న్యూస్:**

గణపతి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా మండలంలోని అన్ని గ్రామాల్లో వాడవాడల ఏర్పాటు చేసిన గణేష్ మంటపాల వద్ద గణనాథుడు ప్రత్యేక పూజలు అందుకుంటున్నారు. వాడవాడలా ఎక్కడ చూసినా వినాయక మంటపాలు, మారుమ్రోగుతున్న మైకులు, కుంకుమ పూజలు, అన్నప్రసాద వితరణ, ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. మంగళవారం కాల్వ శ్రీరాంపూర్ మండలం గంగారం గ్రామపంచాయతీ పరిధిలోగల ఊషన్నపల్లి గ్రామంలోని యాదవనగర్ లో ఏర్పాటుచేసిన గణేష్ మంటపం వద్ద భక్తులు మేడి శంకర్, రానవేన వెంకట రాజం, ముష్కే సంధిల రాజయ్య, కొమ్ము సదయ్య, బూడిది కొమురయ్య, పెంట మల్లమ్మ , జునుమాల ఓదెలు, జునుమాల అనిల్ లు మహా అన్న ప్రసాద వితరణ కార్యక్రమం ఏర్పాటు చేశారు. మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు, నిర్వహించారు. విగ్నేశ్వర స్వాముల వారికి నైవేద్యాలు సమర్పించి ప్రత్యేక పూజలు చేశారు. అదేవిధంగా ప్రత్యేకంగా 51 మంది దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులకు గ్రామ పురోహితులు నిట్టూరి అంబరీష్ శర్మ , కాశి పండిత్ మిశ్ర లు ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందజేసి ఆశీర్వదించారు. మండలంలోని ఆయా గ్రామాల్లో గతంలో ఎన్నడు లేని విధంగా గణేష్ మంటపాల వద్ద స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తూ, మహా అన్న ప్రసాద కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నారు.



## రాష్ట్ర లీగల్ సెల్ చైర్మన్ పొన్నం అశోక్ గౌడ్ జన్మదిన వేడుకలు



**జ్యోతి నగర్ ఎన్టిపిసి సెప్టెంబర్ 2 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర లీగల్ సెల్ చైర్మన్ పొన్నం అశోక్ గౌడ్ జన్మదిన వేడుకలు మంగళవారం బస్టాండ్ కాలనీ ఏరియాలోని అనాథ ఆశ్రమంలో ఘనంగా నిర్వహించారు. రామగుండం నగరపాలక లీగల్ సెల్ చైర్మన్ కొప్పుల శంకర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో కేక్ కట్ చేసి పిల్లలకు స్వీట్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రామగుండం మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొంతల రాజేష్ రవికుమార్ శ్రీనివాస్ శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## నవరాత్రి వేడుకల్లో అన్నదానం

**కాల్వ శ్రీరాంపూర్, పెద్దపల్లి జిల్లా, సెప్టెంబర్ 2 అక్షరం న్యూస్:**

వినాయక నవరాత్రి ఉత్సవాలు వైభవోపేతంగా జరుగుతున్నాయి గణేష్ నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని మండలంలోని గంగారం గ్రామ పరిధిలో గల ఉషన్న పల్లి అభయాంజనేయ స్వామి ఆశీస్సులతో భక్తులు వినాయక మండపంలో విగ్నేశ్వరున్ని ఏర్పాటు చేశారు ఉత్సవాలలో భాగంగా ప్రతిరోజు ఉదయం సాయంత్రం పురోహితులు అంబరీష్ శర్మ ప్రత్యేక పూజలు నిర్వహించారు ఆ యొక్క విగ్నేశ్వర స్వామిని తీసుకువచ్చిన కొనుకటి కవిత మల్లారెడ్డి దంపతులు ఆలయ కమిటీ సభ్యులు భక్తులతో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు అనంతరం మహా అన్నదాన కార్యక్రమాన్ని మంద శైలజ తిరుపతి, ఆవుల సునీత తిరుపతి, ముస్కు సుమలత శ్రీనివాస్ ముస్కుసౌజన్య అశోక్ దంపతులు అన్నదాన వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు



## వైయస్ఆర్ కు ఘన నివాళులు

**జనగామ జిల్లా/రఘునాదపల్లి/( అక్షరం న్యూస్ ) సెప్టెంబరు 02:**

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ దివంగత ముఖ్యమంత్రి వై.యస్. రాజశేఖర్ రెడ్డి వర్ధంతి సం ద ర్భంగా మండలంలోని కంచనపల్లిలో గల ఆయన విగ్రహానికి కాంగ్రెస్ నాయకులు మంగళవారం పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మాసాన్ పల్లి లింగాజీ, మండల కాంగ్రెస్ అధ్య క్షుడు కోళ్ల రవిగౌడ్, జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు పర్శ సిద్దేశ్ తోటకూరి రమేష్, నాయకులు మేకల నరేం దర్, లోనే రవిందర్, రంగోజు ఈశ్వరయ్య, కొలిపాక మల్లేష్, పురుషోత్తం, గాదె మహేందర్ రెడ్డి, పేర్ని రవి. కొంరెల్లి, పృథ్వీ,తదితరులు పాల్గొన్నారు



## వయోవృద్ధుని ప్రభుత్వ వృద్ధాశ్రమంలో చేర్పించిన పౌర సేవా సమితి అధ్యక్షులు బియ్యం కార్ శ్రీనివాస్

రాజన్న సిరిసిల్ల/ జిల్లా స్టాపర్/ సెప్టెంబర్ 2 (అక్షరం న్యూస్): సిరిసిల్ల పట్టణానికి చెందిన ఏ పని చేయలేని స్థితిలో ఉన్న వయోవృద్ధుడు పెనుకుల రాజయ్య ను మండపల్లిలోని ప్రభుత్వ వయోవృద్ధుల ఆశ్రమంలో సిరిసిల్ల పౌర సేవా సమితి అధ్యక్షులు బియ్యం కార్ శ్రీనివాస్ చేర్పించారు. సిరిసిల్ల డిడబ్ల్యుఓ లక్ష్మీరాజం ను సంప్రదించగా ఆయన స్పందించి వాహనాన్ని సమకూర్చి మండే పెల్లి లోని ప్రభుత్వ వయో వృద్ధుల ఆశ్రమములో చేర్పించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రభుత్వాలు ఇలాంటి ఆశ్రమాలను నెలకొల్పడం వలన అనాధలైన వృద్ధులకు ఎంతో మేలు జరుగుతుందని వృద్ధులందరూ అనాధలు గా చనిపోకుండా ప్రభుత్వ ఆశ్రమాలు ఆశ్రయాన్ని ఇచ్చి ఆదుకుంటున్నాయని బియ్యంకార్ శ్రీనివాస్ అన్నారు. ఈ కార్యక్రమంలో సిరిసిల్ల పౌర సంక్షేమ సమితి అధ్యక్షులు బియ్యం కార్ శ్రీనివాస్ తో పాటు ఉపాధ్యక్షులు చికోటి అనిల్ కుమార్, కోశాధికారి చిప్ప దేవదాస్, సభ్యులు బోడ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# ముఖ్యమంత్రి చేతుల మీదుగా పేదవారి సొంతింటి కల నెరవేరనుంది

**గిరిజన ప్రాంతమైన బెండాలపాడు చారిత్రక ఘట్టం**
**పండుగ వాతావరణంలో ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశాలు**
**రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**









**భద్రాద్రి కొత్తగూడెం సెప్టెంబర్ 02 (అక్షరం న్యూస్)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చంద్రుగొండ మండలం బెండాలపాడు గ్రామంలో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి చేతుల మీదుగా పేదవారి సొంతింటి కల నెరవేరబోతుందని రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. మంగళవారం బెండాలపాడు గ్రామంలో నేడు జరగబోయే ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశాల ఏర్పాట్లను గృహనిర్మాణ శాఖ ఎండి వి. పి. గౌతమ్, జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్, జిల్లా ఎస్పీ రోహిత్ రాజు, అశ్వరావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ, భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు, ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్యతో కలిసి మంత్రి పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మారుమూల గిరిజన ప్రాంతమైన బెండాలపాడు గ్రామానికి రాష్ట్ర ముఖ్యమంత్రి రావడం ఒక చారిత్రక ఘట్టం. ఇది గ్రామ ప్రజలకు సంతోషకరమైన గుర్తుండిపోయే రోజు అవుతుందని, ముఖ్యమంత్రి పర్యటన విజయవంతం కావడానికి జిల్లా యంత్రాంగంలోని అన్ని శాఖల అధికారులు సమన్వయంతో, బాధ్యతాయుతంగా పనిచేయాలని సూచించారు. మంత్రి అధికారులు గృహప్రవేశ వేడుకలను పండుగ వాతావరణంలో, అంగరంగ వైభవంగా నిర్వహించాలన్నారు. సభా ప్రాంగణాన్ని పరిశీలించిన అనంతరం, గ్రామాన్ని అందంగా తీర్చిదిద్దడంలో ఎలాంటి లోటు లేకుండా పనులు పూర్తి చేయాలని సూచించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలపై మాట్లాడుతూ మంత్రి తెలిపారు. మా ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి గృహనిర్మాణ శాఖను బలోపేతం చేస్తూ, పేదవారికి న్యాయం జరిగేలా పారదర్శక విధానంలో ఇళ్లను మంజూరు చేస్తున్నామని తెలిపారు. లబ్ధిదారుల ఎంపిక నుండి వారి ఖాతాల్లో నిధుల జమ వరకు మొత్తం ప్రక్రియలో పారదర్శకతకు ప్రాధాన్యం ఇస్తున్నామని, ఎక్కడైనా అవకతవకలు జరిగినా వాటిని వెంటనే గుర్తించి, సంబంధిత అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఇప్పటివరకు కొందరిని సస్పెండ్ చేయడం, కేసులను ఏసీబీకి అప్పగించడం కూడా జరిగిందన్నారు.

ఇందిరమ్మ ప్రభుత్వానికి ఓటు వేసిన వారికే కాకుండా, రాజకీయాలు, కులం, మతం అనే తేడా లేకుండా ప్రతి పేదవానికి సొంతింటి కల నెరవేరేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఈ పథకం వల్ల జిల్లాలోనే సుమారు 21,500 కుటుంబాల లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేస్తున్నారని, ముఖ్యమంత్రి గృహప్రవేశాల సందర్భంగా లబ్ధిదారులను ప్రత్యక్షంగా ఉద్దేశించి మాట్లాడి, వారి సంతోషంలో పాలుపంచుకుంటారని మంత్రి అన్నారు.

గత ప్రభుత్వం గృహనిర్మాణ శాఖను నిర్వీర్యం చేసి, పేదవారి కలలను దెబ్బతీసింది. కానీ మా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత గృహనిర్మాణ శాఖను తిరిగి బలోపేతం చేసి, లక్షలాది పేదలకు గృహాల కలను నిజం చేసేందుకు కృషి చేస్తున్నాం" అన్నారు. ఈ మహత్తర గృహప్రవేశ కార్యక్రమానికి జిల్లా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఇంచార్జ్ మంత్రి వాకాటి శ్రీహరి, ఇతర సహచర మంత్రులు, శాసనసభ్యులు పాల్గొంటారని మంత్రి తెలిపారు. ఈ పరిశీలనలో టీజీ ఐడిసి చైర్మన్ మువ్వ విజయ్ బాబు,ట్రైనీ కలెక్టర్ సౌరబ్ శర్మ, జడ్పీ సీఈఓ నాగలక్ష్మి, కొత్తగూడెం ఆర్డీవో మధు జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గణేశ్ విగ్రహాల నిమజ్జనం ఘాట్‌ను పరిశీలించిన పోలీస్ కమిషనర్





**ఖమ్మం సెప్టెంబర్ 02 (అక్షరం న్యూస్)**

గణశ్ విగ్రహాల నిమజ్జనం పురస్కారించుకొని ఖమ్మం నగరంలోని కాల్వవోడ్డు మున్నేరు వద్ద జరిగే నిమజ్జనం ప్రాంతాన్ని నగరపాలక కమిషనర్ అభిషేక్ అగస్త్య, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శ్రీజా, నగర మేయర్ నీరజ, సంభాధ్రి ఉత్సవ కమిటీ- వారితో కలసి పోలీస్ కమిషనర్ సునీల్ దత్ పరిశీలించారు. శోభాయాత్ర, నిమజ్జన సమయాలలో ఎలాంటి ఇబ్బంది లేకుండా రహదారిపై అడ్డుగా వైర్లు, చెట్టు- కొమ్మలు లేకుండా చొరవ తీసుకోవాలని సూచించారు. మున్నేరు వరద ఉధృతి దృష్టిలో పెట్టు-కొని నిమజ్జనం అనంతరం తిరుగు ప్రయాణంలో ప్రత్యామయ మార్గాలలో వెళ్లేందుకు ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని అధికారులకు సూచించారు. అదేవిధంగా క్రేన్లు, ఫ్ల%అ%డ్ లైట్లు-, మార్గాలు, బారికేడింగ్ తదితర అంశాలపై చర్చించారు. ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు- చేసుకోకుండా పటిష్ట పోలీస్ బందోబస్తు ఏర్పాట్లు- వుండాలని, సీసీ కెమెరాలను కంట్రోల్‌రూమ్‌కు అనుసంధానం అయ్యేలా చూసుకొవాలని సూచించారు. మున్సిపల్, విద్యుత్, రెవెన్యూ, ఆర్ అండ్ బీ, పంచాయతీరాజ్, పోలీసులతో పాటు- అన్ని శాఖల అధికారులు సమన్వయం చేసుకుంటూ ఎక్కడా ఇబ్బంది లేకుండా ప్రశాంతంగా శోభాయాత్ర, నిమజ్జనం జరిగే విధంగా ప్రతి ఒక్కరూ సమన్వయంతో సహకరించుకోవాని సూచించారు.కార్యక్రమంలో ఏసీపీ రమణమూర్తి త్రీ టౌన్ ఇన్స్‌పెక్టర్ జె. మోహన్ బాబు, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ బత్తుల సత్యనారాయణ, మున్సిపల్ ఈఈ కృష్ణలాల్, ఏఎంసీ అనిల్, డీఈఈ శ్రీనివాస్ రావు, సంభాధ్రి ఉత్సవ కమిటీ- విద్యాసాగర్, వినోద్ లహౌటి, కన్నం ప్రసన్నకృష్ణ, సాయికిరణ్, చావా నారాయణ, మాటేటి నాగేశ్వరరావు, మాటేటి కిరణ్, గజ్జెల వెంకన్న, వేల్పుల సుధాకర్, నాళం సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# సీఎం పర్యటనకు పట్టిష్టమైన బందోబస్తు ఏర్పాట్లు : ఎస్పీ రోహిత్ రాజు

**- బందోబస్తుకు విచ్చేసిన అధికారులు, సిబ్బందికి పలు సూచనలు**

**భద్రాద్రి కొత్తగూడెం సెప్టెంబర్ 02 (అక్షరం న్యూస్)**

నేడు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటన సందర్భంగా జిల్లా పోలీస్ శాఖ తరపున పటిష్టమైన బందోబస్తు ఏర్పాట్లను చేయడం జరిగిందని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు వెల్లడించారు. చంద్రుగొండ మండలంలో బందోబస్తు విధులు నిర్వర్తించడానికి విచ్చేసిన అధికారులు, సిబ్బందితో చంద్రుగొండలోని లక్ష్య గార్డెన్స్‌లో సమావేశం ఏర్పాటు- చేసి వారికి పలు సూచనలను చేశారు. సుమారుగా 1200 మంది పోలీసులతో ముఖ్యమంత్రి పర్యటనకు బందోబస్తును ఏర్పాటు- చేయడం జరుగుతుందని తెలిపారు. అధికారులు, సిబ్బంది తమకు కేటాయించిన ప్రదేశాలలో బాధ్యతగా విధులు నిర్వర్తించి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూడాలని సూచించారు.

శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వ్యక్తుల కదలికలపై ముందస్తుగా ప్రత్యేక నిఘా ఏర్పాటు- చేసుకోవాలని చెప్పారు. సమావేశానికి హాజరయ్యే ప్రజలు, ప్రజాప్రతినిధులు పోలీసు వారికి సహకరించాలని కోరారు. నేడు ఉదయం 10గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు వీఎం బంజర నుండి కొత్తగూడెం వైపుకు వెళ్లే వాహనాలు కల్లూరు, తల్లాడ, ఏన్కూర్ , జూలూరుపాడు మీదుగా కొత్తగూడెం వైపు వెళ్లాలని సూచించారు. కొత్తగూడెం నుండి వీఎం బంజర వైపు ప్రయాణించే ప్రయాణికులు ఏన్కూర్, తల్లాడ, కల్లూరు మీదుగా వెళ్లాలని తెలిపారు. సామాన్య ప్రజానీకానికి ట్రాఫిక్ సమస్యలు కలగకుండా పోలీసు వారు చేపట్టిన ట్రాఫిక్ డైవర్షన్ ను పాటించి, వాహనదారులు పోలీసు వారికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు.




# మంజూరైన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు వేగంగా పూర్తయ్యేలా చర్యలు



**రాష్ట్ర హౌజింగ్ ఎండి వి.పి. గౌతమ్**
**అధికారులు లబ్ధిదారులకు పూర్తి సహాయ, సహకారాలు అందించాలి**
**కూసుమంచి, ఖమ్మం రూరల్ మండలాల్లో పర్యటించి, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు పరిశీలించి, లబ్దిదారులతో ఇంటరాక్ట్ అయిన హౌజింగ్ ఎండి**



**ఖమ్మం సెప్టెంబర్ 02 (అక్షరం న్యూస్)**

జిల్లాలో మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు వేగంగా పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర హౌజింగ్ ఎండి వి.పి. గౌతమ్ అన్నారు. మంగళవారం కూసుమంచి మండలం నాయకన్ గూడెం, ఖమ్మం రూరల్ మండలం ఆరేంపుల గ్రామాల్లో హౌజింగ్ ఎండి పర్యటించి, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను పరిశీలించి, లబ్దిదారులతో ఇంటరాక్ట్ అయ్యారు. ఈ సందర్భంగా హౌజింగ్ ఎండి కూసుమంచి మండలం నాయకన్ గూడెం లో నిర్మాణంలో ఉన్న కె. ఉమ, సిహెచ్. సునీత, వెంకటమ్మ, ఆండాలమ్మ, లలిత, వెంకటరమణమ్మ ల ఇందిరమ్మ ఇండ్లను, ఖమ్మం రూరల్ మండలం ఆరేంపుల గ్రామంలో నిర్మాణాలు పూర్తయిన విజయకుమారి, నరేష్, మమత, రాజ్యం ల ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించారు. లబ్దిదారులతో నిర్మాణాల్లో ఇబ్బందులు కల్గుతున్నాయా, ఇసుక సరఫరా, ఇటుకల కొనుగోలు, నిర్మాణం ఖర్చు, బిల్లులు జమ అవుతున్నాయా అని అడిగి తెలుసుకున్నారు. ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి ముందు ఎలాంటి ఇంట్లో ఉంటున్నది, మంజూరు మొదలు ఏ దశలోను అధికారులు ఎవరైనా లంచాలు అడుగుతున్నారా అని లబ్ధిదారులను ప్రశ్నించారు. ఇంతవరకు ఎన్ని విడతల డబ్బు ఖాతాల్లో జమ అయింది అడిగి తెలుసుకున్నారు. ఎవ్వరికీ ఒక్క పైసా ఇవ్వాల్సిన అవసరం లేదని, మీ ఖాతాలో జమ మొత్తం ఇంటి నిర్మాణానికి వాడాలన్నారు. ఎంత ఎస్ఎఫ్టి లో ఇల్లు కడుతున్నది, ఇప్పటికి అయిన ఖర్చు, ఇంకనూ అయే ఖర్చు వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఇసుక ప్రభుత్వం ఉచితంగా సరఫరా చేస్తుందని, రవాణా ఖర్చులు మాత్రమే లబ్ధిదారులు భరించాలని అన్నారు. లబ్ధిదారులు ఇందిరమ్మ ఇండ్లతో సంతోషం వ్యక్తపరుస్తూ అధికారులు తమ వంతు సహకారం అందిస్తున్నారని అన్నారు.అధికారులు తక్కువ ఖర్చులో నిర్మాణం పూర్తయ్యేలా లబ్ధిదారులకు సహకరించాలన్నారు. పంచాయతీ కార్యదర్శులకు ఇందిరమ్మ ఇండ్ల విషయమై సంపూర్ణ అవగాహనకు శిక్షణ ఇవ్వాలన్నారు. ఒకరి కంటే ఎక్కువ మందిని గ్రూప్ గా ఏర్పాటు చేసి, ఇటుక, సిమెంట్, ఐరన్, తదితర నిర్మాణ సామాగ్రి బల్క్ గా తక్కువ రేట్ లో ఇప్పించేలా చర్యలు చేపట్టాలన్నారు. నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్లు వేగంగా పూర్తయ్యేలా చర్యలు చేపట్టాలన్నారు. హౌజింగ్ ఎండి పర్యటన సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ, హౌజింగ్ పిడి భూక్యా శ్రీనివాస్, తహశీల్దార్లు రవికుమార్, రాంప్రసాద్, ఎంపిడివో లు రామచందర్, శ్రీదేవి, అధికారులు, తదితరులు ఉన్నారు.

# ముఖ్యమంత్రి జిల్లా పర్యటనకు పకడ్బందీ ఏర్పాట్లు- : కలెక్టర్ జితేష్ వీ పాటిల్

**భద్రాద్రి కొత్తగూడెం సెప్టెంబర్ 02 (అక్షరం న్యూస్)**

ముఖ్యమంత్రి జిల్లా పర్యటనకు పకడ్బందీ ఏర్పాట్లు- చేయాలని జిల్లా కలెక్టర్ జితేష్ వీ పాటిల్ అధికారులను ఆదేశించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి జిల్లా పర్యటనను విజయవంతంగా నిర్వహించేందుకు అధికారులతో -టె-లికాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ బుధవారం ముఖ్యమంత్రి బెండాలపాడు గ్రామంలో జరిగే ఇందిరమ్మ ఇండ్ల గృహ ప్రవేశ మహోత్సవం రాష్ట్రవ్యాప్తంగా ప్రత్యేక ప్రాధాన్యం సంతరించుకుందని, పెద్ద ఎత్తున పూర్తయిన ఇండ్లలో పండుగ వాతావరణంలో గృహప్రవేశాలు జరగడం చారిత్రాత్మకమని పేర్కొన్నారు. మారుమూల గిరిజన ప్రాంతమైన బెండాలపాడు గ్రామం పైలెట్ ప్రాజెక్టుగా ఎంపి-కై- అధిక సంఖ్యలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు పూర్తి కావడం, రాష్ట్ర ముఖ్యమంత్రి ఈ గ్రామాన్ని సందర్శించడం విశేషమని అన్నారు. ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ ఆదేశించారు. సభా ప్రాంగణానికి వచ్చే లబ్ధిదారులు ఎటు-వంటి ఇబ్బందులు పడకుండా రవాణా, తాగునీరు, పారిశుధ్యం, వైద్య సహాయం, భద్రత వంటి ఏర్పాట్లు- పూర్తిగా చేయాలని సూచించారు. మధ్యాహ్నం 12 గంటలలోపే అన్ని బస్సులు సభా ప్రాంగణానికి చేరుకునేలా ప్రణాళికలు రూపొందించాలని, ప్రతి బస్సుకు ఒక ఇన్‌ఛార్జ్‌ను నియమించి లబ్ధిదారులకు తాగునీటి సౌకర్యం కల్పించాలన్నారు. సభలో అధిక జనసంచారం కారణంగా ఒత్తిడి తలెత్తే అవకాశమున్నందున చిన్నపిల్లలు, వృద్ధులు, గర్భిణీలు సభకు రాకుండా చూడాలని సూచించారు. సభ ముగిసిన తరువాత బస్సుల్లో వచ్చిన లబ్ధిదారులు తిరిగి తమ గమ్యస్థానాలకు ఎటు-వంటి ఇబ్బందులు లేకుండా చేరుకునే వరకు అన్ని ఏర్పాట్లు- చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. జిల్లా గౌరవానికి అనుగుణంగా ముఖ్యమంత్రి పర్యటన అత్యంత పకడ్బందీగా , విజయవంతంగా సాగేందుకు జిల్లా యంత్రాంగం పటిష్టమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.

# కళ్లకు నల్లగంతలు కట్టుకుని బీఆర్ఎస్ శ్రేణుల నిరసన

**భద్రాద్రి కొత్తగూడెం సెప్టెంబర్ 02 (అక్షరం న్యూస్)**

కాళేశ్వరం ప్రాజెక్టును నిర్మించిన కేసీఆర్‌పై అక్రమ కేసులు పెట్టి కక్షపూరితంగా ఆ కేసులను సీబీఐ విచారణకు ఇవ్వడంపై కాంగ్రెస్ వైఖరిని ఖండిస్తూ బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు కొట్టి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో కళ్లకు నల్ల గంతలు కట్టుకుని మంగళవారం మండల కేంద్రంలో నిరస న తెలిపారు. తెలంగాణ రైతుల పాలిట కల్ప తరువుగా లక్షల ఎకరాలకు నీరందిస్తున్న కాళేశ్వరం ప్రాజెక్టుపై కాంగ్రెస్ ప్రభుత్వం అబద్ధపు ప్రచారం చేస్తోందని విమర్శించారు. కేసీఆర్, హరీష్‌రావులపై కక్ష పూరితంగా వ్యవహరిస్తున్నారని, ఈ చర్యలను ప్రజలు హర్షించరన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వనికి గుణపాఠం చెప్పేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో కోరం చంద్రశేఖర్, తాడూరు రజాక్, శ్రీకాంత్ నాయక్, చిర్రా వెంకన్న, పొదిలి వెంకటాచలం, గోన సురేష్, ఇక్బాల్ పాషా, బట్టు- కనకరాజు, కొంపల్లి వెంకన్న, పూర్ణాచారి, లావుడియా వెంకటేష్, బోడ మంగ్య , బట్టు- హుస్సేన్, భూక్య హుస్సేన్, తరాల మల్లేష్, తరాల దాము, తరాల మహేష్, జక్కుల శ్రీనివాస్, మేకల



## లైన్స్ క్లబ్ చైర్మన్‌కు ఘన సన్మానం




**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) సెప్టెంబర్ 02 అక్షరం న్యూస్:**
కమాన్ పూర్ లైన్స్ క్లబ్ అధ్యక్షుడు సానా రామకృష్ణారెడ్డిని మంగళవారం ఘనంగా సన్మానించారు. హైదరాబాదులోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో వాసన్ ఐ బ్యాంక్ డాక్టర్ అరవింద ఆధ్వర్యంలో నేత్రదాన పక్షోత్సవాల సందర్భంగా నేత్ర ధానాలను ప్రోత్సహించినందుకు గాను నిర్వహించిన సెమినార్లో పబ్లిక్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ అడిషనల్ డైరెక్టర్ కె శశి చేతుల మీద నుండి సత్కారం పొందారు. అలాగే లయన్స్ క్లబ్ అధ్యక్షులు మరియు సదాశ య ఫౌండేషన్ అధ్యక్షులు సాన రామకృష్ణారెడ్డి ఈ కార్యక్రమంలో సదాశయా ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు శ్రావణ్ కుమార్ ప్రధాన కార్యదర్శి చౌడవరపు లింగమూర్తి ప్రచార కార్యదర్శి వాసు కమాన్పూర్ లయన్స్ క్లబ్ ప్రధాన కార్యదర్శి నలవెల్లి శంకర్ భీష్మాచారి చంద్ర మొగిలి పృధ్వి తదితరులు పాల్గొన్నారు.

## గణేష్ నిమజ్జనానికి డిజె సౌండ్ నిషేధం

### 18 మంది డీజే సౌండ్ ఆపరేటర్లను బైండోవర్ చేసిన ఎస్ఐ



**ఓదెల/ పెద్దపల్లి సెప్టెంబర్ 02(అక్షరం న్యూస్)**
ఓదెల మండలంలోని గ్రామాలలో గణేష్ నిమజ్జనంలోడీజే సౌండ్ సిస్టంకు అనుమతులు లేవు అని వివిధ గ్రామాల కు చెందిన18 మంది డిజె సిస్టం ఆపరేటర్ల బైండోవర్ పొత్కపల్లి ఎస్సై దీకొండ రమేష్ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ మండలంలోని డీజే ఆపరేటర్స్ ఓనర్స్ గణేష్ నిమజ్జనం సందర్భంగా డిజె సౌండ్ సిస్టం ను పెట్టరాదని గణేష్ నిమజ్జనంలో డీజే సిస్టం లను వాడకుండా ఓదెల మండలంలోని 18 మంది డిజె సిస్టం ఆపరేటర్లను తహసీల్దార్ ఓదెల ముందు బైండోవర్ చేయడం జరిగిందని ఈ నేపథ్యంలోఎవరైనా డీజే ఆపరేటర్లు గణేష్ నిమజ్జనం సందర్భంగా డిజె సిస్టంను వాడిన, అద్దెకిచ్చిన యజమానులపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటాం. చట్టాన్ని ఉల్లంఘించిన ఇలాంటి వ్యక్తులైన కఠిన చర్యలు తీసుకుంటాము అని అన్నారు. మండలంలో ఎలాంటి ఘటనలు వాటిల్లకుండా, శాంతిభద్రతల పరిరక్షణ కోసం నిరంతరం శ్రమిస్తున్న పోలీసులకు అన్ని వర్గాల ప్రజలు సహకారం అందించాలని కోరు.

## గణేష్ కమిటీ ఆధ్వర్యంలో సన్మానం



**కాల్వ శ్రీరాంపూర్, పెద్దపల్లి జిల్లా, సెప్టెంబర్ 2 అక్షరం న్యూస్:**
మండలంలోని గంగారం గ్రామపంచాయతీ పరిధిలోగల ఊషన్నపల్లి యాదవ నగర్ లో ఏర్పాటు చేసిన విగ్నేశ్వర స్వామి మండపం వద్ద గణేష్ అభివృద్ధి కమిటీ పలువురిని శాలువాలతో సన్మానించారు. గత కొన్ని రోజులుగా విగ్నేశ్వర స్వామి మండపం వద్ద గణేష్ ఉత్సవాల అభివృద్ధి కోసం కృషి చేస్తున్న పలువురిని సన్మానించారు. గ్రామ పురోహితులు నిట్టూరి అంబరీష్ శర్మ, జునుమాల దుద్దేల ఓదేలు, ముష్కే రవి, పెంట రాజమల్లు, బాలే శివప్రసాద్ లను శాలువాలతో సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో కమిటీ అధ్యక్షులు ముష్కే చెర్ల రవి, ఉపాధ్యక్షులు జునుమాల రాజ్ కుమార్, గౌడుగు సంపత్, ప్రధాన కార్యదర్శి జునుమాల చిన్న రాజ్ కుమార్, కోశాధికారి కొమ్ము రజనీకాంత్, సహాయ కార్యదర్శి ముష్కే అశోక్, చీర్లంచ తిరుపతి, ముష్కే శ్రీకాంత్, గౌరవ సలహాదారులు మేడి శంకర్ , రానవేన రామస్వామి, చీర ఓదెలు సభ్యులు ముష్కే కుమార్ ,గౌడుగు సతీష్, పత్తిపాక కోటి, జునుమాల అశోక్ ,పైడిపల్లి సతీష్ , పసుపునూటి హరీష్, చీర్లంచ రవి, నోముల శ్రీనివాస్, పెంట కనుకయ్య, నోముల కనుకయ్య, జునుమాల సతీష్, రాజ కొమురయ్య, అశోక్, నరేష్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## మల్కాపూర్ గ్రామంలో పొలాలను సందర్శించిన వ్యవసాయ అధికారి



**జ్యోతి నగర్ ఎన్టిపిసి సెప్టెంబర్ 2 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**
మల్కాపూర్ గ్రామంలో మండల వ్యవసాయ అధికారి కె ప్రకాష్, వ్యవసాయ విస్తరణ అధికారి కే శ్రీకాంత్ అధిక వర్షాల వలన వచ్చిన వరద ముంపు పొలాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన ప్రాథమిక పంట నష్ట వివరాలను సమర్పించినట్లు పేర్కొన్నారు. అలాగే పంట నష్టం జరిగిన రైతుల వివరాలను క్షేత్ర స్థాయిలో నమోదు చేసుకోవడం జరుగుతుందని తెలిపారు.రైతులు అధికారులు పొలాలకు వచ్చినప్పుడు సహకరించాలని, పట్టా దారు ,ఆధార్ ,బ్యాంకు అకౌంట్,వివరాలు ఇవ్వాలని వ్యవసాయ శాఖ విజ్ఞప్తి చేసింది.

## లైసెన్స్ జారీచేసిన సేఫ్టీ ట్యాంక్ క్లీనర్లు మాత్రమే రామగుండంలో పనిచేయాలి



**జ్యోతి నగర్ ఎన్టిపిసి సెప్టెంబర్ 2 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**
. లైసెన్స్ జారీ చేసిన సెప్టిక్ ట్యాంక్ క్లీనర్ వాహనాలకే మల వ్యర్థాలను తరలించే పని అప్పగించాలని అదనపు కలెక్టర్ ( స్థానిక సంస్థలు ) %ఒ% రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ ( ఎఫ్ ఎ సి ) జె. అరుణ శ్రీ ఒక ప్రకటనలో ప్రజలను కోరారు. మల్కా పూర్ శివారులో ఏర్పాటు చేసిన ఫీకల్ స్లడ్జ్ ట్రీట్ మెంట్ ప్లాంట్ కు మల వ్యర్థాలను తరలించడానికి ప్రైవేట్ సెప్టిక్ ట్యాంక్ క్లీనర్ వాహనాలకు లైసెన్స్ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు . రామగుండం నగర పాలక సంస్థ తో పాటు పరిసర గ్రామాల్లో సుమారు పదిహేడు సెప్టిక్ ట్యాంక్ క్లీనర్ వాహనాలు పని చేస్తున్నట్టు గుర్తించామని తెలిపారు. అయితే ఈ వాహనాలు మల వ్యర్థాలను సేకరించి రీ సైకిలింగ్ చేయడానికై ప్లాంట్ కు తరలించడంలేదని గుర్తించడం జరిగిందని అన్నారు. కావున ప్రజలు సహకరించి రామగుండం నగర పాలక సంస్థ లైసెన్స్ సెప్టిక్ ట్యాంక్ క్లీనర్ వాహనాలకే మల వ్యర్థాలను తరలించే పని అప్పగించడం ద్వారా ఫీకల్ స్లడ్జ్ ట్రీట్ మెంట్ ప్లాంట్ పూర్తి స్థాయిలో పని చేసే అవకాశం ఉంటుందని అన్నారు.2. వంద రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా మంగళ వారం రామగుండం నగర పాలక సంస్థ ఆద్వర్యంలో ఫైవ్ ఇంక్ లైన్ ప్రాంతంలోని ప్రజా మరుగు దొడ్డి ఆవరణ శుభ్రం చేయించారు. అలాగే క్లీన్ లీ నెస్ టార్గెట్ యూనిట్ కింద గుర్తించిన రెయిన్ బో పాటశాల ప్రాంత లోని చెత్త కుప్పలను తొలగించారు . నగర పాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకట స్వామి కార్యక్రమాన్ని, సానిటరీ ఇన్స్పెక్టర్లు నాగ భూషణం , సంపత్ , ఎన్విరాన్ మెంటల్ ఇంజనీర్ మధుకర్ , వార్డు అధికారులు , వార్డు అసిస్టెంట్ లు, సానిటరీ జవాన్లు పాల్గొన్నారు.




# వినాయక మండపాలను సందర్శించిన

## మాజీ సర్పంచ్ పడాల అజయ్

**సుల్తానాబాద్, (పెద్దపల్లి జిల్లా),సెప్టెంబర్ 2, అక్షరం న్యూస్.**
సుల్తానాబాద్ మండలం కాట్నపల్లి, చిన్న కల్వల శ్రీ ఎల్లమ్మ దేవాలయం, చిన్న కల్వల%-%ఉప్పరపల్లి నీరుకుళ్ళ, గ్రామాలలో ఏర్పాటు చేసిన వినాయక మండపాలను కాంగ్రెస్ నాయకులు, సర్పంచుల ఫోరం మాజీ మండల అధ్యక్షులు, గర్రెపల్లి మాజీ సర్పంచ్ పడాల అజయ్ మంగళవారం రోజు సందర్శించారు. గ్రామాల్లో వినాయక మండపాలను ఏర్పాటు చేసిన గణేష్ ఉత్సవ కమిటీ నిర్వాహకులు, గ్రామ పెద్దలు, మాజీ సర్పంచ్‌లు, మాజీ ఉప సర్పంచ్ లు సీనియర్ కాంగ్రెస్ నాయకులు, గ్రామ శాఖ అధ్యక్షులతో కలిసి విఘ్నేశ్వరుడి పూజ కార్యక్రమంలో పాల్గొని విఘ్నేశ్వరుని దీవెనలు తీసుకున్నారు. ఈ సందర్భంగా పడాల అజయ్ మాట్లాడుతూ వినాయక చవితి మన సమాజానికి ఐక్యత, శాంతి, భక్తికి చిహ్నామని, గణనాథుడి ఆశీస్సులు గ్రామాలు, కుటుంబాలు, యువతపై ఉండాలని ప్రార్థించినట్లు తెలిపారు. ఉత్సవాలను అద్భుతంగా నిర్వహించిన గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, యువకులను అభినందించారు. గ్రామాల గణేష్ ఉత్సవ కమిటీలు పడాల అజయ్ ను ఘనంగా



సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ సారయ్య గౌడ్, డి.సి.ఏం.ఎస్.మాజీ డైరెక్టర్ జానీ,మాజీ సర్పంచ్‌లు సత్యనారాయణ రావు, విజేందర్, రమేష్, ఉప సర్పంచ్‌లు, గౌడ సంఘం సభ్యులు, గ్రామ శాఖ అధ్యక్షుడు కోటగిరి రమేష్ మూల సత్యం, కాంగ్రెస్ నాయకులు గట్టేపల్లి సత్యం, దాసరి సతీష్, రవీందర్, అజయ్, అంజయ్య, అనిల్, సతీష్, ఆకుల స్వామి, తిరుపతి, ప్రదీప్, మూల సత్యం, గ్రామ ప్రముఖులు, మహిళా భక్తులు, యువకులు పాల్గొన్నారు

## నిమజ్జనం శాంతియుతంగా జరుపుకోవాలి

### - మున్సిపల్ కమిషనర్ రమేష్



**సుల్తానాబాద్, (పెద్దపల్లి జిల్లా),సెప్టెంబర్ 2, అక్షరం న్యూస్.**
నిమజ్జనం శాంతియుతంగా జరుపుకోవాలని సుల్తానాబాద్ మున్సిపల్ కమిషనర్ టి.రమేష్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. గణపతి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా పెద్ద చెరువు వద్ద నిమజ్జనం ఏర్పాట్లను ఎమ్మార్వో బషీరుద్దీన్,సి.ఐ.సుబ్బారెడ్డి తో కలిసి మున్సిపల్ కమిషనర్ పరిశీలించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ నిమజ్జనానికి వచ్చే భక్తులకు ఎటువంటి లోటుపాట్లు లేకుండా చర్యలు చేపట్టామని, పట్టణ ప్రజలు ప్రతి శాంతియుతంగా నిమజ్జనం ఉత్సవాల్లో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు, పెద్ద చెరువు ఇరువైపులా భారీ కేడ్లు ఏర్పాటు చేసి వాహన దారులకు ఇబ్బంది కలగకుండా చర్యలు చేపట్టామని, నిమజ్జనానికి భక్తులు, పట్టణ ప్రజలు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఐ.శ్రావణ్ కుమార్,ఎస్.ఐ. అశోక్ రెడ్డి, ఏ.ఈ.రాజ్ కుమార్, సెక్షన్ ఆఫీసర్ రాజు తో పాటు మున్సిపల్ సిబ్బంది శ్రావణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఆల్ఫోర్స్ లో గణనాథునికి 151 నైవేద్యాలు.





సుల్తానాబాద్, (పెద్దపల్లి జిల్లా),సెప్టెంబర్ 2, అక్షరం న్యూస్.
గణపతి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా సుల్తానాబాద్ లోని ఆల్ఫోర్స్ పాఠశాలలో మంగళవారం గణనాథునికి 151 రకాలు నైవేద్యాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యాసంస్థల అధినేత నరేందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి పండుగను పాఠశాలలో నిర్వహిస్తూ విద్యార్థుల్లో ఆధ్యాత్మిక భావాలను పెంపొందిస్తున్నామని, ప్రతి ఎటా పాఠశాలలో గణపతి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా నిత్య పూజ నిర్వహిస్తూ వినాయకుని విశిష్టతను విద్యార్థులకు తెలియజేస్తున్నామన్నారు. పూజారి గూడ రమేష్ శర్మ ఆధ్వర్యంలో నిర్వహించిన పూజ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులతోపాటు అధ్యాపకులు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ తో పాటు అధ్యాపకు బృందం విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## రేట్లు పెంచుతున్నామని ఎన్టిపిసిలో ఫోటో స్టూడియోలు బంద్ విజయవంతం




**జ్యోతి నగర్ ఎన్టిపిసి సెప్టెంబర్ 2 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**
రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో ఫోటో స్టూడియోల బందు విజయవంతం అయిందని రామగుండం, అంతర్గాం, ఎఫ్ సి ఐ, ఎన్ టి పి సి ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ వెల్ఫర్ అసోసియేషన్ అధ్యక్షులు పెద్దపల్లి నవీన్ పేర్కొన్నారు. మంగళవారం నూతన రేట్ల అమలుకై రామగుండం ఎన్టిపిసి పారిశ్రామిక ప్రాంతంలో ఫోటో స్టూడియోలు బంద్ నిర్వహించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్షులు పెద్దపల్లి నవీన్ మాట్లాడుతూ పెరిగిన ముడి సరుకుల ధరలు ఫోటో స్టూడియోల నిర్వహణ భారం కారణంగా నూతన రేట్ల అమలు కొరకు రామగుండం ఎన్టీపీసీ వ్యాప్తంగా ఫోటో స్టూడియోలు బంద్ పెట్టి ఎన్టిపిసి మేడిపల్లి సెంటర్ నుండి ఎఫ్సీఐ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించి ధరల పట్టిక పోస్టర్ ఆవిష్కరించడం జరిగిందన్నారు. కస్టమర్లు ఫోటో వీడియో గ్రాఫర్స్ కి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షులు పెద్దపల్లి నవీన్, ఉపాధ్యక్షులు సుందిళ్ల రాకేష్, ప్రధాన కార్యదర్శి కావలి నరేష్, కోశాధికారి బుర్ర వినయ్ సాగర్, జాయింట్ సెక్రెటరీ దబ్బట రవి, ఆర్గనైజర్స్ కందుల కుమార్, జూలపల్లి శ్రీకాంత్. సలహాదారులు బండారి ప్రవీణ్, సుదమల రవి, అర్శనపల్లి రాజు అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు డి.గోపాల్ రెడ్డి (అడ్వకేట్) మరియు సీనియర్ ఫోటోగ్రాఫర్స్ కేడం శంకర్, మోదుంపల్లి రామస్వామి, గొల్లపల్లి రామలింగం,మోసం ప్రసాద్, బీర్కరాజు, ఆరుముల్ల కనకపాల్, కొత్తూరి రామస్వామి, గుమ్మల నవీన్ కుమార్,కంది నాగరాజు, సామల శ్రీనివాస్, గోపిక శ్యాం, మహమ్మద్ బాబా,బదావత్ వేణు నాయక్,అబ్దుల్ మెహర్ రాజ్, నిజం, పైవాల్ కార్తీక్,పొనుగంటి కార్తీక్, నల్ల రాజేందర్, శివాజీ, తదితర ఫోటో అండ్ వీడియో గ్రాఫర్ పాల్గొన్నారు.

## వీధి దీపాలు వెలిగేది ఎప్పుడు పట్టించుకోని మున్సిపల్ అధికారులు.




**మహబూబాబాద్ /కేసముద్రం /సెప్టెంబర్ 2/అక్షరం న్యూస్ :**
–కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలోగల ఫ్లైఓవర్ నుంచి పూలే సెంటర్ వరకు వచ్చే మధ్య దారిలో గల స్తంభానికి లైట్ వెలిగేది ఎప్పుడు అని ప్రజలు అనుకుంటున్నారు. వీధిదీపాలు లేకుండా ప్రజలు భయాందోళనల గురి అవుతున్నారు. వీధి దీపాలు లేకుండా పాములు,తేళ్లు చుట్టూ తిరుగుతున్నందున పట్టించుకొని అధికారులు ఆ రహదారి నిత్యం రద్దీగా ఉండడం వల్ల టూ విల్లర్, ఫోర్ విల్లర్ అన్ని పోతుండడంతో ప్రజలు కూడా చిమ్మ చీకట్లో డ్రైవ్ చేసుకుంటా పోవాల్సి వస్తుంది. ఆ లైట్ కు మోక్షం ఎప్పుడు వస్తుందో అని అక్కడ ఉన్న ప్రజలకు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ఇప్పటికైనా ఆ విధిలైటు వెలగాలని దాని పట్ల తగు చర్యలు తీసుకుంటానని స్థానికులు చెప్పుకొస్తున్నారు.

## శ్రీ వినాయక యూత్ శాశ్వత మండపంను ప్రారంభించిన నీలం సుహాసిని-దుర్గేష్.

### శ్రీ విగ్నేశ్వరుని ప్రత్యేక పూజల్లో ముఖ్యఅతిథిగా పాల్గొన్న నీలం సుహాసిని దుర్గేష్ -నారబోయిన భాగ్యలక్ష్మి-రమేష్ దంపతుల మేకల శారద-సురేష్ దంపతులు



**మహబూబాబాద్ /కేసముద్రం /సెప్టెంబర్ 2 /అక్షరం న్యూస్** :-కేసముద్రం మున్సిపాలిటీ కేసముద్రం విలేజ్ లో శ్రీ వినాయక యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించుకున్న శాశ్వత మండపంను సంఘ సభ్యుల ఆహ్వానం మేరకు ముఖ్యఅతిథిగా పాల్గొన్న మాజీ మార్కెట్ చైర్మన్ నీలం సుహాసిని-దుర్గేష్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభోత్సవం చేశారు.అదేవిధంగా వినా యకుని ప్రత్యేక పూజల్లో పాల్గొనగా వారితోపాటు ఈ పూజలో ఓం శ్రీ సాయి ఇండస్ట్రీస్ యజమాన్యం నారబోయిన భాగ్యలక్ష్మి- రమేష్ మేకల శారద-సురేష్ దంపతులు పాల్గొని వినాయక యూత్ సంఘ సభ్యులకు, అదేవిధంగా కేసముద్రం మండల ప్రజలకు ఆ ఏకదంతుని ఆశీర్వాదాలు ఎల్లవేళలా ఉండాలని కోరుకున్నారు.అనంతరం వినాయక యూత్ అసోసియేషన్ కు నీలం దుర్గేష్ సౌండ్ సిస్టం (ఆంపిల్ వైర్, ఒక సౌండ్ బాక్స్)ను అందజేశారు.ఈ సందర్భంగా వినాయక యూత్ సంఘ సభ్యులు గణేశుని నవరాత్రి ఉత్సవాలకు ముందు కొచ్చిన దాతలు,వారు వారి కుటుంబాలు ఆయురారోగ్యాలతో,అష్టైశ్వర్యాలతో,సుఖ సంతోషాలతో సంపన్నులై ఉండేట్లుగా ఆ వక్రతుండుని ఆశీస్సులు ఎల్లవేళలా ఉంటాయని కోరుకుంటూ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపి దాతలను శాలువాలతో సత్కరించి ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో వినాయక యూత్ సంఘ సభ్యులు జవాజి బిక్షపతి,కీర్తి రజిని,ఎస్.కె రహమాన్,వెన్ను బిక్షపతి,అలువాల కుమార్,గాజుల రవి కళ్యాణ్,రామగిరి రాజు, అమీర్,డొనికల రాజు, సుదగాని సంజయ్, యాకూబ్ పాషా,మహమ్మద్,మేకల రాకేష్,సాదిక్,మహిళా భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## పీరియా నాయక్ పెద్దకర్మకు రూ 6000 ఆర్థిక సహాయం చేసిన బాధవత్ పవన్ కళ్యాణ్.



**మహబూబాబాద్/కేసముద్రం /సెప్టెంబర్ 2/అక్షరం న్యూస్ :**
-సబ్ స్టేషన్ తండ వాస్తవ్యులు బానోత్ పీరియా నాయక్ గ్రామ పంపు ఆపరేటర్ గా గత కొన్ని సంవత్సరాలు పని చేశారు కావున మాజీ సర్పంచ్ కి"శే"గుగులోతు వెంకన్న కుటుంబ సమక్షంలో మంగళవారం పెద్దకర్మ సందర్భముగా మానుకోట నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బాదావత్ పవన్ కళ్యాణ్ నాయక్ మానవత్వంతో ఆ కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపి నగదుగా 6000 /- రూపాయలు అందజేయడం జరిగింది. బానోత్ పిరియా నాయక్ భార్య బానోత్ బిచ్చాలి మరియు తన కుమారుడు బానోతు సురేందర్ కూతురు సంగీత కి ముందు ముందు ఏమైనా గవర్నమెంట్ నుండి సహాయం సహకారాలు ఏమైనా ఉంటే చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు గుగులోత్ శివుడు,గూగులోత్ సుక్యనాయక్,గుగులోతు నరేష్ (బోయ),గుగులోతు విజయ్ నాయక్,గ్రామ పెద్దలు మరియు యువకులు తదితరులు పాల్గొనడం జరిగింది.

## రైతుల పాలిట ఆపద్బాంధవుడు వైఎస్ - ఏఎంసీ చైర్మన్ వైనాల రాజు



**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) సెప్టెంబర్ 02 అక్షరం న్యూస్:**
ఎన్నో కొత్త పథకాలు అమలు చేసి రైతుల పాలిట ఆపద్బాంధవుడు వైఎస్ రాజశేఖర్ రెడ్డి అని ఏఎంసీ చైర్మన్ వైనాల రాజు సింగల్, విండో చైర్మన్ ఇనగంటి భాస్కరరావు అన్నారు.మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణలో మంగళవారం దివంగత మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి వేడుకలను మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సయ్యద్ సయీద్ అన్వర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వైయస్ రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ వైయస్ రాజశేఖర్ రెడ్డి ఆరు సంవత్సరాల కాలం పాటు ముఖ్యమంత్రిగా పదవీ బాధ్యతలు నిర్వహించారని ఈ కాలవ్యవధిలో బడుగు బలహీన వర్గాల ప్రజల సంక్షేమం అభ్యున్నతికి ఎన్నో పథకాలను ప్రవేశపెట్టి అమలు చేశారని వెల్లడించారు. 108 వంటి అంబులెన్సును ప్రవేశపెట్టి రోడ్డు ప్రమాదం జరిగిన సమయంలో అందుబాటులోకి తెచ్చిన వైయస్ రాజశేఖర్ రెడ్డి అని అన్నారు.ఈ కార్యక్రమంలో , మాజీ ఎంపీపీ కోలేటి మారుతి, ఎం రఫీక్, మాజీ సర్పంచులు, కటకం రవీందర్ బొల్లెపల్లి శంకర్ గౌడ్, మాజీ కాంగ్రెస్ నాయకులు ఇనగంటి రామారావు పిల్లి శేఖర్ మతిన్ ఖాన్ పిడుగు శంకర్ భాద్రపు శంకర్ చొప్పరి శేఖర్ లల్లు వడ్లకొండ శంకర్ వడ్లకొండ మల్లేష్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నాయకునికి ఘన సన్మానం



**రామగిరి (పెద్దపల్లి జిల్లా) సెప్టెంబర్ 02 అక్షరం న్యూస్:**
సుభాష్ యూత్ ఆధ్వర్యంలో పలువురిని మంగళవారం ఘనంగా సన్మానించారు.
కమాన్ పూర్ మండల కేంద్రంలో సుభాష్ యూత్ ఆధ్వర్యంలో గణపతి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా కాంగ్రెస్ నాయకులు ఇనగంటి రామారావు సగర సంగం అధ్యక్షుడు రేవల్లి శంకర్ ను సుభాష్ యూత్ అధ్యక్షుడు రేవల్లి శివ లను అలాగే ఉపాధ్యక్షుడు విజయ్ లను గణపతి సన్నిధానంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మల్యాల రామ్ చరణ్ గౌడ్ గట్టు సతీష్ రేవల్లి ముండయ్య పొన్నం సతీష్ రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

# 100% ఇందిరమ్మ ఇండ్ల గ్రౌండింగ్ పూర్తి కావాలి

### జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష
### మార్కింగ్ చేసిన ఇండ్లు బేస్మెంట్ వరకు నిర్మాణ మహిళల ప్రత్యేక శ్రద్ధ
### నిరుపేద లబ్ధిదారులకు మహిళా సంఘాల ద్వారా రుణాలు అందించాలి
### మొక్కల సంరక్షణకు పట్టిష్ట చర్యలు తీసుకోవాలి
### ఇందిరమ్మ ఇండ్ల, వన మహోత్సవం కార్యక్రమం పై అధికారులతో సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్



పెద్దపల్లి, ప్రతినిధి సెప్టెంబర్-02 అక్షరం న్యూస్ రానున్న స్థానిక సంస్థల ఎన్నికల కోడ్ కంటే ముందుగానే జిల్లాల మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్ల గ్రౌండింగ్ 100% పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్లో ఇందిరమ్మ ఇండ్ల, వన మహోత్సవం కార్యక్రమంపై సమావేశం నిర్వహించారు.
ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పురోగతి క్రింద జిల్లాలో ఇప్పటి వరకు 4031 ఇండ్ల మార్కింగ్, 1892 ఇండ్ల బేస్మెంట్, 414 ఇండ్లు స్లాబ్ స్థాయి వరకు నిర్మాణం పూర్తయిందని అన్నారు. జిల్లాలో మంజూరు చేసిన 1579 ఇందిరమ్మ ఇండ్లు మార్కింగ్ పెండింగ్ లో ఉందని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలు రానున్న నేపథ్యంలో కోడ్ రావడానికి ముందే మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్లు 100% మార్కింగ్ చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. మార్కింగ్ పూర్తి చేసిన లబ్ధిదారులంతా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం ప్రారంభించేలా చూడాలని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం వేగవంతం చేయాలని, మార్కింగ్ చేసిన ఇండ్లు బేస్మెంట్ స్థాయికి చేరుకునేలా హౌసింగ్ శాఖ అసిస్టెంట్ ఇంజనీర్లు, పంచాయతీ కార్యదర్శులు పర్యవేక్షించాలని అన్నారు. లబ్ధిదారులకు పెట్టుబడి సమస్య ఉంటే మహిళా సంఘాల ద్వారా రుణం ఇప్పించాలని, ఇండ్లు నిర్మించుకోవడంలో అలసత్వం వహిస్తే మంజూరు చేసిన ఇండ్లు రద్దు చేయాలని అన్నారు. వన మహోత్సవం క్రింద నాటిన ప్రతి మొక్కకు సహాయార్థం కర్ర, ట్రీ గార్డ్ ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. మొక్కల జియో ట్యాగింగ్ చేయాలని అన్నారు. బ్లాక్ ప్లాంటేషన్, అవెన్యూ ప్లాంటేషన్ పై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో పారిశుధ్య నిర్వహణ పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించి అవసరమైన చర్యలు తీసుకోవాలని, రెగ్యులర్ గా ఫాగ్గింగ్ చేయాలని అన్నారు. వర్షాల తర్వాత సీజనల్ వ్యాధుల వ్యాప్తి అధికం అవుతుందని, మండల పంచాయతీ అధికారులు అప్రమత్తంగా ఉండాలని, రోడ్లపై చెత్త ప్లాస్టిక్ ఉండటానికి వీలు లేదని అన్నారు. ఈ సమావేశంలో పీడి హౌసింగ్ రాజేశ్వర్ రావు, జడ్పీ సీఈవో నరేందర్, జిల్లా పంచాయతీ అధికారి వీర బుచ్చయ్య, ఎంపిడిఓలు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## టాస్క్ సెంటర్లో ఉచిత శిక్షణ దరఖాస్తుల గడువు సెప్టెంబర్ 4 వరకు పొడిగింపు



**పెద్దపల్లి ప్రతినిధి సెప్టెంబర్ 2 అక్షరం న్యూస్**
జిల్లాలో నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించే లక్ష్యంతో టాస్క్ రీజనల్ సెంటర్ ఉచితంగా పలు టెక్నికల్ కోర్సుల్లో శిక్షణ ఇస్తోంది. ఎంపీడీవో కార్యాలయ ప్రాంగణంలో ఉన్న టాస్క్ సెంటర్లో ఈ శిక్షణ కార్యక్రమాలు నిర్వహించనున్నారు. ఈ మేరకు టాస్క్ రీజినల్ సెంటర్ ఇంచార్జ్ టి.కౌసల్య మంగళవారం తెలిపారు. జావా వెబ్ డెవలప్మెంట్, పైథాన్, సీ, సీంం, హెచ్టిఎంఎల్, సీఎస్ఎస్, జావాస్క్రిప్ట్,టాలీ విత్ జీఎస్టీ, ఆప్టిట్యూడ్, రీజనింగ్, సాఫ్ట్ స్కిల్స్ వంటి ముఖ్యమైన కోర్సుల్లో శిక్షణ ఇవ్వనున్నట్లు ఆమె చెప్పారు. డిగ్రీ పూర్తి చేసి ఉద్యోగం కోసం ఎదురుచూస్తున్న యువతీ యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కౌసల్య సూచించారు. టాస్క్ సెంటర్లో శిక్షణ పొందిన వారికి మంచి జీతాలతో ఉద్యోగాలు లభిస్తున్నాయని ఆమె పేర్కొన్నారు. ఆసక్తి ఉన్న అభ్యర్థులు సెప్టెంబర్ 4లోపు టాస్క్ సెంటర్లో పేరు నమోదు చేసుకోవాలని కోరారు. మరింత సమాచారం కోసం 90595 06807 నంబర్లో సంప్రదించాలని తెలిపారు.

# అవకాశాలను సద్వినియోగ పర్చుకొండి

### వనవాసి ప్రాంత సహ మహిళా ప్రముఖ్ ఆశాలత




**భద్రాద్రి కొత్తగూడెం/ చర్ల సెప్టెంబర్ 2/ అక్షరం న్యూస్**
దాతల ద్వారా అందివస్తున్న అవకాశాలను సద్వినియోగ పరుచుకోవాలని వనవాసీ కళ్యాణ పరిషత్ ప్రాంత మహిళా సహ ప్రముఖ్ పెద్దాడ ఆశాలత అన్నారు. చర్ల కు చెందిన బంగారం దుకాణం యజమాని గాదంశెట్టి నరసింహారావు తన మాతృమూర్తి గాందశెట్టి చెంచులక్ష్మి వర్ధంతి సందర్భంగా వనవాసీ కళ్యాణ పరిషత్ కొమరం భీం విద్యార్థి నిలయం కు 50 కేజీల బియ్యం వితరణ గా అందచేసి నిలయ విద్యార్థులకు ఒకపూట భోజనం పండ్లను పంపిణీ చేసారు. దాతలు గత కొద్ది సంవత్సరములు గా గిరిజన విద్యార్థుల అభ్యున్నతి కోసం తమ వంతు సహాయ సహకారాలను అందిస్తూ వస్తున్నారు.దాతలకు నిలయ కమిటీ సభ్యులు హృదయ పూర్వకమైన కృతజ్ఞతాభివందనములు తెలియజేశారు.అనంతరం జరిగిన కార్యక్రమంలో ఆశాలత మాట్లాడుతూ విద్యార్థుల అభ్యున్నతి కొరకు దాతలు ముందుకు రావడం సంతోషకరమని అన్నారు. పేద విద్యార్థుల చదువుల కొరకు వారికి బంగారు భవిష్యత్ అందచేసేందుకు ప్రతి ఒక్కరూ తమవంతుగా సహకారం అందించడం నిలయ కమిటీలో ఉత్సాహం నింపుతోందని వెల్లడించారు. విద్యార్థులు దాతల నమ్మకాన్ని వమ్ముచేయకుండా క్రమశిక్షణతో చదివి సంస్థ తో పాటు తల్లిదండ్రులు గ్రామానికి పేరుప్రతిష్టలు తేవాలని ఆకాంక్షించారు. విద్యార్ధి దశలో కష్టపడితే జీవితాంతం సుఖపడతారన్న విషయాన్ని గమనంలో కి తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ప్రఖండ ప్రముఖ్ గొంది శోభన్ బాబు నిలయ కమిటీ కార్యదర్శి జవ్వాది మురళీకృష్ణ, ఉపాధ్యక్షులు గోగికార్ రాంలక్ష్మణ్, సహ కోశాదికారి వేములపల్లి ప్రవీణ్ బాబు, నిలయ ప్రముఖ్ గొంది ప్రసన్నకుమారి తదితరులు పాల్గొన్నారు.

## ఫోటో స్టూడియోల బంద్ విజయవంతం

### - పెద్దపల్లి జిల్లా ఫోటో వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు పోగుల విజయ్ కుమార్
### విజయవంతానికి సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు



పెద్దపల్లి జిల్లా వ్యాప్తంగా ఫోటో స్టూడియోల బంద్ విజయవంతమైందని పెద్దపల్లి జిల్లా ఫోటో వీడియో గ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు పోగుల విజయ్ కుమార్,రాష్ట్ర ఉపాధ్యక్షులు పల్లెర్ల ఉదయ్, జిల్లా ప్రధాన కార్యదర్శి మహమ్మద్ ఇర్ఫాన్ లు అన్నారు. మంగళవారం నూతన రేట్ల అమలుకై జిల్లా వ్యాప్తంగా ఫోటో స్టూడియో బంద్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు పోగుల విజయ్ కుమార్ మాట్లాడుతూ పెరిగిన ముడి సరుకుల ధరలు, ఫోటో స్టూడియోల నిర్వహణ భారం కారణంగా నూతన రేట్ల అమలు కొరకు జిల్లా వ్యాప్తంగా ఫోటో స్టూడియోలు, కలర్ ల్యాబ్ లు, ఫోటోగ్రఫీ అనుబంధ రంగాల సంస్థలు బంద్ లో పాల్గొన్నాయని అన్నారు. పెద్దపల్లి జిల్లా ఫోటో వీడియో గ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ పిలుపు మేరకు సహకరించిన స్థానిక అసోసియేషన్ నాయకులకు,కలర్ ల్యాబ్ ల యజమానులకు,ఫోటో స్టూడియోల నిర్వహకులకు, ఫోటోగ్రఫీ అనుబంధ రంగ సంస్థలకు, ఫోటోగ్రాఫర్లకు జిల్లా కమిటీ పక్షాన కృతజ్ఞతలు తెలిపారు.

## పోటీ తత్వాన్ని తట్టుకుంటున్న ఫోటో స్టూడియో యజమానులు

### -కమాన్ పూర్ ఎస్ ఐ కొట్టే ప్రసాద్



**రామగిరి (పెద్దపల్లి జిల్లా) సెప్టెంబర్ 02 అక్షరం న్యూస్:**
నేడు కంప్యూటర్ యుగంలో ఫోటో స్టూడియో యజమానులు పోటీ తత్వాన్ని ఎదుర్కొంటున్నారని కమాన్ పూర్ ఎస్సై కొట్టు ప్రసాద్ అన్నారు. ఈ మేరకు మంగళవారం కమాన్ పూర్ మండల కేంద్రంలో ఫోటో ల ధరల పట్టికను ఎస్సై కొట్టు ప్రసాద్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో ఫోటో స్టూడియో లకు. మంచి లాభాలు చేకూరేవని అన్నారు. ప్రస్తుతం వారికి లాభాలు లేకుండా ఏదో కుటుంబాలను పోషించుకుంటున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు కొండీ అనిల్ ప్రధాన కార్యదర్శి దబ్బేట సంతోష్ కోశాధికారి జంగిల్ పోశారు జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ సంధ్య వేళ నాగరాజు మాజీ అధ్యక్షుడు వడ్లకొండ తిరుపతి మాజీ ప్రధాన కార్యదర్శి తోట శ్రీనివాస్ పోల్దాసరి రమేష్ వడ్లకొండ సంపత్ బోస్కుల కుమార్ జంగపల్లి నాగరాజు రాజ్ కుమార్ సాయి శశి పాల్గొనడం జరిగింది.

# గర్రెపల్లి పాఠశాలలో ఎన్నికల నోటిఫికేషన్



**సుల్తానాబాద్, (పెద్దపల్లి జిల్లా),సెప్టెంబర్ 2, అక్షరం న్యూస్**
సుల్తానాబాద్ మండలం గర్రెపల్లి లో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వి. కవిత మంగళవారం ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేశారు. స్కూల్ ప్రెసిడెంట్ , వైస్ ప్రెసిడెంట్ పదవులకు ఎన్నికలు జరుగుతాయని తెలిపారు. విద్యార్థులకు నాయకత్వ లక్షణాలు అబ్బే విధంగా ఎన్నికల ప్రక్రియను నిర్వహిస్తామని, పోటీ చేసే విద్యార్థి పాఠశాలలో ఏదో ఓ తరగతి కి చెంది ఉండాలని, నామినేషన్ సందర్భంగా ఒకరు తప్పక బలపరచాలని,చిన్న మొత్తం లో నామినేషన్ ఫీజ్ చెల్లించాలని వివరించారు. భారత దేశం లో రాజ్యాంగం, ప్రజాస్వామ్యం అనే అంశాలపై అవగాహన కల్పించడానికి ఎన్నికల ప్రక్రియ ఎంతగానో ఉపయోగపడుతుందని, రాజ్యాంగం ప్రకారం పార్లమెంట్ అసెంబ్లీ లు తమ కార్యనిర్వాహక విధులను ఏ విధంగా నిర్వహిస్తున్నాయో విద్యార్థులకు అవగాహన కల్పించడానికి ఈ ప్రక్రియ చేపట్టామని, చదువులకు ఆటంకం కలుగకుండా, పీరియడ్లకు ఇబ్బంది లేకుండా ఇంటర్వెల్, లంచ్ టైం లలో మాత్రమే విద్యార్థులు ప్రచారం చేసుకోవచ్చని వివరించారు. తమ పాఠశాల లో విద్యార్థులు ఇప్పటికే చదువులతో పాటు క్రీడల్లో ప్రతిభను కనబరుస్తూ సొంతంగా బ్యాంక్ ను నిర్వహిస్తున్నారని,ఎన్నికల ప్రక్రియ కూడ మరో వినూత్న కార్యక్రమమని తెలిపారు.విన్నుత్న కార్యక్రమాలకు విద్యార్థులను సన్నద్ధం చేస్తున్న ఉపాధ్యాయులను ప్రధానోపాధ్యాయురాలు వి.కవిత ప్రత్యేకంగా అభినందించారు.

# బూర్గంపాడు మండలంలో పలు పంటలను పరిశీలించిన శాస్త్రవేత్తలు...

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ బూర్గంపాడు, అక్షరం న్యూస్/ సెప్టెంబర్ 2బీ**



బుర్గంపహాడ్ : మండలం లో ఆగస్టు మాసం లో కురుస్తున్న భారీ వర్షాలు నేపథ్యం లో వరి మరియు పత్తి పంటకు వివిధ రకాల పోషక లోపాలు, చీడపీడలు వచ్చే అవకాశం ఉందని వ్యవసాయ శాఖ అధికారులు మరియు కొత్తగూడెం కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు తెలిపారు. నాగినేనిప్రోలు రెడ్డిపాలెం మొరంపల్లి బంజార సంజీవరెడ్డిపాలెం గ్రామాలలో వరి మరియు పత్తి పొలాలను పరిశీలనలో భాగంగా ఈ సమస్యలను సకాలంలో గుర్తించి నివారించడం ద్వారా పంట నష్టాన్ని నివారించవచ్చని అధికారులు సూచించారు. రైతులు తీసుకోవలసిన జాగ్రత్తలు, నివారణ చర్యల గురించి ఈ క్రింది విధంగా వివరించారు.

వరి పంటలో గుర్తించబడిన ప్రధాన సమస్యలు:

ౖ మురుగునీటి తొలగింపు: పొలాల్లో నిలిచి ఉన్న వర్షపు నీటిని వీలైనంత త్వరగా బయటకు పంపేందుకు తగిన ఏర్పాట్లు చేయాలి.

ౖ ఎరువుల యాజమాన్యం

ౖ బ్యాక్టీరియా ఎండు తెగులు

ౖ కాండం తొలుచు పురుగు

ౖ అగ్గి తెగులు

నివారణ చర్యలు:

1. పోషక లోపాల నివారణ:

లి జింకు లోపం: జింక్ సల్ఫేట్ 2 గ్రాములు ఒక లీటర్ నీటికి కలిపి పిచికారీ చేయాలి.

లి పొటాష్ లోపం: ఎకరానికి 25 కిలోల పొటాష్ను వెదజల్లాలి.

%శీ% లీటరు నీటికి 5 గ్రా. 19:19:19 మిశ్రమం లేదా %శీ% 2 మి.లీ. నానో యూరియా/నానో డీఏపీ పిచికారీ చేయాలి.

2. బ్యాక్టీరియా ఎండు తెగులు నివారణ:

లి కాపర్ ఆక్సీక్లోరైడ్ 600 గ్రాములు మరియు ప్లాంటోమైసిన్ 60 నుండి 80 గ్రాములు కలిపి 200 లీటర్ల నీటిలో కలిపి ఎకరానికి పిచికారీ చేయాలి.

3. కాండం తొలుచు పురుగు నివారణ:

లి కార్టాప్ హైడ్రోక్లోరైడ్ గుళికలు ఎకరానికి 8 కిలోల చొప్పున వెదజల్లాలి.

లి కార్టాప్ హైడ్రోక్లోరైడ్ పౌడర్ అయితే 400 గ్రాములు ఎకరానికి పిచికారీ చేయాలి.

4. అగ్గి తెగులు నివారణ:

లి మొదటి దశ: ట్రైసైక్లోజోల్ 0.6 గ్రా. లేదా ఐసోప్రొథయోలెన్ 1.5 మి.లీ. ఒక లీటర్ నీటికి కలిపి పిచికారీ చేయాలి. లేదా ట్రైసైక్లోజోల్ ం మాంకోజెబ్ 2-2.5 గ్రాములు ఒక లీటర్ నీటికి కలిపి పిచికారీ చేయాలి.

లి రెండవ దశ: ట్రైసైక్లోజోల్ ం ప్రొపికోనజోల్ 250 మి.లీ. ఎకరానికి పిచికారీ చేయాలి.

లి తీవ్ర స్థాయిలో ఉన్నప్పుడు: ట్రైసైక్లోజోల్ ం పికాక్సీస్ట్రోబిన్ 400 మి.లీ. లేదా టెబుకోనజోల్ ం ట్రిఫ్లాక్సీస్ట్రోబిన్ 80-100 గ్రాములు ఎకరానికి పిచికారీ చేయాలి.

పత్తిజి

ౖ అధిక వర్షాల వల్ల వడ తెగులు వస్తే ? లీటరు నీటికి 3 గ్రా. కాపర్ ఆక్సీక్లోరైడ్ పిచికారీ (వారంలో 2 సార్లు).

ౖ పంట కోలుకోవడానికి ? లీటరు నీటికి 5%-%10 గ్రా. మల్టీ-కే/యూరియా లేదా 2 మి.లీ నానో యూరియా.

ౖ పత్తి లో దోమ నివారణ ఇమిడాక్లోప్రిడ్ 0.3 మి.లీ./లీటరు నీటికి లేదా థయామెథాక్సామ్ 0.25 గ్రా./లీటరు.

ౖ పొగాకు లద్దె పురుగు గుడ్డు పెట్టె దశలో ఉంది కావున తలలు తుంచాలని అందువల్ల మరిన్ని కొమ్మలు వచ్చి దిగుబడి పెరుగుతుంది అడవికి దగ్గరలో ఉన్న పొలాలలో స్టెమ్ వీవిల్ వచ్చే అవకాశం ఉంది కావున వేపద్రవనం 1500 %జూజూఎ% పిచికారీ చెయ్యాలని తెలిపారు అక్కడక్కడా బంతిపూలు , పక్షులు వాలడానికి పంగల కర్రలు ఏర్పాటు చెయ్యాలని తెలిపారు

పురుగుమందు మరియు తెగులుమందు వాడే క్రమం లో షాంపూ సర్ఫ్ కానీ నువ్వుల నూనె కానీ కలిపి వాడాలని సూచించారు

రైతులు సంప్రదాయ పంటలు మాత్రమే కాకుండా మునగ , ఆయిల్ పామ్ తోటలు వైపు దృష్టి సారించి అధిక లాభాలు పొందాలని కోరారు

రైతులు ఎప్పటికప్పుడు వ్యవసాయ విస్తరణ అధికారులు లేదా వ్యవసాయ అధికారులను సంప్రదించి, వారి సూచనల మేరకు మాత్రమే పురుగు మందులను వాడాలని కోరారు. ప్రాథమిక దశలోనే పంటలో వచ్చే సమస్యలను గుర్తించడం ద్వారా పురుగు మందుల వాడకంపై అయ్యే ఖర్చులను తగ్గించుకోవచ్చని వారు సూచించారు. ఈ సమగ్ర సస్యరక్షణ చర్యల వల్ల పంటను రక్షించుకోవచ్చని వారు తెలిపారు.

ఈ నెల పదో తారీఖు వరకు అధిక వర్షాలు ఉనందున ఎటువంటి పురుగు మందుల పిచికారీ చెయ్యకూడదని తెలిపారు

ఈ కార్యక్రమం లో సహాయ వ్యవసాయ సంచాలకులు బి.తాతారావు గారు , శాస్త్రవేత్తలు శివ , హరిచంద్ర వ్యవసాయ విస్తరణ అధికారి శృతి ,నాగ వైష్ణవి ,పవన్ గారు మరియు రైతులు గాదె నర్సిరెడ్డి, కైపు సుబ్బిరామిరెడ్డి, బత్తుల రాంకొండారెడ్డి, బిజ్జం వెంకటరామిరెడ్డి , మారం శ్రీనివాసరెడ్డి, భజన పెద్ద నాగం, మేకల వెంకన్న, కంది జయరామిరెడ్డి, నిమ్మల రాములు, దుప్పటి రమణ పాల్గొన్నారు..

# కొత్తగూడెం ధర్నాకు తరలిన టీబీజీకేఎస్ నాయకులు...

**- జెండా ఊపి బస్సును ప్రారంభించిన మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్, టీబీజీకేఎస్ అధ్యక్షులు మిర్యాల రెడ్డి**

**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) సెప్టెంబర్ 02 అక్షరం న్యూస్**

సింగరేణి కార్మికుల పెండింగ్ సమస్యలను పరిష్కరించాలని, లాబాల్లో వాటా ఇవ్వాలనే డిమాండ్‌తో మంగళవారం టీబీజీకేస్ ఆర్చి-3 ఉపాధ్యక్షుడు నాగెల్లి సాంబయ్య ఆధ్వర్యంలో భద్రాద్రి కొత్తగూడెంలోని సింగరేణి ప్రధాన కార్యాలయం ఎదుట ధర్నాకు ఆర్చి 3 డివిజన్ ఓసిపి టు నుడి తరలివెల్లగా మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్, టీబీజీకే అధ్యక్షులు మిర్యాల రాజిరెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో టీబీజీకేస్ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# గోదావరిఖనిలో ఘనంగా వైయస్సార్ వర్ధంతి వేడుకలు

**జ్యోతి నగర్ ఎన్టిపిసి సెప్టెంబర్ 2 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**



సందర్భంగా ఎన్ఎస్‌యూఐ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులు అర్పించారు.స్థానిక ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ ఆదేశాల మేరకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి వర్ధంతి సందర్భంగా ఎన్ఎస్‌యూఐ జిల్లా వర్కింగ్ అధ్యక్షుడు మెంటం ఉదయ్‌రాజ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ శ్రేణులు ఖని ప్రధాన చౌరస్తాలో వైఎస్ఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమానికి నగర పాలక సంస్థ చైర్మన్ బొంతల రాజేష్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు మదరబోయిన రవికుమార్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా మెంటం ఉదయ్‌రాజ్ మాట్లాడుతూ,

తెలుగు రాష్ట్రాల్లో రాజకీయాలకు అతీతంగా ప్రతి ఒక్కరికి అభిమాననీయుడైన ప్రజా నాయకుడు వైఎస్ఆర్ అని తెలిపారు. 2003లో ఆయన చేసిన 1400 కిలోమీటర్ల పాదయాత్రలో ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుని, ముఖ్యంగా రైతుల కష్టాలు, విద్యార్థుల ఆశయాలు, మహిళల సమస్యలు, వైద్యానికి సంబంధించిన ఇబ్బందులను తెలుసుకున్నారని గుర్తు చేశారు.

అధికారంలోకి వచ్చిన వెంటనే రైతులకు ఉచిత కరెంటు అందించి అన్నదాతకు అండగా నిలిచిన ఘనత వైఎస్ఆర్‌దే అని కొనియాడారు. పేద విద్యార్థులకు ఉన్నత విద్యలో అవకాశాలు కల్పించేందుకు ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకాన్ని ప్రవేశపెట్టిన దూరదృష్టి వైఎస్ఆర్‌దే అని తెలిపారు.మహిళలు ఆర్థికంగా బలపడేలా స్వయం సహాయక సంఘాలను ఏర్పాటు చేసిన ఘనత కూడా ఆయనదేనని, రాష్ట్రానికి సాగు నీరు, తాగునీటి కరత లేకుండా జలయజ్ఞం చేపట్టిన చరిత్రను గుర్తు చేశారు.నాడు వైఎస్ఆర్ ప్రవేశపెట్టిన పథకాలు ఈ రోజుకీ ప్రజల మనసుల్లో నిలిచే వన్నె తెచ్చుకున్నాయని, అలాంటి నాయకుని స్ఫూర్తిని ఎప్పటికీ మరవరాదని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో గట్ల రమేష్ బేబీ సింహాచలం శ్రీనివాస్ మాజీ కార్పొరేటర్లు, వివిధ విభాగాల అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు.

# పెండింగ్ స్కాలర్షిప్ ఫీజు రీయంబర్స్మెంట్స్ విడుదల చేయాలి

**తెలంగాణా రాష్ట్రానికి విద్యా శాఖ మంత్రిని కేటాయించాలి -పెండింగ్లో ఉన్న మిస్కాస్ పోటిక్ చార్జీలను విడుదల చేయాలి -ఎస్ఎఫ్ఐ పెద్దపల్లి జిల్లా కమిటీ డిమాండ్**

**పెద్దపల్లి టౌన్ సెప్టెంబర్ 02 అక్షరం న్యూస్**



పెండింగ్ స్కాలర్షిప్ ఫీజురియంబర్స్ మెంట్ విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా పెద్దపల్లి జిల్లా కేంద్రంలో కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించడం జరిగింది అనంతరం ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆర్ల సందీప్ జిల్లాల ప్రశాంత్ లు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థులకు రావలసినటువంటి స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్స్ వెంటనే విడుదల చేయాలని తెలంగాణా రాష్ట్రానికి విద్యా శాఖ మంత్రి నీ కేటాయించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు అలాగే స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్స్ తో సంబంధం లేకుండా విద్యార్థులు పై చదువులకు వెళ్లేందుకు సర్టిఫికెట్లను ఇవ్వాలని అన్నారు అదేవిధంగా పెండింగ్ లో ఉన్న మిస్ కాస్మోటిక్ చార్జీలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాల కాలం అవుతున్నప్పటికీ తెలంగాణ రాష్ట్రానికి ఒక విద్యాశాఖ మంత్రి లేకపోవడం సిగ్గుచేటని అన్నారు తక్షణమే విద్యార్థులకు రావాల్సినటువంటి స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ వెంటనే విడుదల చేయాలని అదేవిధంగా విద్యార్థులు పై చదువులకు వెళ్లేందుకు సర్టిఫికెట్లను ఇవ్వాలని అన్నారు పెద్దపల్లి జిల్లా కేంద్రంలో బాలికల జూనియర్ కళాశాలకు నూతన భవనాన్ని కట్టించాలని పెద్దపల్లి జిల్లా కేంద్రంలో బాలికల ఎస్సీ ఎస్ఎంఎస్ కాలేజ్ హాస్టల్ ను వెంటనే ప్రారంభించాలని డిమాండ్ చేశారు లేని పక్షంలో రాబోయే రోజుల్లో విద్యార్థులకు కలుపుకొని ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా జిల్లా ఉపాధ్యక్షుడు బందెల రాజ్ కుమార్ జిల్లా కమిటీ సభ్యుడు ఆదిత్య నాయకులు నరేష్ అభి అక్షయ శ్రావ్య మానస విద్యార్థులు పాల్గొన్నారు

## జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాలికల ఉర్దూ మీడియం విద్యార్థిను ల ప్రతిభ




**పెద్దపల్లి టౌన్ సెప్టెంబర్ 02 అక్షరం న్యూస్**

వురుమళ్ళ ఫౌండేషన్ ఖమ్మం వారి ఆధ్వర్యంలో 16 సంవత్సరల లోపు విద్యార్థుల కు జాతీయ స్థాయితెలుగు కథల, కవితల పోటీ నిర్వహించారు స్థానిక జిల్లాపరిషత్ బాలికల ఉన్నత పాఠశాల షబ్నం మాహినూర్ 10 వ తరగతి ఉర్దూ మీడియం విద్యార్థినులు తెలుగు లో కథలు వ్రాసి విజేతలయ్యారు ఆగస్టు 24 ఆదివారం ఖమ్మం లో ఫౌండేషన్ నిర్వాహకులు భోగోజు ఉపేందర్ రావు సాహితీ వేత్తల చేతులమీదుగా షబ్నం మహీనూర్ లను శాలువాతో సత్కరించి ప్రశంసాపత్రం, మెమెంటో నగదు బహుమతి పిల్లలు వ్రాసిన కథల పుస్తకం బహూకరించారు ప్రముఖ బాలల సాహితీ వేత్త గరిపెల్లి అశోక్ కుమార్ విద్యార్థులలో ఉన్న సృజనాత్మక తను ప్రోత్సహిస్తున్న పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీమతి తాండ్ర అరుణ గైడ్ టీచర్ భీమవరపు జ్యోతిని అభినందించారు మాపాఠశాల విద్యార్థినుల సృజనాత్మకత ప్రతిభను ప్రోత్సహించటం విద్యలో ఒక భాగమని మా బాధ్యత అని ప్రధానోపాధ్యాయులన్నారు పాఠశాలలో విద్యార్థులను, గైడ్ టీచర్ను అభినందించారు

# రిటైర్డ్ ఉద్యోగికి ఘన సత్కారం



**పెద్దపల్లి రూరల్ ప్రతినిధి సెప్టెంబర్ 2 అక్షరం న్యూస్**

?పెద్దపల్లి మండలం పెద్ద బొంకూర్ గ్రామం లో, దస్తగిరిపల్లి వాస్తవ్యులు శ్రీ మొగుసాల రమణారెడ్డి గారు ఇటీవల రామగుండం దూరదర్శన్ కేంద్రంలో ఉద్యోగిగా పదవీ విరమణ పొంది తమ స్వగ్రామానికి తిరిగి వచ్చారు. ఈ సందర్భంగా ఆయనను వినాయక స్వామి సన్నిధానంలో ఘనంగా సత్కరించారు. ?ఈ సన్మాన కార్యక్రమంలో భాగంగా రమణారెడ్డి కి శాలువాతో సత్కరించి, వేదాశీర్వచనం అందజేశారు. సమాజ సేవకుడిగా, దూరదర్శన్ ఉద్యోగిగా ఆయన అందించిన సేవలను పలువురు కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ అధ్యక్షులు మిట్టపల్లి శ్రీనివాస్, తిరుక్కోవల్లూరు నర్సింహా స్వామి, సీపెల్లి శ్రీనివాస్, వేముల రామచంద్రం, దామరకుంట శ్రీనివాస్, గర్రెపల్లి రావిశాస్త్రి తదితరులు పాల్గొన్నారు. తమ గ్రామానికి చెందిన వ్యక్తి ఉన్నత స్థాయిలో పదవి విరమణ పొందిన సందర్భంగా ఆయనను సత్కరించడం పట్ల గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేశారు.

## బిఆర్ఎస్ నుంచి కవిత సస్పెన్షన్ హర్షనీయం




**జ్యోతి నగర్ ఎన్టిపిసి సెప్టెంబర్ 2 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

"కవితను సస్పెండ్ చేసిన కేసీఆర్ నిర్ణయాన్ని మేము స్వాగతిస్తున్నాం" అని బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి మూల విజయారెడ్డి, నాయకులు జె. శాంతలక్ష్మి, ఆర్. లక్ష్మి అన్నారు. గోదావరిఖని చౌరస్తాలోని టిఆర్ఎస్ కార్యాలయంలో వారు మాట్లాడుతూ %-% "కొద్దిరోజులుగా కవిత చేస్తున్న పనుల వలన పార్టీకి నష్టం జరుగుతోంది. బీఆర్ఎస్ అంటే నాలుగు కోట్ల తెలంగాణ ప్రజల ఇంటి పార్టీ. 60 లక్షల మంది సైనికులు, నాయకులు, కార్యకర్తలతో కూడిన బలమైన సైన్యం ఇది.కేసీఆర్ గారు గతంలోనే 'తప్పు చేస్తే కుటుంబ సభ్యులనైనా సహించం' అని స్పష్టంగా చెప్పారు. ఆ మాటకు కట్టుబడి ఈరోజు కన్నకూతురికంటే కూడా కష్టకాలంలో పార్టీ కార్యకర్తల భవిష్యత్తును కాపాడటానికి తీసుకున్న నిర్ణయం హర్షణీయమైంది.ఈ నిర్ణయం ద్వారా పార్టీ కంటే ఎవ్వరూ పెద్దవారు కాదనే విషయం మరోసారి తేలిపోయింది. ఆనాడు తెలంగాణ రాష్ట్రం కోసం ప్రాణత్యాగం చేయడానికి సిద్ధమైన కేసీఆర్ , ఈరోజు పార్టీ కోసం కన్న బిడ్డను కూడా వదులుకోవడమే నిజమైన గొప్పతనమని మేము భావిస్తున్నాం" అని ముగ్గురూ విలేకరుల సమావేశంలో తెలిపారు.

# నిత్య ప్రసాద అన్న వితరణ కార్యక్రమం.



**సుల్తానాబాద్, (పెద్దపల్లి జిల్లా),సెప్టెంబర్ 2, అక్షరం న్యూస్.**

సుల్తానాబాద్ పట్టణం గణేష్ నగర్ లో నిత్య ప్రసాద అన్న వితరణ కార్యక్రమం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ జూపల్లి తిరుమల్ రావు దంపతులు మంగళ వారం రోజు వినాయకుడి దగ్గర నిర్వహించారు.దాదాపు 500మంది భక్తులకు అన్న ప్రసాద వితరణ జరిగింది. ఈ కార్యక్రమం లో లయన్స్ క్లబ్ ప్రతినిధులు వలస నీలయ్య, జూలూరి అశోక్, దీకొండ భూమేష్ కుమార్,ఏరవెల్లి సుధీర్ రావు, తమ్మనవేణి సతీష్, కట్ల సంపత్,కోడూరి వెంకటేశం,పూసల రామకృష్ణ ,పిట్టల వెంకన్న, ఆడెపు పాండురంగ, రాయిల్ల నవీన్, తాటిపల్లి రాజు తో పాటు ఉత్సవ సభ్యులు పురం హరికిషన్, బొల్లం అశోక్, పూసాల కృష్ణ చారి, గుర్రాల శంకరయ్య, కోడూరి సతీష్, పడాల శ్రీరాములు, రెడ్డి సమ్మయ్య, మెరుగు సంపత్,అనంతుల యాదగిరి, మురళి, శ్రీనివాస్,సత్యం, బాపురావు, మెరుగు రవి తదితరులు పాల్గొన్నారు.

# జాగృతి అధ్యక్షురాలు కవిత సస్పెన్షన్ బాధాకరమే

## కేసీఆర్ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నాం మాజీ మంత్రి కొప్పుల

## కెసిఆర్ కి వ్యక్తిగత సంబంధాల కంటే పార్టీ ప్రయోజనాలకే ప్రాముఖ్యత ఇస్తారు

**పెద్దపల్లి టౌన్ సెప్టెంబర్ 02 అక్షరం న్యూస్**

బిఆర్ఎస్ అంటే నాలుగు కోట్ల తెలంగాణ ప్రజల ఇంటి పార్టీ లక్షల్లో కార్యకర్తల సభ్యత్వం ఉన్న కెసిఆర్ నాయకత్వనికి రాదనుకున్న తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన పోరాట యోధుడు కేసీఆర్ అని అన్నారు మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆనాడు తెలంగాణ రాష్ట్రం కోసం ప్రాణ త్యాగానికి సిద్ధపడ్డారని ఈరోజు పార్టీ కోసం కన్న బిడ్డను కూడా వదులుకున్న గొప్ప నాయకుడు కేసీఆర్ అన్నారు తెలంగాణ రాష్ట్ర పరిరక్షణ కోసం 14 సంవత్సరాలు నిరంతరం పోరాటం తన జీవితం తెలంగాణ రాష్ట్ర సాధన కే అంకితం చేశారన్నారు కెసిఆర్ అంటే అధికార వాదనలు పదవీ త్యాగాలు నిరంతర ఉద్యమం ద్వారా 2014లో ప్రత్యేక తెలంగాణ సాధించడంలో కెసిఆర్ ప్రధాన పాత్ర పోషించారన్నారు అభివృద్ధి రంగంలో రాష్ట్రాన్ని కెసిఆర్ ప్రగతి పథం వైపు నడిచారని ప్రజల్లో విశ్వాసం, ప్రజాదరణ సంపాదించుకున్నారు ఈ సందర్భంగా కవిత విషయంలో కేసీఆర్ తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తున్నాం అని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు ఇలాంటి పార్టీ వ్యతిరేక చర్యలకు ఎవరు పాల్పడిన గతంలో కూడా ఈ విధంగా చర్యలు తీసుకోవడం జరిగిందని గుర్తు చేశారు బిఆర్ఎస్ పార్టీ కార్యకర్త అయినా సొంత కూతురే అయినా కూడా, పార్టీకి నష్టం కలిగించే విధంగా మాట్లాడుతూ అదే ధోరణితో వ్యవహరిస్తూ ఉండడంతోనే పార్టీ కవితపై కఠిన చర్య తీసుకుందన్నారు ఇది కెసిఆర్ గారి యొక్క నాయకత్వ పటిమ, కఠినమైన నిర్ణయాలు తీసుకోవడంలో తనకు ఉన్నటువంటి గొప్పతనాన్ని చాటుకున్నారని దీనివల్ల కెసిఆర్ నాయకత్వం ఎంత బలంగా ఉందో వ్యక్తిగత సంబంధాలను కంటే పార్టీ ప్రయోజనాలకే ప్రాముఖ్యత ఇస్తూ కఠిన నిర్ణయాలు తీసుకోవడంలో తన ధైర్యాన్ని నాయకత్వ పటిమను చూపించారని అన్నారు పార్టీకి నష్టం కలిగించే చర్యలకు ఎవరైనా పాల్పడితే కెసిఆర్ ఎవరికీ మినహాయింపు ఇవ్వరని ఇందులో స్పష్టం అయిందన్నారు

**ఇది కెసిఆర్ నాయకత్వ బలాన్ని ప్రతిఫలింపజేస్తుంది**

కాళేశ్వరం ప్రాజెక్టు పైన, తీవ్ర స్థాయిలో బిఆర్ఎస్ బద్నాం చేస్తున్న ఉద్దేశ్యం తో శాసన సభలో బయట చర్చ జరుగుతున్న సమయంలో కవిత మాట్లాడిన మాటలు ఏవైతే



ఉన్నాయో, శత్రువు చేసే ఆరోపణలను ఆమోదించే విధంగా ఉన్నాయని తెలిపారు అవి తప్పులని రుజువు చేస్తున్న తరుణంలో ఈవిధమైన వాఖ్యలు ఏవైతే ఉన్నాయో పార్టీకి తీవ్ర నష్టం కలిగించే వాఖ్యలు అందులో కాళేశ్వరం ప్రాజెక్టు గురించి అనువనువు అవగాహన ఉన్నటువంటి, అనునిత్యం ప్రజల్లో ఉండేటటువంటి ఓ గొప్ప నాయకుడిగా పేరు తెచ్చుకున్న హరిష్ రావు పైన అవినీతి ఆరోపణలు చేయడం అనేది సరైన విధానం కాదని, ఈ విషయం లో అందరూ చింతిస్తున్నారని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ అసహనం వ్యక్తం చేశారు.

# రామగుండంలో వివిధ ఎక్స్ప్రెస్ రైలు ఆపాలని ట్రాఫిక్ మేనేజర్ కు వినతిపత్రం

**జ్యోతి నగర్ ఎన్టిపిసి సెప్టెంబర్ 2 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**



రామగుండం రైల్వే స్టేషన్ వద్ద ముఖ్యమైన రైళ్లను ఆగేలా చర్యలు తీసుకోవాలని రామగుండం డివిజనల్ రైల్వే యూజర్స్ కన్సల్టేటివ్ కమిటీ సభ్యులు అనుమాస శ్రీనివాస్ డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళ వారం ఆయన సికింద్రాబాద్ డివిజ న్ చీఫ్ పాసింజర్ ట్రాఫిక్ మేనేజర్‌కు వినతి పత్రం సమర్పించారు. రామగుండం పారిశ్రా మికంగా అభివృద్ధి చెందిన ప్రదేశమని, సింగరేణి కొల్లియరీస్, ఎన్టీపీసీ, కేసోరాం సిమెంట్, ఏపీజెన్‌కో వంటి సంస్థలు ఉండటంతో దేశం నలుమూలల నుండి వేలాది మంది ఇక్కడ ఉద్యోగావకాశాల కోసం చేరుకుంటున్నారని ఆయన వివరించారు. అనేక విన్నపాలు చేసినప్పటికీ ఇప్పటివరకు కొన్ని ముఖ్యమైన రైళ్లు రామగుండం స్టేషన్ వద్ద ఆగేలా చర్యలు తీసుకోలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రైళ్లు రామగుండంలో ఆగితే ప్రయాణికులకు సౌకర్యం కలుగడంతో పాటు రైల్వే ఆదాయం కూడా పెరుగుతుందని గుర్తు చేశారు. ప్రస్తుతం రామగుండం నుంచి రైలు ఎక్కే వారు వేరే స్టేషన్లకు వెళ్లి ప్రయాణం కొనసాగించాల్సి వస్తోందని, ఇది ప్రజలకు ఇబ్బందిగా మారుతోందని శ్రీనివాస్ తెలిపారు. ఖాళీ సమయం (ఫ్రీ టైమ్)లో తక్కువ మంది ప్రయాణికులతో నడుస్తున్న రైళ్లు కూడా రామగుండం వద్ద ఆగకపోవడం దురదృష్టకరమని ఆయన అన్నారు. ఈ నేపథ్యంలో క్రింది రైళ్లు రామగుండం స్టేషన్ వద్ద ఆగేలా వెంటనే చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు:

నవరత్న ఎక్స్‌ప్రెస్ (12655–12656)
స్వర్ణజయంతి ఎక్స్‌ప్రెస్ (12804–12803)
మిలీనియం ఎక్స్‌ప్రెస్ (12646–12645)
మైసూర్–జైపూర్ ఎక్స్‌ప్రెస్ (12975–12976)
గరీబరథ్ ఎక్స్‌ప్రెస్ (12611–12612)
నిజాముద్దీన్ ఎక్స్‌ప్రెస్ (00762–00761)
ఫిరోజ్‌పూర్ కాంట్ జంక్షన్ (20497–20498)
తిరుపతి%–%హిస్సర్ జంక్షన్ (04718–04717)

రామగుండం ప్రజలకు కలిగే ఇబ్బందులు, సౌకర్యం, రైల్వే ఆదాయ పెరుగుదలు%ఖశ్రీశ్రీ% దృష్ట్యా రైళ్ల ఆగింపు తక్షణం అమలు చేయాలని శ్రీనివాస్ విజ్ఞప్తి చేశారు

# తబిత అనాథ ఆశ్రమం పిల్లల మధ్య పవన్ కళ్యాణ్ పుట్టినరోజు వేడుకలు



**జ్యోతి నగర్ ఎన్టిపిసి సెప్టెంబర్ 2 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

రామగుండం పట్టణం లోని తబిత అనాధ పిల్లల ఆశ్రమంలో ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రి పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ 54వ పుట్టినరోజు రోజు వేడుకలు పవన్ కళ్యాణ్ అభిమాన సంఘం రామగుండం అధ్యక్షులు గట్టు శ్రీనివాస్ ఆద్వర్యంలో కేకు కట్చేసి స్వీట్స్ పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా పవన్‌కళ్యాణ్ అభిమాన సంఘం పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు నెల కంటి రాము హజరైయి పవన్‌కళ్యాన్ చేస్తున్న సేవలను అలాగే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధిలో ముఖ్య భూమిక పోసిస్తున్నారన్ పవన్ కళ్యాణ్ ని ఆదర్శంగా తీసుకుని అభిమానులు కూడా అనేక సేవాకార్యక్రమాలు రక్తదాన శిభిరాలు చెస్తున్నాము అనిచెప్పారు అలాగే ఇదే రోజున పవన్ కళ్యాణ్ పుట్టినరోజు నే గట్టు శ్రీనివాస్ కుమారుడు శ్రీయాన్స్ పుట్టినరోజు సందర్భంగా అన్నదానం చేయడం జరిగింది ఈ కార్యక్రమం నిర్వహించిన గట్టు శ్రీనివాస్ ని అభిన0దిచడ0 జరిగింది.. ఈ కార్యక్రమంలో నెలిక0టి రాము,గట్టు శ్రీనివాస్ స్రవంతి శ్రీస0తోషి శ్రియాన్స్, చిలుక రామ్మూర్తి అ0జలి, దేవర విక్రమాదిత్య,గూడూరి సుశాంత్,రా0కీ పాల్గొన్నారు.

# ఉచిత మెడికల్ క్యాంప్ ను ప్రారంభించిన కార్పొరేషన్ అధ్యక్షుడు బొంతల రాజేష్




**జ్యోతి నగర్ ఎన్టిపిసి సెప్టెంబర్ 2 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ అదేశాల మేరకు మంగళవారం అంబేద్కర్ నగర్ లోని ప్రాథమిక పాఠశాలలో డివిజన్ అధ్యక్షులు ఉప్పరపల్లి లక్ష్మయ్య నేతృత్వంలో ఉచిత మెడికల్ క్యాంప్ నిర్వహించారు.. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ కార్పోరేషన్ అధ్యక్షుడు బొంతల రాజేష్ పాల్గొని మెడికల్ క్యాంప్ ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో 44వ డివిజన్ మాజీ కార్పోరేటర్ ముస్తఫా , కాంగ్రెస్ పార్టీ కార్పోరేషన్ బిసి సెల్ అధ్యక్షుడు గట్ల రమేష్ , కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా పెద్దపల్లి జిల్లా కోఆర్డినేటర్ దూళికట్ట సతీష్, జిల్లా స్టీరింగ్ కమిటీ సోషల్ మీడియా నాయకులు పీక అరుణ్ కుమార్ లతో పాటు అధిక సంఖ్యలో డివిజన్ ప్రజలు పాల్గొన్నారు.

# మీ వయస్సుకి సరిపడా నీళ్లు మీరు తాగుతున్నారా..? ఎన్ని లీటర్ల నీళ్లు తాగాలో తెలుసా..?

మన శరీరం ఆరోగ్యంగా ఉండాలంటే తగినన్ని మోతాదులో నీరు తాగడం చాలా అవసరం. కానీ ఒక్కో వ్యక్తికి ఎంత నీరు అవసరమో వారి వయస్సు, బరువు, చేసే పనుల మీద ఆధారపడి ఉంటుంది. చాలా మంది ఈ విషయాన్ని పట్టించుకోకుండా తక్కువ నీరు తాగుతూ ఆరోగ్య సమస్యలకు గురవుతున్నారు. వీ మన శరీరంలో సుమారుగా 60 శాతం వరకు నీరు ఉంటుంది. ఇది శరీర ఉష్ణోగ్రతను అదుపులో ఉంచడంలో, జీర్ణక్రియను మెరుగుపరచడంలో, హానికరమైన పదార్థాలను బయటకు పంపడంలో ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. అలసట, తలనొప్పి, మూడ్ స్వింగ్స్ లాంటి సమస్యలకు కూడా తగినంత నీరు తాగకపోవడం ఒక కారణం కావచ్చు. 1 నుంచి 8 ఏళ్ల వయస్సు పిల్లలకు రోజుకు సుమారుగా 1.3 నుంచి 1.7 లీటర్ల మధ్య నీరు అవసరం. వారు చురుకుగా ఆడుకుంటారు కాబట్టి శరీరం తేమగా ఉండడం కోసం తగినంత నీరు తాగించాలి. 9 ఏళ్ల నుంచి 18 ఏళ్ల వయస్సు విద్యార్థులు రోజుకి కనీసం 2 నుండి 2.5 లీటర్లు నీరు తాగాలి. చదువులో శ్రద్ధ పెట్టడానికి, శరీరంలో శక్తిని కాపాడుకోవడానికి ఇది ఉపయోగపడుతుంది. 18 ఏళ్ల నుంచి 60 ఏళ్ల వయస్సు వారు రోజుకి 2.5 నుండి 3 లీటర్ల వరకు నీటిని తీసుకోవాలి. ఎక్కువ శారీరక శ్రమ చేసే వారు.. ఎక్కువ వేడి వాతావరణంలో పనిచేసే వారు మరింత నీరు తాగాలి. ఇది శరీరంలోని నరాల పని తీరును మెరుగుపరచడంలో సహాయపడుతుంది. మహిళలు నెలసరి లేదా గర్భధారణ సమయంలో హార్మోన్లలో తేడాలు కనిపించడం సహజం. ఈ సమయంలో శరీరానికి ద్రవ పదార్థాల అవసరం పెరుగుతుంది. అందువల్ల రోజుకు కనీసం 3 లీటర్ల నీటిని తాగడం ద్వారా శరీరంలో డీహైడ్రేషన్ ను నివారించవచ్చు. 60 ఏళ్లు పైబడినవారు.. వయస్సు పెరిగే కొద్దీ దాహం అనిపించే స్వభావం తగ్గిపోతుంది. అందుకే తగినంత నీరు తాగకపోవడం వల్ల డీహైడ్రేషన్ వచ్చే అవకాశం ఉంటుంది. కనీసం రోజుకు 1.5 నుండి 2 లీటర్ల వరకు నీరు తాగడం మంచిది. దాహం అనిపించకపోయినా కొన్ని గంటలకొకసారి తాగే అలవాటు చేసుకోవాలి. ఒక సాధారణ నియమం ప్రకారం.. ప్రతి కిలో శరీర బరువుకు కనీసం 30 మిల్లీలీటర్ల నీరు అవసరమవుతుంది. ఉదాహరణకు 60 కిలోల బరువు ఉన్న వ్యక్తికి దాదాపు 1.8 లీటర్ల నీరు అవసరం. నీరు తాగడానికి సరైన సమయాలుఉదయం లేచిన వెంటనే ఒక గ్లాస్. భోజనానికి 30 నిమిషాల ముందు. వ్యాయామం తర్వాత. పడుకునే ముందు కొద్దిగా నీరు. ఈ సమయాల్లో నీటిని తాగడం ద్వారా శరీరానికి తగిన తేమ అందుతుంది.




# ఈ ఆహారాలు మీ ఆరోగ్యానికి విషంతో సమానం.. బాబా రాందేవ్ హెచ్చరిక



ఆహార పదార్థాలు కలర్ ఫుల్ గా కనిపించేందుకు పలు రకాలు రంగులను వినియోగిస్తున్నారు. ఈ రసాయనాలు శారీరక ఆరోగ్యానికే కాదు, మానసిక ఆరోగ్యంపై కూడా, ముఖ్యంగా పిల్లల్లో, ప్రతికూల ప్రభావం చూపుతాయి. ఈ ప్రమాదాలను గుర్తించిన అమెరికా, మానవ ఆరోగ్యంపై వాటి విష ప్రభావం వల్ల ఇప్పటికే ఎనిమిది సింథటిక్ ఆహార రంగులను నిషేధించింది. వీటిలో ఎల్లో 5, ఎల్లో 6, రెడ్ 40, రెడ్ 3, రెడ్ 10, బ్లూ 1, బ్లూ 2, గ్రీన్ 3 రంగులు ఉన్నాయి. వీటి వల్ల ఎన్ని అనర్థాలో యోగా గురు రాందేవ్ బాబా చెప్తున్నారు.. ఒక అధ్యయనం ప్రకారం, సింథటిక్ ఆహార రంగులను ఎక్కువ కాలం తీసుకోవడం వల్ల ఎన్నో ఆరోగ్య సమస్యలు తలెత్తవచ్చు. మన జన్యు పదార్థానికి నేరుగా హాని కలిగిస్తుంది. ఇది కణ ఆరోగ్యంపై దీర్ఘకాలిక ప్రభావం చూపిస్తుంది. చర్మంపై దద్దుర్లు, దురద వంటివి రావడం, ఇది రోగనిరోధక వ్యవస్థ ప్రతికూల స్పందనను సూచిస్తుంది. శ్వాసకోశ సమస్యలు తీవ్రతరం కావడం, శ్వాస తీసుకోవడంలో ఇబ్బందులు తలెత్తడం వంటివి జరుగుతాయి. థైరాయిడ్ గ్రంధి పనితీరు దెబ్బతినడం, ఇది జీవక్రియను, ఇతర శరీర ప్రక్రియలను ప్రభావితం చేస్తుంది. జీర్ణక్రియ, పేగు ఆరోగ్యం సంబంధిత సమస్యలు రావచ్చు. జ్ఞాపకశక్తితో పాటు ఇతర అభిజ్ఞా కార్యకలాపాలు బలహీనపడటం. ముఖ్యంగా పెరుగుతున్న పిల్లల్లో చురుకుదనం పెరగడం, ఏకాగ్రత లోపించడం వంటి సైడ్ ఎఫెక్ట్స్ కూడా ఉంటాయి. యోగా గురు బాబా రామ్‌దేవ్ ఆహారంలో కృత్రిమ పదార్థాల వాడకానికి వ్యతిరేకంగా నిరంతరం తన వాణిని వినిపిస్తున్నారు. ఆరోగ్యం ఖర్చుతో రుచి ఎప్పుడూ రాకూడదని ఆయన నొక్కి చెబుతారు. ఆయన పరిష్కారం చాలా సులభం విషపూరిత ఆహారాలను దూరం చేయండి, యోగా జీవనశైలిని స్వీకరించండి, శరీరాన్ని సహజంగా నయం చేసుకోండి. కృత్రిమ రంగులు, రసాయనాలు కలిసిన ఆహారాలు నెమ్మదిగా శరీరంలో పేరుకుపోయే విషాలు. సహజ ప్రత్యామ్నాయాలను ఎంచుకోవడం, యోగా జీవనశైలిని అలవర్చుకోవడం, మీ నాలుక చెప్పింది కాకుండా, మీ శరీరానికి నిజంగా ఏమి కావాలో వినడం ఇవి జీవితాంతం ఆరోగ్యంగా ఉండటానికి తొలి అడుగులు. బాబా రామ్‌దేవ్ చెప్పినట్లు, "ప్రతిరోజు యోగా చేయండి, తెలివిగా తినండి %–% ఇదే అసలైన మందు." ఈ మార్పులను ఈరోజే ప్రారంభించండి. మీ శరీరం రేపు మీకు కృతజ్ఞతలు చెబుతుంది.

# సపోటా ఇలా తింటే నమ్మలేని ఆరోగ్య ప్రయోజనాలు.. శరీరంలో అద్భుతాలు చూస్తారు..!



ఇందులో యాంటీ ఇన్ఫ్లమేటరీ గుణాలు ఉంటాయి. సపోటా స్ట్రైన్‌ను కూడా సమర్థవంతంగా పనిచేస్తుంది. పోటాలో వుండే యాంటీఆక్సిడెంట్లు, టానిన్లు వాపు– నొప్పిని తగ్గించడంలో సహాయపడతాయి. సపోటాలో ఉండే విటమిన్ ఎ, బి, ఇ చర్మ ఛాయను మెరుగుపరుస్తాయి. సపోటా నేరుగా తినవచ్చు లేదా జ్యూస్ కూడా తీసుకోవచ్చు. సపోటా ఇమ్యూనిటీ వ్యవస్థను బలపరుస్తుంది. కంటి ఆరోగ్యానికి కూడా తోడ్పడుతుంది. సపోటా పండ్లలోని విటమిన్ ఎ, సి కంటికి మేలు చేస్తాయి. మంచి దృష్టిని రక్షిస్తుంది. రోగనిరోధక శక్తిని పెంచుతుంది. శరీరంలోని విష వ్యర్థాలను తొలగించి గుండెను రక్షించడంలో ఇది మేలు చేస్తుంది. శక్తిని ఇస్తుంది. రక్తపోటును కూడా అదుపులో ఉంచుతుంది. జీర్ణ ఆరోగ్యానికి కూడా తోడ్పడుతుంది. ఇది కడుపు సంబంధిత సమస్యలకు తక్షణ ఉపశమనం కలిగిస్తుంది. సపోటాలో ఫైబర్, విటమిన్ బితో పాటు యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. ఇవి క్యాన్సర్ వంటి వ్యాధులను నివారిస్తాయి. సపోటాలలో సుక్రోజ్ ఎక్కువగా ఉంటుంది. ఇది తక్షణ శక్తిని ఇస్తుంది. పని చేసి అలసిపోయిన వారు ఈ పండ్లను తింటే ఫుల్ ఎనర్జీ వస్తుంది. సపోటా రెగ్యులర్‌గా తినడం వల్ల చర్మం కూడా ఆరోగ్యంగా ఉంటుంది. ఇందులో యాంటీ ఇన్ఫ్లమేటరీ గుణాలు ఉంటాయి. సపోటా స్ట్రైన్‌ను కూడా సమర్థవంతంగా పనిచేస్తుంది. పోటాలో వుండే యాంటీఆక్సిడెంట్లు, టానిన్లు వాపు–నొప్పిని తగ్గించడంలో సహాయపడతాయి. సపోటాలో ఉండే విటమిన్ ఎ, బి, ఇ చర్మ ఛాయను మెరుగుపరుస్తాయి. సపోటా నేరుగా తినవచ్చు లేదా జ్యూస్ కూడా తీసుకోవచ్చు. ఎముకలకు మేలు చేసే కాల్షియం, ఫాస్పరస్, ఐరన్ వంటి పోషకాలు సపోటాలో ఉన్నాయి. ఇవి ఎముకలను బలోపేతం చేస్తాయి. రోజూ సపోటా తింటే వృద్ధాప్యంలో ఎక్కువ మందులు వాడాల్సిన అవసరం ఉండదని నిపుణులు చెబుతున్నారు.. సపోటాలలోని ఫోలేట్, క్యాల్షియం, మెగ్నీషియం, పొటాషియం, జింక్, కాపర్, ఫాస్పరస్, సెలీనియం ఎముకలను దృఢపరుస్తుంది. గర్భిణీ స్త్రీలు ఉదయాన్నే సపోటా తింటే చాలా మంచిదని నిపుణులు చెబుతున్నారు.

## యువతి మిస్సింగ్ కేసు నమోదు

కరీంనగర్/జమ్మికుంట/సెప్టెంబర్ 2/అక్షరం న్యూస్:

జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని మారుతి నగర్ కు చెందిన ఓర్సు నరసింహులు తన కూతురు స్రవంతి సోమవారం నుండి కనబడడం లేదని స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పట్టణ సీఐ ఎస్ రామకృష్ణ గౌడ్ తెలిపారు.

## జనసేన అధినేత పవన్ కళ్యాణ్ జన్మదిన సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించిన మహేష్ గౌడ్

కరీంనగర్/హుజురాబాద్/సెప్టెంబర్ 2/అక్షరం న్యూస్:



జనసేన అధినేత, ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం కొణిదెల పవన్ కళ్యాణ్ జన్మదినం సందర్భంగా ఉమ్మడి కరీంనగర్ జిల్లా నాయకులు హుజురాబాద్ నియోజకవర్గం నాయకులు పల్లె మహేష్ గౌడ్ ఆధ్వర్యంలో పెద్ద పాపయ్య పల్లె గ్రామ హనుమాన్ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజలు అనంతరం మహేష్ గౌడ్ మాట్లాడుతూ అడుగడుగునా సామాన్యుడి పక్షం.. అణువణువునా సామాజిక స్పృహ.. మాటల్లో పదును.. చేతల్లో చేవ.. జన సైన్యానికి ధైర్యం.. మాటకి కట్టుబడే తత్వం.. రాజకీయాల్లో విలువలకు పట్టం.. స్పందించే హృదయం.. అన్నీ కలిస్తే పవనిజం అని నమ్మే అభిమానుల, కార్యకర్తల, ప్రజల దీవెనలతో మీరు నిండు నూరేళ్లు బాగుండాలి అని కోరారు..ఈ కార్యక్రమం లో నాయకులు అనిల్, అజయ్ ,శ్రీను తదితరులు పాల్గొన్నారు..

## హాస్టల్ లను ఆకస్మిక తనిఖీ చేసిన మున్సిపల్ కమిషనర్



కరీంనగర్/జమ్మికుంట/సెప్టెంబర్ 02/అక్షరం న్యూస్:

జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని పలు హాస్టల్ లను జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఆదేశాల మేరకు మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కలెక్టర్ ఆదేశాల మేరకు బీసీ, ఎస్సీ హాస్టల్ బాలికలు, డిగ్రీ, పీజీ హాస్టల్ లను ఆకస్మికంగా తనిఖీ చేసినట్లు ఆయన తెలిపారు. హాస్టల్ లో నిర్వహించే భోజన సదుపాయాలు, వండే ప్రదేశాలను, విద్యార్థుల ఆరోగ్య పరిస్థితులను తెలుసుకున్నట్లు ఆయన తెలిపారు. ఆయన వెంట మున్సిపల్ మేనేజర్ జి రాజిరెడ్డి తో పాటు పలువురు అధికారులు పాల్గొన్నారు.

## వినాయక నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించిన మున్సిపల్ కమిషనర్ మహ్మద్ అయాజ్



కరీంనగర్/జమ్మికుంట/సెప్టెంబర్ 02/అక్షరం న్యూస్:

జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలో కొద్ది రోజుల్లో నిర్వహించనున్న వినాయక నిమజ్జన ఏర్పాట్లను మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిమజ్జనానికి అవసరమగు జేసీబీలు, క్రేన్లు, బ్లేడ్ ట్రాక్టర్ లు అవసరమగు చోట ఏర్పాట్లు చేయాలని మున్సిపల్ సిబ్బంది పలువురు అధికారులకు సూచనలు చేశారు. ప్రజలు ప్రశాంతమైన వాతావరణంలో ఎలాంటి అడ్డంకులు లేకుండా నిమజ్జనం నిర్వహించుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ జి రాజిరెడ్డి, ఏఈ వికాస్, శానిటరీ ఇన్స్పెక్టర్ మహేష్, సదానందం, ఈఈ శ్రీకాంత్ లతో పాటు పలువురు పాల్గొన్నారు.

## గడ్డం వంశీకృష్ణ అభివృద్ధి పథంలో ముందడుగు, అసత్య ప్రచారం మానుకోవాలి

**- సీనియర్ నాయకులు అల్లం సతీష్**



ఓదెల/ పెద్దపల్లి సెప్టెంబర్ 02(అక్షరం న్యూస్) పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ పై అసత్య ఆరోపణలు మానుకోవాలని సీనియర్ కాంగ్రెస్ నాయకుడు అల్లం సతీష్ మండిపడ్డారు ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీకృష్ణ పై కొంతమంది చేస్తున్న అసత్య ఆరోపణలు నిరాధారమైనవని స్పష్టమవుతోంది. ప్రజలకు నిబద్ధతతో సేవలు అందించేందుకు, అభివృద్ధి దిశగా కృషి చేయడంలో ఎల్లప్పుడూ ముందుంటూ, పార్లమెంట్ లో తన మొదటి ప్రసంగంలోనే ఓదెల మండలాన్ని ప్రస్తావించడం ద్వారా ప్రాంతీయ సమస్యలను జాతీయ స్థాయిలో వినిపించిన తొలి నేతగా నిలిచారు. కాజీపేట%–%బల్లార్షా రైలును ప్రారంభించడంలో ఆయన కృషి అమూల్యం. అలాగే కరీంనగర్%–%తిరుపతి రైలు నిలిపే అవకాశం కోసం నిరంతరం రైల్వే శాఖను ఒత్తిడి చేస్తూ ప్రయత్నాలు చేస్తున్నారు.ముఖ్యంగా రైతు సోదరుల కోసం యూరియా కొరత సమస్య తలెత్తిన ప్రతిసారీ ఢిల్లీలో ధర్నాలు నిర్వహించి, కేంద్ర మంత్రులతో చర్చలు జరిపి, అవసరమైన ఎరువులు సమకూర్చే పనిలో అగ్రగామిగా ఉన్నారు. ఇది నిజమైన ప్రజాప్రతినిధి బాధ్యతను చాటుతుంది. గత పదేళ్లుగా పనిచేసిన మాజీ ఎంపీలు ప్రాంతానికి ఏం చేశారు? మండలానికి ఎన్నిసార్లు వచ్చారు? అనే ప్రశ్నలు ఈరోజు ప్రజల ముందున్నాయి. కానీ గడ్డం వంశీకృష్ణ మాత్రం ప్రతి సమస్యపై స్పందిస్తూ, అభివృద్ధి కోసం ఎప్పుడూ కృషి చేస్తున్నారు.ప్రజల ఆశలు నెరవేర్చడమే తన ధ్యేయమని నమ్మే వంశీకృష్ణ , పార్లమెంట్ లో ఎప్పుడూ ప్రజల గొంతుకగా మారుతున్నారు. ఓదెల, సుల్తానాబాద్ సహా పెద్దపల్లి పార్లమెంట్ పరిధిలోని ప్రతి ప్రాంత అభివృద్ధి కోసం శ్రమిస్తున్నారు. ప్రాంతీయ సమస్యలపై నిరంతరం నడత చూపుతూ, ఎల్లప్పుడూ అందరికీ అందుబాటులో ఉంటూ, ప్రజల అభివృద్ధి, నా కర్తవ్యం అనే నినాదంతో ముందుకు సాగుతున్నారని ఎంపి వర్గీయులు అల్లం సతీష్, హరిపురం ఎంపిటిసి మాటూరి రవి పేర్కొన్నారు.

## మహిళలు ఆర్థికంగా ఎదగడమే లక్ష్యం..

**మున్సిపల్ కమిషనర్ మహ్మద్ అయాజ్**



కరీంనగర్/జమ్మికుంట/సెప్టెంబర్ 02/అక్షర న్యూస్:

మహిళలు ఆర్థికంగా అభివృద్దే చెందాలని, రాష్ట్ర ప్రభుత్వం కోటి మహిళలను కోటీశ్వరులను చేయాలనే సుద్దుదేశంతో మహిళలు ఆర్థిక లావాదేవీలను పెంచుకుంటూ, వారి కుటుంబ ఆర్థిక పరిస్థితిని పెంచడానికి మహిళా సంఘాలు ముందుండి నడుస్తున్నాయని కమిషనర్ మహమ్మద్ అయాజ్ అన్నారు. మంగళవారం జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని మెప్మా పట్టణ సమాఖ్య మహాసభ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్, ఏడిఎంసి మల్లీశ్వరి, పట్టణ సమాఖ్య అధ్యక్షురాలు రాణి లు హాజరయ్యారు. ఈ సందర్భంగా కమిషనర్ మహమ్మద్ అయాజ్ మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాలలో ముందుకు సాగుతున్నారని, పట్టణ జనాభాలో మహిళలు మహిళ సంఘాలలో ఉన్నారని, వారు సొంత కాళ్లపై నిలవడానికి, వారు ఆర్థికంగా ఎదగడానికి సొంతంగా తీసుకున్న లోన్ లతో కొత్త వ్యాపారం చేసి, ఆర్థికంగా ఎదుగుతున్నారని, మహిళలు తయారు చేస్తున్న వస్తువులకు ఎలాంటి పబ్లిసిటీ లేకపోవడం వల్ల వెనుకబడుతున్నారని, ఇప్పుడు ఏర్పాటు చేసిన ఫుడ్ స్టాల్ లో మహిళలు తయారు చేసిన వస్తువులు, వారు వాడే వస్తువులను స్వయంగా అడిగి తెలుసుకున్నామని ఆయన తెలిపారు. మహిళ సంఘ సభ్యురాలుగా ఉన్న ప్రతి ఒక్కరు దానిని పబ్లిష్ చేయాలని అయన తెలిపారు. మహిళ సంఘ సభ్యురాలు తీసుకున్న లోన్ ను సద్వినియోగం చేసుకొని, కొత్త వ్యాపారాన్ని ప్రారంభించి, ఆర్థికంగా ఎదగాలని ఆయన ఆకాంక్షించారు. అంతకు ముందు 2024–25 ఆర్థిక లావాదేవీలను చదివి వినిపించారు. ముందుగా జీవితాన గెలుపొందిన ప్రార్థన గీతం ఆలపించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ జి రాజి రెడ్డి, పట్టణ సమాఖ్య కార్యదర్శి మౌనిక, కోశాధికారి గీతా, సి.ఎల్.అర్పిలు జ్యోతి, మంజుల, అర్పిలు, ఓబీలు, సంఘ సభ్యులు పలువురు పాల్గొన్నారు.



## దుగ్యాల ప్రదీప్ పుట్టినరోజు వేడుకలు



ఓదెల/ పెద్దపల్లి సెప్టెంబర్ 02(అక్షరం న్యూస్)

భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుగ్యాల ప్రదీప్ కుమార్ పుట్టినరోజు సందర్భంగా ఓదెల మల్లికార్జున ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసిన బిజెపి నాయకులు

ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రదీప్ అన్న నిండు నూరేళ్లు అష్ట



ఐశ్వర్యాలు, మరియు ఉన్నత పదవులు పొందాలని మన స్ఫూర్తిగా కోరుకున్నరు మరియు ఓదెల మండల ప్రజల తరపున శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో కారెంగుల శ్రీనివాస్, తీర్థాల కుమార్, మండల ప్రధాన కార్యదర్శి మేరుకు సారంగం, ఉపాధ్యక్షులు పోలోజు శ్రీహరి, జీదులా రాజయ్య, కొత్తిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, బూత్ అధ్యక్షులు వంగరి చందు కొక్కుల శ్రీకాంత్, రాచర్ల అశోక్, చింతం సత్యనారాయణ, రామినేని సతీష్, తదితరులు బిజెపి నాయకులు పాల్గొన్నారు

## ఎల్ఐసి జమ్మికుంట శాఖ ఆధ్వర్యంలో క్విజ్ పోటీలు



కరీంనగర్/ జమ్మికుంట/సెప్టెంబర్ 02/అక్షరం న్యూస్:

విద్యార్థులలో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీయడానికి క్విజ్ పోటీలు చాలా ఉపకరిస్తాయని అటువంటి గొప్ప కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన ఎల్. ఐ. సి శాఖ వారికి అభినందనలు తెలియజేస్తున్నాని జమ్మికుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (బాలికలు) ఇంచార్జీ ప్రధానోపాధ్యాయులు బి. వెంకటేశ్వర్లు అన్నారు. ఎల్ఐసి ని స్థాపించి 69 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంలో జమ్మికుంట మండల ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాల విద్యార్థినీ,విద్యార్థులకు ఎల్ఐసి జమ్మికుంట శాఖ వారి ఆధ్వర్యంలో క్విజ్ పోటీల కార్యక్రమాన్ని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (బాలికలు) ఆవరణంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎల్ఐసి సీనియర్ బ్రాంచ్ మేనేజర్ హుజురాబాద్ సిహెచ్ శ్రీధర్ , జమ్మికుంట బ్రాంచ్ మేనేజర్ లేఖాగణేష్ లు పాల్గొన్నారు. జమ్మికుంట బ్రాంచ్ డి. ఓ ఈ.రాజేందర్ కార్యక్రమాన్ని నిర్వహించారు. విద్యార్థిని విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.కాకతీయ పాఠశాల విద్యార్థులు ఆఫ్సర్ ఖైనత్, అనిరుధ్ ప్రథమ స్థానాన్ని పొందగా, కొత్తపల్లి ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు శర్వాన్ సాయి, అనాసులు ద్వితీయ స్థానాన్ని, జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల (బాలురు) గణేష్, రాజు లు తృతీయ స్థానాన్ని కైవసం చేసుకున్నారు.ప్రభుత్వ, ప్రయివేటు సంస్థలు ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా విద్యార్థులలో పోటీతత్వం ఏర్పడి మరింత ప్రతిభావంతులుగా తయారు కావడానికి అవకాశం ఏర్పడుతుందని ఇలాంటి కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన ఎల్ఐసి జమ్మికుంట శాఖ డివో రాజేందర్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నామని వెంకటేశ్వర్లు తెలిపినారు.ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాల ఉపాధ్యాయులు సంతోష్ కుమార్, శ్రీనివాస్ ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.ప్రధానోపాద్యులు వెంకటేశ్వర్లు ఎల్ఐసి ఉద్యోగులను సన్మానించారు.

## మహానేతకు ఘనంగా నివాళులర్పించిన స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు



భద్రాద్రి కొత్తగూడెం /భద్రాచలం /సెప్టెంబర్ 2 /అక్షరం న్యూస్ :

ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ వైఎస్ రాజశేఖర రెడ్డి వర్ధంతి సందర్భంగా మహానేతకు ఘనంగా నివాళులర్పించిన స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావుప్రజల కోసమే బతికినవాడు.. ప్రగతి కోసమే జీవించిన నాయకుడు.. చరిత్ర మర్చిపోలేని పేరు.. జనం గుండెల్లో శాశ్వతంగా నిలచిపోయిన పేరు లివైఎస్ రాజశేఖర్ రెడ్డి . నేడు ఆ దివంగత మహానేత వైఎస్ ఆరాజశేఖర్ రెడ్డి వర్ధంతి సందర్భంగా ఘనంగా నివాళులర్పించిన స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు మరియు మండల కాంగ్రెస్ నాయకులు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, కార్యకర్తలు, మాజీ ప్రజా ప్రతినిధులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు

## యమ్ పి కాలనీ యూత్ ఆధ్వర్యంలో అన్నదానం

**ప్రారంభించిన ఎమ్మెల్యే వెంకటరావు**



భద్రాద్రి కొత్తగూడెం /భద్రాచలం /సెప్టెంబర్ 2 /అక్షరం న్యూస్ : లోని ఎంపీ కాలనీ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న శ్రీ మహాగణపతి నవరాత్రి మహెూత్సవంలో భాగంగా స్వామివారి మండపం వద్ద ఈరోజు అనగా సెప్టెంబర్ 2 మంగళవారం నాడు అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని స్థానిక శాసనసభ సభ్యులు డాక్టర్ తెల్ల వెంకటరావు ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రారంభించడం జరిగింది. 2011 సంవత్సరం నుండి ఎంపీ కాలనీ యూత్ సభ్యులు విఘ్నేశ్వర స్వామి వారి నవరాత్రి మహెూత్సవములను నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో విశిష్ట అతిథులుగా భద్రాచలం మండల రెవెన్యూ అధికారి ధనియాల వెంకటేశ్వరరావు, పరిమి శ్రీనివాసరావు (కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు), నక్కాప్రసాద్ (నందిని రెసిడెన్సి), మరియు తమ్మళ్ళ వెంకటేశ్వరరావు కాంగ్రెస్ పార్టీ నాయకులుమరియు యమ్ పి కాలనీ యూత్ సభ్యులు పాల్గొన్నారు.

## పవన్ బర్త్‌డే మ్యాషప్ వీడియో అదుర్స్

అభిమానులతో పాటు భక్తులను కూడా సొంతం చేసుకున్న ఏకైక హీరో పవన్ కళ్యాణ్. ఈ మాట ఇప్పటికే ఎంతోమంది సెలబ్రిటీలు పలు సందర్భాల్లో చెప్పారు. పవర్ స్టార్ పుట్టినరోజు కావడంతో సోషల్ మీడియా కళకళలాడుతోంది. ఈ సందర్భంగా ఆయనకు సంబంధించిన స్పెషల్ మ్యాష్అప్ వీడియో ఆకట్టు కుంటోంది. 'ఈశ్వరా.. పవనేశ్వరా..' అంటూ ప్రారంభమైన ఈ వీడియోలో ఆయన సినీ జీవితంతో పాటు– రాజకీయ రంగంలోని ఒడుదొడుకులను కూడా చూపారు. పవన్ ఎమోషనల్ డైలాగులు.. ఆయన స్పీచ్‌లు అభిమానులకు గూస్‌బంప్స్ తెప్పిస్తున్నాయి.

# రోజుకు 2.10 లక్షల టన్నుల బొగ్గు రవాణా జరిగేందుకు చర్యలు..

**సింగరేణి సి అండ్ఎండి ఎన్.బలరామ్**



బెల్లంపల్లి, సెప్టెంబర్ 02( అక్షరం న్యూస్)

బొగ్గు రంగంలో పోటీని ఎదుర్కోవడానికి వీలుగా ప్రతీ ఒక్క ఉద్యోగి తమ వంతు బాధ్యతగా బొగ్గు నాణ్యత పెంపుదలకు, ఉత్పత్తి వ్యయాన్ని తగ్గించడానికి కృషి చేయాలని సంస్థ ఛైర్మన్, ఎండీ ఎన్.బలరామ్ స్పష్టం చేశారు.ముఖ్యంగా అన్ని ఏరియాల్లోనూ అనవసర దుబారాను నివారించి పొదుపు పాటించేలా ఏరియాల యాజమాన్యాలు చర్యలు తీసుకోవాలన్నారు. నిర్దేశించుకున్న లక్ష్యాలను సాధించడంలో అన్ని విభాగాలు, అధికారులు పూర్తి సమన్వయంతో పనిచేయాలని, ఇందులో అలసత్వాన్ని ప్రదర్శిస్తే సహించేది లేదని హెచ్చరించారు.

మంగళవారం సింగరేణి భవన్ నుంచి అన్ని ఏరియాల జీఎంలతో నిర్వహించిన బొగ్గు ఉత్పత్తి, నూతన ప్రాజెక్టుల పురోగతిపై నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ ఏడాది కురుస్తున్న భారీ వర్షాల వల్ల ఉత్పత్తికి విఘాతం కలిగిందని, జరిగిన నష్టాన్ని పూడ్చుకుని, ప్రస్తుత లక్ష్యాలను సాధించడానికి ఇకపై రోజుకు 1.8 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి, 2.10 లక్షల బొగ్గు రవాణా సాధించాలని లక్ష్యం నిర్దేశించారు. రోజుకు 12.5 లక్షల క్యూబిక్ మీటర్ల ఓవర్ బర్డెన్ తొలగించాలన్నారు. వర్షాకాలం ఓపెన్ కాస్టు గనుల ఉత్పత్తిపై ప్రభావం చూపుతున్న నేపథ్యంలో భూగర్భ గనుల్లో ఉత్పత్తిని పెంచేందుకు అన్ని చర్యలు తీసుకోవాలన్నారు. యంత్రాల వినియోగాన్ని పెంచాలని, ప్రతీ ఒక్క ఉద్యోగికి కేటాయించిన 8 గంటల షిఫ్ట్ సమయాన్ని కంపెనీ ఉత్పాదకతకు వినియోగించేలా చూడాలన్నారు. కొత్త ప్రాజెక్టుల పనులు వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. సింగరేణి ఆస్తుల పరిరక్షణ విషయంలోనూ ఎస్టేట్స్ విభాగం అధునాతన సాంకేతికతను వినియోగించుకోవాలని, రికార్డులను ఆన్లైన్ చేయాలన్నారు.

ఈ ఏడాది ప్రారంభించనున్న కొత్త ప్రాజెక్టులకు సంబంధించిన అన్ని అనుమతులు వెంటనే సాధించాలన్నారు. కొత్తగూడెంలో వీకే కోల్ మైన్, ఇల్లందులో జేకే ఓసి గనులను త్వరితగతిన ప్రారంభించేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

ఈ ఏడాది ప్రారంభించదలచుకున్న మూడు గనుల వల్ల 10 మిలియన్ టన్నుల ఉత్పత్తి సామర్థ్యం పెరుగుతుందని, అలాగే వచ్చే ఏడాది ప్రారంభించాలనుకుంటున్న గనుల వల్ల మరో 10 మిలియన్ టన్నుల ఉత్పత్తిని పెంచుకోవడానికి అవకాశం ఉంటుందన్నారు. ఈ అంశాలను దృష్టిలో ఉంచుకుని వీటి అనుమతుల పురోగతిపై రోజు వారీగా సమీక్ష నిర్వహించాలని సూచించారు. ఈ సమావేశంలో సంస్థ డైరెక్టర్లు ఎల్.విసూర్యనారాయణ, కె.వెంకటేశ్వర్లు, గౌతమ్ పొట్రు, ఎం.తిరుమలరావు, ఈడీ కోల్ మూవ్మెంట్ బి.వెంకన్న, జీఎం(కోఆర్డినేషన్, మార్కెటింగ్) టి.శ్రీనివాస్, జీఎం(సీపీపీ) ఎ.మనోహర్ కార్పోరేట్ జీఎంలు, అన్ని ఏరియాల జీఎంలు పాల్గొన్నారు

# క్రీడల వలన మానసిక శారీరిక ఆరోగ్యంతో పాటు సామాజిక నైపుణ్యాలు పెరుగుతాయి.

**మండల విద్యాశాఖ అధికారి -టి. రమ**



భద్రాద్రికొత్తగూడెం /భద్రాచలం /సెప్టెంబర్ 2 /అక్షరం న్యూస్ : మండలంలో మండల స్థాయి క్రీడోత్సవాలను స్థానిక జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల, భద్రాచలం నందు ఘనంగా ప్రారంభించినారు. కార్యక్రమం ప్రారంభ సమావేశంలో ముఖ్యఅతిథిగా విచ్చేసిన మండల విద్యాశాఖ అధికారి టి. రమ కార్యక్రమ ప్రారంభోపన్యాసము చేస్తూ విద్యార్థులకు క్రీడలు శారీరకంగా మానసికంగా ఆరోగ్యంగా ఉండడానికి సహాయపడతాయని, క్రమశిక్షణ జట్టు కృషి వంటి నైపుణ్యాలు నేర్పుతాయని ఒత్తిడి తగ్గిస్తాయని తెలియజేశారు. నేడు రేపు జరిగే మండల స్థాయి క్రీడల్లో నేడు బాలికలు రేపు బాలురు పాల్గొంటారని కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి సహకరించినటువంటి బాలికోన్నత పాఠశాల ఉపాధ్యాయ బృందానికి మరియు మండల స్థాయి వ్యాయామ ఉపాధ్యాయులను అభినందించారు. మండల స్థాయి క్రీడల్లో 13 పాఠశాలల నుండి విద్యార్థులు రావడం చాలా సంతోషంగా ఉందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పద్మజ, ఎస్ యన్ యమ్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కొర్రాజుల గుట్ట పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరావు, జగదీష్ కాలనీ పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజా శ్రీనివాస్, భద్రాచలం ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ సెక్రటరీ శ్రీధర్ రెడ్డి, శ్రీ విద్యా అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ శ్రీమతి హన్సి, పాఠశాల ఉపాధ్యాయులు, మండలం నుంచి వచ్చిన ఇతర పాఠశాల ఉపాధ్యాయులు, వ్యాయామ ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.



# సీఎం దిష్టిబొమ్మ దహనంకి యత్నం అడ్డుకున్న పోలీసులు

ఓదెల/ పెద్దపల్లి సెప్టెంబర్ 02(అక్షరం న్యూస్)

గుంపుల గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ మండల శాఖ అధ్యక్షులు ఐరెడ్డి వెంకటరెడ్డి ఆధ్వర్యంలో సీఎం దిష్టిబొమ్మ దహనానికి ప్రయత్నించగా విషయం తెలుసుకున్న ఎస్సై దీకొండ రమేష్ పోలీసులు అడ్డుకొని నివారించారు దానికి నిరసనగా రోడ్డుపై బైఠాయించి రాస్తారోకో నిర్వహించి ప్రభుత్వానికి ముఖ్యమంత్రికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూతెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టుపై అబద్ధపు అసత్య ప్రచారాలు చేస్తూ కమిషన్ల పేరుతో ఇబ్బందులకు గురిచేస్తూ ఉండడం జరుగుతుంది.కాళేశ్వరం కేసును సిబిఐ కి అప్పగించడానికి నిరసిస్తూ ఈ రోజు దిష్టిబొమ్మ దహనానికి ప్రయత్నం చేయడం జరిగింది. అదేవిధంగా రాష్ట్రంలో నెలకొన్నటువంటి ప్రధాన సమస్య రైతాంగానికి యూరియా కొరత వెంటనే తీర్చాలని కేవలం రాష్ట్రంలో రైతులకు యూరియా అందించే పరిస్థితి లేక రైతులను దృష్టి మళ్లించడం కోసం కాళేశ్వరం పై దుశ్రప్రచారం మొదలుపెట్టాడని చేతగాని ప్రభుత్వానికి ఆరోపణలు చేయడం తప్ప నిజాన్ని నిరూపించే దమ్ము లేక సిబిఐకి అప్పగించడం ఏమిటి అని కేవలం స్థానిక సంస్థల ఎన్నికలను వాయిదా వేయడం కోసమే ఇలాంటి విషయాలకు తెరలేపుతున్నారని దీన్ని రాష్ట్ర ప్రజలు



గమనిస్తున్నారని రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో తప్పకుండా కర్ర కాల్చి వాత పెడతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు ఐరెడ్డి వెంకటరెడ్డి,మాజీ జడ్పిటిసి గంట రాములు యాదవ్,మ్యాడగోని శ్రీకాంత్ గౌడ్,ఆళ్ల శ్రీనివాస్ రెడ్డి,ఆళ్ల రాజిరెడ్డి, మాజీ సర్పంచులు చిరంజీవి,రాజుగౌడ్,శ్రీనివాస్, ఎల్లస్వామి,కొమురయ్య మాజీ ఎంపిటిసిలు జీల తిరుపతి, గట్టు శ్రీనివాస్, కిషన్ రెడ్డి నాయకులు సురేష్ గౌడ్,రాజు, శ్రీనివాస్,కుమార్, మధుసూదరెడ్డి,పర్శరాములు,రంజిత్, గడ్డం అజయ్, వినయ్,కుమారస్వామి,జీల రాజు,రాజ్ కుమార్,కిరణ్,సంపత్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బోటనీ విభాగం ఆధ్వర్యంలో బోటనీ ఎగ్జిబిషన్



భద్రాద్రి కొత్తగూడెం /భద్రాచలం /సెప్టెంబర్ 2 /అక్షరం న్యూస్ : స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బోటనీ విభాగం ఆధ్వర్యంలో బోటనీ ఎగ్జిబిషన్ కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగిందని కళాశాల ప్రిన్సిపాల్ జాన్ మిల్టన్ అన్నారు.మంగళవారం నాడు కళాశాల లైఫ్ సైన్స్ విద్యార్థులు వివిధ మొక్కలకు సంబంధిన వివిధ ప్రాజెక్టులను ప్రదర్శించి వాటి గురించి క్లుప్తంగా వివరించారని అన్నారు. ఇట్టి కార్యక్రమానికి పట్టణం లోనీ మహాత్మా జ్యోతి రావ్ పూలే గురుకుల కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు సందర్శించి తమ సందేహాలను నివృత్తి చేసుకొని, చాలా మంచి కార్యక్రమాన్ని నిర్వహించిన అధ్యాపకులను, ప్రదర్శించిన విద్యార్థులను అభినందించారని అన్నారు. కళాశాల ప్రిన్సిపల్ విద్యార్థులోనీ సృజనాత్మకతను, ఆలోచన విధానాన్నీ మెచ్చుకొని బహుమతి ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ హావీల, అకాడమిక్ కోఆర్డినేట్ హిమజ, బోటనీ విభాగాధిపతి డా సమీర, ఊర్వశి, డా.శ్రీను, సుధాకర్,డా. కపిల భారతీ, డా. శ్రీలత, డా. రాగ సుమ, డా. వెంకటేశ్వర్లు, పావని, కనక రత్నం, కళాశాల అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ గిరిజన బీఈడీ కళాశాలలో ప్రవేశాలకు అర్హుల జాబితా విడుదల చేసిన ఐ టి డి ఎ ప్రాజెక్ట్ అధికారి బి. రాహుల్

భద్రాద్రి కొత్తగూడెం /భద్రాచలం /సెప్టెంబర్ 2 /అక్షరం న్యూస్ : గిరిజన సంక్షేమ శాఖ, భద్రాచలం నందు అత్యంత ప్రతిష్టాత్మక%శీ%గా నిర్వహిస్తున్న గిరిజన బీఈడీ కళాశాలలో 2025%-%2027(27వ బ్యాచ్) విద్యాసంవత్సరం నకు గాను మెరిట్ ప్రకారం ఎంపికైన అభ్యర్థుల జాబితను విడుదల చేయడం జరిగిందని ఐ టి డి ఎ ప్రాజెక్ట్ అధికారి బి.రాహుల్ అన్నారు. మంగళవారం నాడు తన చాంబర్లో డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని మణెమ్మ, బీఈడీ కళాశాల ప్రిన్సిపాల్ వీరు నాయక్ సమక్షంలో మెరిట్ జాబితాను విడుదల చేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ బీఈడీ కళాశాలలో శిక్షణ పొందగోరే అర్హులైన ఏజెన్సీ ప్రాంత గిరిజన అభ్యర్డులనుండి దరఖాస్తులు స్వీకరించి మెరిట్ ప్రాతిపదికన ఎంపిక చేయడం జరిగిందని, అభ్యర్థులకు ఎటువంటి ప్రవేశ పరీక్ష ఉండదని, డిగ్రీ పార్ట్ 2 లో వచ్చిన మార్కుల ఆధారంగానే ప్రవేశం కల్పించడం జరుగుతుందని అన్నారు. ఈ విద్యాసంవత్సరానికి మొత్తం 500 అప్లికేషన్లు వచ్చాయని, వారినుండి 100 మందిని ఎంపిక చేయడం జరిగిందని అన్నారు. నిబంధనల ప్రకారం కళాశాలలో పూర్తిగా తెలంగాణా రాష్ట ఏజెన్సీ గిరిజన విద్యార్థులకు మాత్రమే ప్రవేశానికి అర్హత ఉందని అన్నారు. తెలంగాణా రాష్ట్రంలో గల భద్రాచలం,ఏటూరు నాగారం, మన్ననూరు, ఉట్నూరు



ఐటిడిఎ పరిధిలో గల డిగ్రీ పూర్తి చేసిన ఏజెన్సీ గిరిజన అభ్యర్థుల నుండి దరఖాస్తులు స్వీకరించి ఎంపిక చేయడం జరిగిందని తెలిపారు. పూర్తి పారదర్శకంగా అభ్యర్థుల ఎంపిక జరిగిందని అన్నారు. ఎంపికైన అభ్యర్థుల జాబితను నోటీసు బోర్డులో ఉంచడం జరిగిందని తెలిపారు. సీటు పొందిన విద్యార్థులకు కౌన్సిలింగ్ కొరకు కాల్ లెటర్ పంపించడం జరుగుతుందని అన్నారు. సెప్టెంబర్ 10 న సెలెక్టెడ్ లిస్టులో అభ్యర్థులకు మరియు సెప్టెంబర్ 12 న వెయిటింగ్ లిస్టులో అభ్యర్థులకు కళాశాలలో కౌన్సిలింగ్ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ ఎంపిక ప్రక్రియ కళాశాల సిబ్బంది సహాయ సహకారలతో పూర్తి పారదర్శకంగా చేసామని అన్నారు ప్రభుత్వ గిరిజన బీఈడీ కళాశాల 1999%-%2000 విద్యాసంవత్సరంలో స్థాపించబడిన నాటి నుండి ఇప్పటి వరకు 26 బ్యాచ్ లు పూర్తి చేసుకోవడం జరిగిందని,ఉమ్మడి తెలుగు రాష్ట్రాలలోని అన్నీ మారుమూల ఏజెన్సీ ప్రాంత గిరిజన విద్యార్థులు ఉత్తమ శిక్షణ పూర్తి చేసుకొని 95 శాతం పైగా విద్యార్థులు ప్రభుత్వ ఉద్యోగాలలో స్థిరపడి గిరిజన సమాజానికి విద్యా సేవ చేస్తున్నారని అభిప్రాయపడ్డారు. తెలంగాణా రాష్ట్రంలోనే అత్యుత్తమ ఉపాధ్యాయ శిక్షణా కళాశాలగ ప్రభుత్వ గిరిజన బీఈడీ కళాశాలకు మంచి గుర్తింపు ఉందని, ఫలితాలలో నూటికి నూరుశాతం మార్కులు సాధించబడుతున్న కళాశాలగ యూనివర్సిటీ స్థాయిలో మంచి గుర్తింపు ఉందని తెలిపారు.

మరింత సమాచారం కోసం కళాశాల ప్రిన్సిపాల్ డా.యం.వీరనాయాక్(8978477345) సంప్రదించవచ్చునని ఆయన తెలిపారు

# సదా ఆశయ ఫౌండేషన్ ఓదెల సభ్యులకు ఘన సన్మానం

ఓదెల/ పెద్దపల్లి సెప్టెంబర్ 02(అక్షరం న్యూస్) సదా ఆశయ ఫౌండేషన్ స్ఫూర్తితో ఓదెల మండలానికి చెందిన డాక్టర్ భీష్మ చారి కొండ్ర వేణుకు డాక్టర్ కళావతి భాయ్ జాతీయ అంతత్వ నివారణ జయంతి డైరెక్టర్ శశి శ్రీ అడిషనల్ డైరెక్టర్ పబ్లిక్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ వాసన్ ఐ బ్యాంకు జూనియర్ మేనేజర్ అరవింద్ కుమార్ మరియు కార్నియా ట్రాన్స్ ప్లాంట్ సర్జన్ డాక్టర్ నయన చేతుల మీదుగా ఘనంగా శాలువతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు .ఈ సందర్భంగామంగళవారం హైదరాబాద్,బాగ్ లింగం పల్లి, సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో వాసన్ ఐ బ్యాంక్ మరియు హాస్పిటల్ ఆధ్వర్యంలో, నేత్రదానానికి సహకరించిన దాతల కుటుంబాలను, స్వచ్ఛంద సంస్థలను , కార్నియా సేకరించే సిబ్బందిని, డాక్టర్లను, కార్నియా వలన చూపు పొందిన వారిని సత్కరించారు.




ఈ కార్యక్రమంలో సదాశయ ఫౌండేషన్ జాతీయ కార్యదర్శిమేర్గుభీష్మా చారి ఓదెల మండల అధ్యక్షులు కొండ్ర వేణు మరియు క్యాతం మల్లేశం గత 10 సంవత్సరాల నుండి అవయవ శరీర నేత్ర దానాలపై మా అత్తగారైన ఆడపు సక్కుబాయి నేత్రదానంతో స్ఫూర్తి పొంది సదాశయ ఫౌండేషన్ ద్వారా చేస్తున్న కృషి వలన ఇప్పటి వరకు 250 నేత్రదానాలు చేపించి 500 మంది అంధులకు వేగులు నిపడం జరిగిందని అలాగే సదాశయ ఫౌండేషన్ చైతన్యంతో ఇప్పటి వరకు 250 మంది వరకు నేత్రదానలు చేయుటకు స్వచ్ఛందంగా ముందుకు వచ్చారనీ అలాగే సదాశయ ఫౌండేషన్ తరపున నేత్ర అవయవ శరీర దానాలపై చేస్తున్న విశేష కృషిని కొనియాడుతూ అతిథులుగా విచ్చేసిన డాక్టర్ కళావతి బాయి (జాతీయ అంధత్వ నివారణ జాయింట్ డైరెక్టర్) మరియు గౌరవ శశిశ్రీ అడీషనల్ (డైరెక్టర్ పబ్లిక్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్) ,వాసన్ ఐ బ్యాంక్ సీనియర్ మేనేజర్ అరవింద్ కుమార్ కార్నియా ట్రాన్స్ ప్లాంట్ సర్జన్స్ డాక్టర్ నయన సత్కరించి అభినందనలు తెలిపారు.

## రైతులకు తప్పని యూరియా కష్టాలు

**లోడు వచ్చిన రైతులకు మళ్లీ నిరాశే**

**ఒక్కలోడు ఎటు సరిపోద్దంటూ అన్నదాతల ఆవేదన**



కరీంనగర్, తిమ్మాపూర్ సెప్టెంబర్ 02 (అక్షరం న్యూస్) తిమ్మాపూర్ మండలం నుస్తులాపూర్ లో మంగళవారం యూరియా కోసం రైతులు రోడ్డుపై బైఠాయించి తమ నిరసనను వ్యక్తం చేశారు. సొసైటీల వద్ద లైన్లు కట్టినా అవసరమైన యూరియా ఇవ్వడంలేదని వర్షంలో తడుస్తూ నానా ఇబ్బందులకు గురవుతున్నామని కాంగ్రెస్ ఎదో ఉద్దరిస్తుందనుకుంటే యూరియా అందక పంటల నష్టాలతో ఉరివేసుకునే పరిస్థితి నెలకొందంటూ రైతులు ఆవేదన వ్యక్తం చేశారు.ప్రభుత్వం తక్షణమే తమకు అవసరమైన యూరియా అందించాలని డిమాండ్ చేస్తూ కావాలి కావాలి - యూరియా కావాలంటూ సీఎం డౌన్ డౌన్ అంటూ నినాదలు చేశారు.విషయం తెలుసుకున్న స్థానిక పోలీసులు అక్కడికి చేరుకున్న రైతులకు నచ్చజెప్పి ప్రయత్నం చేయగా ప్రభుత్వం యూరియా అందించేలా చూడాలని పోలీసులను రైతులు వేడుకున్నారు.

## కాళేశ్వరం ప్రాజెక్టుపై సీబీఐ విచారణను నిరసిస్తూ బిఆర్ఎస్ నాయకుల ధర్నా



కరీంనగర్, తిమ్మాపూర్ సెప్టెంబర్ 02 (అక్షరం న్యూస్)

మానకొండూర్ మండలకేంద్రంలో మాజీ ముఖ్యమంత్రి కేసిఆర్ పై పిసి ఘోష్ కమిటీ రిపోర్టును నిరసిస్తూ బిఆర్ఎస్ నాయకులు మంగళవారం ధర్నాను నిర్వహించారు.మాజీ జెడ్పీటీసీ తాళ్ళపల్లి శేఖర్ గౌడ్ మాట్లాడుతూ.... కెసిఆర్ పై సిబిఐ విచారణ పేరుతో తెలంగాణ ప్రజల మనోభావాలను ప్రభుత్వం దెబ్బతీసేలా కేసిఆర్ ను అప్రదిష్ట పాలు చేయాడానికే ప్రభుత్వం పిసీ ఘోష్ కమిటీ ఏర్పాటు చేసిందని ఆరోపించారు. కాళేశ్వరం ప్రాజెక్టును కూలగోడుతుందో రిపేర్ చేయిస్తుందో సమాధానం చెప్పాలని, ప్రజా సంక్షేమాన్ని పక్కనపెట్టి ప్రతిపక్షాల గొత్తునొక్కి జైలుపాలు చేసే లక్ష్యంతోనే ప్రభుత్వం ఆలోచిస్తోందంటూ మండిపడ్డారు. కాళేశ్వరం కమీషన్ పై ఉన్న శ్రద్ధ పథకాలు రాక, యూరియా అందక, వర్షాలతో ఇబ్బందులు పడుతున్న ప్రజలపై ప్రభుత్వానికి లేదని ప్రజా సమస్యలు పట్టించుకోకుండా వ్యక్తిగత సంపాదనకోసం కమీషన్ల పేరుతో ప్రజలను ఇబ్బందులకు గురి చేసే విధంగా పరిపాలన సాగిస్తోందని రాష్ట్రాన్ని సాధించిన కేసిఆర్ పై చేయిపడ్డా రేవంత్ రెడ్డిని గద్దెదింపి ప్రభుత్వ పతనమయ్యేలా తెలంగాణ అగ్నిగుండమౌతుందని మండల ప్రజల పక్షాన శేఖర్ గౌడ్ హెచ్చరించారు.కాగా విచారణను అక్టోబర్ 7వరకు వాయిదా వేస్తూ తదుపరి విచారణ దాకా తొందరపడి కమీషన్ రిపోర్ట్ ఆధారంగా చర్యలు తీసుకోవద్దంటూ ప్రభుత్వానికి హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. బిఆర్ఎస్ నియోజకవర్గ అధికార ప్రతినిధి శాతరాజు యాదగిరి, నాయకులు రామంచ గోపాల్ రెడ్డి, ఎరుకల శ్రీనివాస్ గౌడ్, పిట్టల మధు,మల్లయ్య,గడ్డి గణేష్,బోళ్ళ వేణుగోపాల్, గుర్రం కిరణ్ గౌడ్,రాయికంటి కిరణ్ వివిధ గ్రామాల బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో దర్నాలో పాల్గొన్నారు.

## రైతన్నలకుబాసటగా నిలిచిన బీఆర్ఎస్ నాయకులు



జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్)సెప్టెంబరు 02: మండల కేంద్రంలో యూరియా కొరతతో తీవ్ర ఇబ్బంది పడుతున్న రైతులకు మండల బీఆర్ఎస్ నాయకులు మంగళవారం బాసటగా నిలిచారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులకు యూరియా కష్టాలను తొలగించడానికి వారికి సరిపోను యూరియాను పంపిణీ చేయడానికి వెంటనే చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు తహసీల్దార్ ఫణికిషోర్ కు మెమోరాండం అందజేశారు. కార్యక్రమంలో స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ ఇంచార్జీ వై.కుమార్ గౌడ్, ముసిపట్ల విజయ్, దుబ్బాక హరీష్, పెండ్లి సత్తిరెడి, ఎడ్ల బాలరాజు, సం జీవ రెడ్డి, బాల్నే పరుశరాములు, మహేందర్, రోహిత్, ముసిపట్ల రాజు తదితరులు పాల్గొన్నారు.

## గంజాయి స్మగ్లింగ్ ఆధారంగా ఘాటి

బాహుబలి, అరుంధతి తర్వాత 'ఘాటి'తో మరోసారి తన పవర్ చూపేందుకు అనుష్క సిద్ధమయ్యారు. క్రిష్ జాగర్లమూడి దర్శకత్వంలో ఆమె నటించిన ఈ చిత్రం సెప్టెంబర్ 5న ప్రేక్షకుల ముందుకురానుంది. అయితే, ఈ సినిమా ట్రైలర్ విడుదలైన నాటినుంచి అనుష్క నటనను పుష్పలోని అల్లు అర్జున్ పాత్రతో పోలుస్తూ కొన్ని పోస్ట్‌లు వెలువెడుతున్నాయి.ఈ సినిమాలో అనుష్క గంజాయి స్మగ్లింగ్ చేసే ఘాటి శీలావతిగా కనిపించున్నారు. తాము చేస్తున్న పని తప్పని తెలుసుకొని ఆ నేర వృత్తి నుంచి బయటకొచ్చి.. గంజాయి ముఠాను నడిపించే వ్యవస్థపై తిరుగుబాటు-చేసే పవర్‌ఫుల్ పాత్రగా క్రిష్ దీన్ని తీర్చిదిద్దారు.

# ప్రజా సంక్షేమ పితామహుడు వైఎస్ రాజశేఖరరెడ్డి

**కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పెద్ది కుమార్**



కరీంనగర్/ఇల్లందకుంట/సెప్టెంబర్ 02/అక్షరం న్యూస్:దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి వర్ధంతి సందర్భంగా హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జ్ వొడితల ప్రణవ్ ఆదేశాల మేరకు ఇల్లందకుంట మండల పార్టీ అధ్యక్షులు పెద్ది కుమార్ గారి ఆధ్వర్యంలో డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి వర్ధంతి వేడుకలు ఘనంగానిర్వహించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి వైద్యుడిగా సేవలు ప్రారంభించి ఎంతో గొప్ప పేరు తెచ్చుకున్నారని అన్నారు. ఒక రూపాయికే వైద్యం అందించి పేద ప్రజలకు వైద్యం అందించిన గొప్ప వ్యక్తి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి. 1978 లో రాజకీయాల్లో ప్రవేశించి ఎమ్మెల్యేగా, ఎంపీగా, ముఖ్యమంత్రిగా పనిచేసి ప్రజా నాయకుడిగా గుర్తింపు పొందారు.

వైయస్సార్ "పీపుల్స్ లీడర్"గా పేరుగాంచారు. జనహక్కులకోసం అతను నియమించిన విధానం, ప్రజలకు అన్ని సమయాల్లో అందుబాటులో ఉండటం ప్రజాదరణకు పునాది వేసింది.1999%-%2004లో ఆంధ్రప్రదేశ్ లీడర్ ఆఫ్ అపోజిషన్‌గా ఎంతో చురుకైన పాత్ర పోషించి పాదయాత్ర ద్వారా కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తెచ్చారు.2004లో మొదటి సారి సీఎంగా బాధ్యత తీసుకున్నారు. ఈ సమయంలో "పాదయాత్ర" ద్వారా తెలుసుకున్న ప్రజా సమస్యలపై ఆయన దృష్టి సారించారు, ప్రజా సంక్షేమం పట్ల ఆయన నిబద్ధతతో, అకుంఠిత దీక్షతో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టారు అమలు చేసి ప్రజా బంధువు అయ్యారు, అందులో భాగంగానే, రైతుల సంక్షేమం వంటి పథకాలతో ప్రజాసేవకు ప్రాధాన్యత ఇచ్చారు.ఫ్రీ ఎలక్ట్రిసిటీ (రైతులకు మొదటే రోజు నుంచి), "రాజీవ్ ఆరోగ్యశ్రీ" మెడికల్ స్కీం, ఇందిరమ్మ హౌసింగ్, పింఛన్ల పెంపు, ఫీ రీయంబర్స్మెంట్, 108, మొదలైన పలు గొప్ప సంక్షేమ కార్యక్రమాలు అమలు చేశారని అన్నారు.డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి సీఎంగా ఉన్న సమయంలోనే మావోయిస్టులతో శాంతి చర్చలు జరిపిన శాంతి దూత కూడా ఆ మహానేతనే అని గుర్తు చేసుకున్నారు.ఎంతో గొప్పగా సంక్షేమాన్ని అందించి, నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి, పీపుల్స్ లీడర్ గా గుర్తింపు పొందిన ఆ మహా నేత వైఎస్ రాజశేఖరరెడ్డి గారి జీవితం అందరికీ ఆదర్శం, కాంగ్రెస్ పార్టీ పక్షాన ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మన్ ఇంగిలేరామారావు, మార్కెట్ డైరెక్టర్ ఉప్పుల శ్రీనివాస్ రెడ్డి, గూడపు సారంగపాణి, కనుమల్ల సంపత్, ఎక్కేటి సంజీవరెడ్డి, కనుమల్ల రామకృష్ణ, వంగ రామకృష్ణ, పెద్ది శివకుమార్, గుడిశాల పరమేశ్వర్, బొమ్మ శ్రీనివాస్, మూడెత్తుల మల్లేష్, మోతేమహేందర్, మీసా రాజయ్య, మరి వీరారెడ్డి, మేడద తిరుపతిరెడ్డి, మూరెడ్ల రమేష్, గడ్డి శ్రీనివాస్, ఆరే రమేష్ రెడ్డి, బోగం పృథ్వీరాజ్, మంకు ఐలయ్య, జక్కు కుమారస్వామి, మారేపల్లి వేణు, మారెపల్లి వంశీ, మురారి రాజు, తాడెం దిలీప్, పైడిపల్లి దేవేందర్, గాండ్ల వెంకటేశ్వర్లు, జలంధర్ రెడ్డి, భోగం చిరంజీవి, గొట్టే రాజశేఖర్, గూడపు ఓదెలు, ఉప్పుల మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా, రాస్తారోకో

- కెసిఆర్ ని బద్నామ్ చేసేందుకు కాళేశ్వరం పైన వేసిన పియు గోష్ కమిషన్ పైన భగ్గుమన్న బిఆర్ఎస్ నాయకులు.
- హుజురాబాద్ నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా, రాస్తారోకో కార్యక్రమాలు నిర్వహించారు.
- కాలేశ్వరం ప్రాజెక్టుపై కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న ఆరోపణలు పూర్తిగా కక్ష సాధింపు రాజకీయాలు అని బిఆర్ఎస్ ఆరోపించింది.
- నిరసనలో కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు.



కరీంనగర్/జమ్మికుంట/సెప్టెంబర్ 02/అక్షరం న్యూస్:

కాంగ్రెస్ ప్రభుత్వం కావాలని కుట్రపూరితంగా కేసీఆర్ మీద తప్పుడు ఆరోపణలు చేస్తోందని బిఆర్ఎస్ నాయకులు విమర్శించారు.ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందిన కాలేశ్వరం ప్రాజెక్టుపై లేనిపోని కథలు సృష్టించి, కమిషన్ల పేరుతో కేసీఆర్ ప్రతిష్టను దెబ్బతీయాలని కాంగ్రెస్ ప్రయత్నిస్తోందని అన్నారు.కాలేశ్వరం ద్వారా లక్షల ఎకరాలకు నీరందించిన ఘనత కేసీఆర్ ది అని కొనియాడారు.కాంగ్రెస్ ప్రభుత్వం వేసింది పియు ఘోష్ కమిషన్ కాదు. పీసీసీ కమిషన్ అని ఎద్దేవా చేశారు.వ్యవసాయాన్ని దండగ అన్న స్థితి నుంచి పండగగా మార్చింది కేసీఆర్ పాలన" అని బిఆర్ఎస్ నేతలు తెలిపారు.కెసీఆర్ మీద ఎన్ని ఎంక్వైరీలు పెట్టినా చివరికి న్యాయమే గెలుస్తుంది అని అన్నారు.ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు కనీసం యూరియా కూడా అందించలేని పరిస్థితి తీసుకొచ్చిందని విమర్శించారు.ఒక్క యూరియా బస్తా కోసం రైతులు రోజుల తరబడి ఎదురుచూడాల్సిన దుస్థితి నెలకొందని తెలిపారు.రైతులకు వెంటనే సరిపడా యూరియా సరఫరా చేయాలని డిమాండ్ చేశారు.అలాగే రైతు భరోసా, బోనస్, అన్ని రకాల సౌకర్యాలు కల్పించాలని కోరారు.ఈ డిమాండ్లతో ఎమ్మార్వో కార్యాలయం ఎదుట ధర్నా చేసి, వినతిపత్ర%శీ% అందజేశారు.ఈ కార్యక్రమంలో కేడీసీసీ బ్యాంకు జిల్లా వైస్ చైర్మన్ పింగిలి రమేష్, మాజీ మున్సిపల్ చైర్మన్ లు తక్కలపల్లి రాజేశ్వరరావు, పోడేటి రామస్వామి, పిఎసిఎస్ చైర్మన్, పొనగంటి సంపత్, మాజీ ఎంపీపీ మాజీ జడ్పీటీసీ లు మాజీ సర్పంచ్ లు బిఆర్ఎస్ సీనియర్ నాయకులు భోగం వెంకటేష్, పార్లపల్లి రమేష్, పొనగంటి శ్రీధర్, మోలుగురి మొగిలి, తదితరులు పాల్గొన్నారు.



## భక్తితో హిందూ ధర్మం ప్రోత్సహించడమే నా ధ్యేయం

**బిజెపి నాయకులు పొనగంటి రవికుమార్ (పి జే ఆర్)**



కరీంనగర్/జమ్మికుంట/సెప్టెంబర్ 02 /అక్షరం న్యూస్:

మను ధర్మంలో ఎలాంటి కార్యక్రమాలు అయినా అన్నప్రసాదానికి సిద్ధమని హిందూ ఉత్సవ సమితి సభ్యులు బిజెపి నాయకులు పొనగంటి రవికుమార్(పిజెఆర్) ఒక ప్రకటనలో అన్నారు. మంగళవారం రోజు అయ్యప్ప స్వామి భక్తులు మాల ధారణ స్వాములకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. మోత్కులగూడం 9వ వార్డు యువ మిత్ర విశ్వేశ్వర స్వామి వినాయక మండపం దగ్గర అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప దేవస్థానం కమిటీ సభ్యులు, విశ్వేశ్వర భజన మండలి సభ్యులు పొన్నగంటి రవికుమార్ ని ఘనంగా సన్మానించారు.

# ప్రమాదవశాత్తు రైలు నుండి జారిపడి వ్యక్తి మృతి



కరీంనగర్/జమ్మికుంట/సెప్టెంబర్ 2/అక్షరం న్యూస్:
జమ్మికుంట మండలం బిజిగిరి షరీఫ్ రైల్వే స్టేషన్ ఫ్లైఓవర్ దగ్గరలో ప్రమాదవశాత్తు రైలు నుండి జారిపడి నరేష్ అనే వ్యక్తి మృతి చెందినట్లు రైల్వే పోలీస్ హెడ్ కానిస్టేబుల్ తిరుపతి తెలిపారు. వివరాల్లోకి వెళ్తే పెద్దపెల్లి జిల్లా పాలకుర్తి మండలం కుక్కల గూడూరు గ్రామానికి చెందిన సంగెం నరేష్ బిజిగిరి షరీఫ్ దర్గా సందర్శన కోసం వచ్చి తిరిగి వెళ్తున్న సమయంలో రైలు బండిలో ప్రయాణిస్తూ ప్రమాదవశాత్తు జారిపడి మృతి చెందినట్లు రైల్వే హెడ్ కానిస్టేబుల్ తిరుపతి తెలిపారు. మృతుడు నరేష్ దగ్గర లభించిన సెల్ ఫోన్ ఆధారంగా కుటుంబ సభ్యులకు సమాచారాన్ని అందించి జమ్మికుంట ప్రభుత్వాసుపత్రిలో నరేష్ డెడ్ బాడీని భద్ర పరిచినట్లు హెడ్ కానిస్టేబుల్ తిరుపతి తెలిపారు.

# కొనసాగుతున్న గణేష్ నవరాత్రోత్సవాలు, అన్న ప్రసాద వితరణ





జనగామ జిల్లా/ రఘునాధపల్లి/( అక్షరం న్యూస్ )సెప్టెంబరు 02: గణపతి నవరాత్రోత్సవాలతో అందరిలో మతసామరస్యం వెల్లువిరిసి స్నేహభావం పెరుగుతుందని మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కోళ్ల రవిగౌడ్ అన్నారు. బ్యాంకు స్ట్రీట్ వినాయక మండపంలో ఆయన మంగళవారం ప్రత్యేక పూజలు చేశారు. కుర్మవాడలో మహాన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ యాద రాములు, కందుల సురేందర్. తాళ్లపల్లి ప్రభాకర్, కందుల రంజిత్, మహేందర్, సాయిరాజ్, ప్రదీప్, మాళ్ల యాకయ్య రాజారేణుక, విజయ, అనిత, కర్మికొండ పద్మ, తదితరులు పాల్గొన్నారు.

# కృష్ణానగర్ లో ఘనంగా నవరాత్రి వేడుకలు



జ్యోతి నగర్ ఎన్టిపిసి సెప్టెంబర్ 2 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్
కృష్ణానగర్ బృందావన కాలనీలో మంగళవారం సాయంత్రం ఘనంగా గణపతి నవరాత్రి ఉత్సవాలు, గణపతి నవరాత్రి వద్ద ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న ఆలయ పండితులు గడియారం రమేష్ పూజా కార్యక్రమంలో పాల్గొన్న సంతోష్ కుమార్ దంపతులు బేకరీ రమేష్ దంపతులు కార్యక్రమంలో కమిటీ నిర్వాహకులు ఎంఆర్సి గౌడ్ అక్కపాక రవి పురుషోత్తం రావు మల్లేశం గోపాల్ రెడ్డి హరి కుమార్ తదితరులు పాల్గొన్నారు

# హుక్కా తాగే వాళ్లకే ధోనీ జట్టులో చోటు

### ఇర్ఫాన్ పఠాన్ సంచలన వ్యాఖ్యలు

మిండియా మాజీ ఆల్‌రౌండర్ ఇర్ఫాన్ పఠాన్, మాజీ కెప్టెన్ మహేంద్ర సింగ్ ధోనీపై ఎప్పుడో చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు సోషల్ మీడియాలో మళ్ళీ వైరల్ అవుతున్నాయి. తన కెరీర్ పతనం వెనుక ధోనీ హస్తం ఉందని పఠాన్ చేసిన వ్యాఖ్యలు క్రికెట్ అభిమానుల మధ్య చర్చకు దారితీస్తున్నాయి. పఠాన్ ధోనీ పేరును నేరుగా ప్రస్తావించనప్పటికీ, ఆయన వ్యాఖ్యలు ధోనీని ఉద్దేశించే అన్నాడని స్పష్టంగా తెలుస్తోంది. 2009లో శ్రీలంకతో జరిగిన సిరీస్‌లో ఇర్ఫాన్ పఠాన్, తన సోదరుడు యూసుఫ్ పఠాన్‌తో కలిసి జట్టుకు ఒక విజయాన్ని అందించారు. ఆ మ్యాచ్‌లో 28 బంతుల్లో 60 పరుగులు చేయాల్సిన పరిస్థితుల్లో అద్భుతమైన ప్రదర్శన చేసి జట్టును గెలిపించారు. అలాంటి కీలక మ్యాచ్ విన్నింగ్ ప్రదర్శన తర్వాత కూడా పఠాన్‌ను జట్టు నుంచి తొలగించారు. ఈ విషయంపై ఆయన అప్పటి కోచ్ గ్యారీ కిర్‌స్టెన్‌ను అడిగారు. కిర్‌స్టెన్ రెండు కారణాలు చెప్పారని పఠాన్ వెల్లడించాడు.కొన్ని విషయాలు నా చేతుల్లో లేవు" అని కిర్‌స్టెన్ చెప్పారని, తుది జట్టు ఎంపిక కెప్టెన్ చేతుల్లో ఉంటుందని పఠాన్ అన్నాడు. ఆ సమయంలో కెప్టెన్‌గా ధోనీ ఉన్నారని, కాబట్టి నిర్ణయం ధోనీదే అని పరోక్షంగా పేర్కొన్నాడు.జట్టుకు ఏడవ స్థానంలో బ్యాటింగ్ ఆల్‌రౌండర్ అవసరమని జట్టు భావిస్తోందని కిర్‌స్టెన్ చెప్పారని పఠాన్ తెలిపాడు. తన సోదరుడు యూసుఫ్ పఠాన్ బ్యాటింగ్ ఆల్‌రౌండర్ కాగా, తాను బౌలింగ్ ఆల్‌రౌండర్‌నని, అందుకే జట్టులో ఇద్దరిలో ఒకరికే అవకాశం ఉందని పఠాన్ వివరించారు. ఈ వ్యాఖ్యలతో పాటు, ఇర్ఫాన్ పఠాన్ ఒక కీలకమైన వాక్యాన్ని జోడించారు. "ఎవరి గదిలోనో హుక్కా ఏర్పాటు చేయడం, దాని గురించి మాట్లాడటం నాకు అలవాటు లేదు. ఈ విషయం అందరికీ తెలుసు." అని అన్నారు. ఈ వ్యాఖ్యలు ధోనీని లక్ష్యంగా చేసుకుని చేసినట్లుగా భావిస్తున్నారు. ఎందుకంటే, గతంలో ధోనీ హుక్కా తాగుతున్న వీడియోలు వైరల్ అయిన సందర్భాలు ఉన్నాయి. అలాగే, ఆస్ట్రేలియా మాజీ క్రికెటర్ జార్జ్ బెయిలీ కూడా ఒక ఇంటర్వ్యూలో ధోనీ సహచర ఆటగాళ్లతో అప్పుడప్పుడు హుక్కా తాగుతారని తెలిపారు. ఈ నేపథ్యంలో, హుక్కా తాగే ఆటగాళ్లకే ధోనీ జట్టులో ప్రాధాన్యత ఇచ్చేవారనే ప్రచారం కూడా సోషల్ మీడియాలో ఊపందుకుంది. ఈ వ్యాఖ్యల వల్ల ఇర్ఫాన్ పఠాన్ కెరీర్ అద్భుతంగా ఉన్న సమయంలోనే ముగిసిపోయిందని, మంచి ప్రదర్శన చేసినా జట్టులో చోటు దక్కలేదని అభిమానులు అంటున్నారు.

# భారత రాజ్యాంగాన్ని రక్షించుకోవాలి





### ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్న మోడీ సర్కార్.

### సిపిఎం జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవ రెడ్డి

కరీంనగర్/జమ్మికుంట/సెప్టెంబర్ 2/అక్షరం న్యూస్:
దేశంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత భారత రాజ్యాంగాన్ని ధ్వంసం చేస్తూ, రాజ్యాంగబద్ధ సంస్థలను నిర్వీర్యం చేస్తూ, ఈ దేశాన్ని నియంతృత్వం వైపు మోడీ సర్కార్ తీసుకెళ్తుందని, భారత రాజ్యాంగాన్ని రక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి పౌరునిపై ఉందని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవరెడ్డి అన్నారు.

మంగళవారం రోజున స్థానిక ఒక ప్రైవేట్ డిగ్రీ కళాశాలలో %జూ% వడ్లూరి కిషోర్ అధ్యక్షతన సిపిఎం అఖిలభారత మాజీ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ సీతారాం ఏచూరి జయంతి సందర్భంగా "భారత రాజ్యాంగం ఎదుర్కొంటున్న సవాళ్లు" అనే అంశంపై సెమినార్ నిర్వహించారు. ఈ సందర్భంగా వాసుదేవరెడ్డి మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రశ్నించే గొంతులను నొక్కుతూ రాజ్యాంగబద్ధ సంస్థలను నిర్వీర్యం చేస్తూ,సంపన్న వర్గాల కొమ్ముకాస్తూ, దేశ సంపదను అదానీ అంబానీ లాంటి బడా పెట్టుబడిదారులకు దోచిపెడుతున్నారన్నారు. ఎలాంటి సంప్రదింపు లేకుండా ప్రత్యేక సమగ్ర సవరణ తెచ్చారని, ఇది ఏకపక్ష నిర్ణయం అన్నారు. పౌరసత్వానికి సంబంధించిన దరఖాస్తులు, డాక్యుమెంటరీ ఆధారాలు అవసరం అవుతాయని పేదవారు ఎక్కడినుండి తీసుకొస్తారు అని ప్రశ్నించారు. బీహార్ రాష్ట్రంలో 65 లక్షల ఓట్లు తొలగించారన్నారు. ఎలక్షన్ కమిషన్ బిజెపి పార్టీకి ఏజెంట్ గా పని చేస్తుందన్నారు. రాజ్యాంగ పరిధిని దాటి జోక్యం చేసుకుంటుంది అన్నారు. ఈడి, సిబిఐ, ఐటి, ఎలక్షన్ కమిషన్ లాంటి రాజ్యాంగబద్ధ సంస్థలను నిర్వీర్యం చేస్తుందన్నారు. ప్రశ్నించే మేధావులపై, ప్రతిపక్ష పార్టీల నాయకులపై అడ్డగోలుగా కేసులు నమోదు చేస్తూ ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తుందన్నారు. రచయితలు, మేధావులపై అక్రమ కేసులు బనాయిస్తూ సంవత్సరాల తరబడి జైల్లో నిర్బంధిస్తున్నారన్నారు. సామాన్యులకు రాజ్యాంగ పలాలు దక్కడం లేదని, అన్నారు. ఒక శాతం మంది చేతిలోనే 50 శాతం సంపద పోగుపడిందన్నారు. దేశంలో దారిద్ర రేఖకు దిగువ 45 కోట్ల మంది ఉన్నారని అన్నారు. బిజెపి పాలనలో ఆర్థిక,రాజకీయ, సామాజిక, సాంస్కృతిక అసమానతలు పెరిగిపోయాయి అన్నారు. రాజ్యాంగాన్ని వ్యతిరేకించే వాళ్లే ఇప్పుడు రాజ్యమేలుతున్నారని విమర్శించారు. మత విద్వేషాలు రెచ్చగొట్టడం ద్వారా ప్రజల మధ్య విభజన తీసుకువచ్చి తమ స్వార్థ రాజకీయాలకు వాడుకుంటున్నారన్నారు. బిజెపి హాయంలో దళితులపై దాడులు పెరిగిపోయాయి అన్నారు, క్రిస్టియన్ల పై మైనార్టీలపై పెద్ద ఎత్తున దాడి జరుగుతుందన్నారు. రైతు, కార్మిక, వ్యవసాయ కూలీలు, మరియు పేద మధ్య ప్రజలపై పన్నుల భారం మోపుతుందన్నారు. ఒకపక్క దేశంలో నిరుద్యోగం పెరిగిపోయి ఉపాధి, ఉద్యోగ అవకాశాలు తగ్గాయని దేశంలో బిజెపి అధికారంలోకి వచ్చాక కొత్తగా పరిశ్రమలు సృష్టించకపోగా ప్రభుత్వ రంగ సంస్థలన్నీ నిర్వీర్యం చేస్తూ కారు చౌకగా పెట్టుబడిదారులకు, బడా పారిశ్రామిక వేత్తలకు దోచిపెడుతుందన్నారు. మతం వ్యక్తిగత విశ్వాసం అయినప్పటికీ దానిని రాజకీయాలకు పులిమి బీజేపీ లబ్ధి పొందుతుందని, రైతు వ్యతిరేక నల్ల చట్టాలను తీసుకువచ్చి రైతాంగ పోరాటంతో దిగివచ్చిన మోడీ ప్రభుత్వం మళ్లీ ఇప్పుడు దొడ్డిదారిన అవే చట్టాలను అమలు చేసేందుకు పూనుకుంటుందని అన్నారు.

స్వాతంత్రానికి పూర్వం సాధించుకున్న కొన్ని కార్మిక చట్టాలు స్వాతంత్రం వచ్చాక కార్మికుల పోరాటాలతో సాధించుకున్న చట్టాలను నాలుగు లేబర్ కూల్ గా తీసుకొస్తూ, పని గంటలు పెంచుతూ, ఉద్యోగ భద్రత లేకుండా చేస్తూ, కార్మికులను మరింత బానిసత్వంలోకి నెట్టే విధంగా, పెట్టుబడిదారులకు అనుకూలంగా, వారి లాభార్చన ధ్యేయంగా కేంద్ర ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. పెట్టుబడి దారీ ప్రయోజనాలు ముందుకు సాగాలంటే హక్కులు చట్టాలు, పోరాటాలు సమ్మెలు ఆటంకంగా ఉండకూడదని మోడీ ప్రభుత్వం నాలుగు లేబర్ కోళ్లు ఇతర చట్టాలు, సవరణలు తీసుకువచ్చిందన్నారు.మోడీ ప్రభుత్వం ఎమర్జెన్సీ కాలాన్ని మరిపిస్తుందన్నారు. ఈనాటి అప్రకటిత ఎమర్జెన్సీకి వ్యతిరేకంగా బిజెపి నియంతృత నయా ఫాసిస్ట్ విధానాలకు వ్యతిరేకంగా ఉద్యమించాలన్నారు. దేశ సమైక్యత కోసం లౌకిక శక్తులు ఐక్యం కావాలని, భారత రాజ్యాంగాన్ని రక్షించుకుంటూనే, రాజ్యాంగబద్ధ సంస్థల స్వతంత్రను కాపాడాలన్నారు. ఈ సెమినార్ లో పార్టీ మండల కార్యదర్శి శీలం అశోక్, కమిటీ సభ్యులు సభ్యులు జక్కుల రమేష్ యాదవ్,బాసిర సంపత్ రావు, దండిగారి సతీష్, కన్నం సదానందం, ముద్దమల్ల కుమార్, గేరా రాజకుమారి, క్రాంతి, రాజు, కిరణ్, ఐలయ్య, తిరుపతయ్య, సంపత్ తదితరులు పాల్గొన్నారు

# ఎన్‌టిపిసి గుర్తింపు సంఘం ఎన్నికల షెడ్యూల్ విడుదల..

ఈనెల 25న ఎన్నికలు అదే రోజు ఫలితాలు

జ్యోతి నగర్ ఎన్టిపిసి సెప్టెంబర్ 2 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

ఎన్‌టిపిసి రామగుండం పరిధిలో గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికల నిర్వహణకు సంబంధించిన ఎన్నికల షెడ్యూల్ ను ఎన్నికల అధికారి బిజోయ్‌కుమార్ సిక్దార్ (అధికార ప్రధాన నిర్వాహకుడు%-%మనవ వనరులు) ప్రకటించారు. ఈ ఎన్నికల ద్వారా జాతీయ ద్వైపాక్షిక కమిటీ (ఎన్‌బిసి)కి ప్రతినిధులను ఎన్నుకుని, ఎన్‌టిపిసి సంస్థలో ప్రధాన కార్మిక సంఘాన్ని నిర్ణయించనున్నారు.

సెప్టెంబరు 1న జరిగిన సమావేశంలో మూడు ప్రధాన కార్మిక సంఘాల ప్రతినిధులు ౹ ఎన్‌టిపిసి మజ్దూర్ యూనియన్ (ఐఎన్‌టియుసి), ఎన్‌టిపిసి కర్మిక్ సంఘ్ (బిఎంఎస్), ఎన్‌టిపిసి యునైటెడ్ ఎంప్లాయీస్ యూనియన్ (సిఐటియు)౹ పాల్గొని ఎన్నికల నిర్వహణకు సహకరించేందుకు అంగీకరించారు.

ఎన్నికల అధికారి ప్రకటించిన షెడ్యూల్ ఇలా ఉంది:

సెప్టెంబరు 1, 2025 : ప్రధాన అధికారి, సహాయక అధికారి నియామక ప్రకటన మరియు తాత్కాలిక ఓటర్ల జాబితా విడుదల

సెప్టెంబరు 3, 2025 : అభ్యంతరాలు స్వీకరించే చివరి తేదీ

సెప్టెంబరు 4, 2025 : తుది ఓటర్ల జాబితా విడుదల

సెప్టెంబరు 8, 2025 : అర్హత గల సంఘాల నుండి అభ్యర్థిత్వ పత్రాల దాఖలు (ఉదయం 11.00 నుండి సాయంత్రం 5.00 వరకు)

సెప్టెంబరు 11, 2025 : అభ్యర్థిత్వ పత్రాల ఉపసంహరణకు చివరి తేదీ (ఉదయం 10.00 నుండి మధ్యాహ్నం 3.00 వరకు)

సెప్టెంబరు 12, 2025 : అభ్యర్థిత్వ పత్రాల పరిశీలన, గుర్తుల కేటాయింపు

సెప్టెంబరు 13, 2025 : తుది అభ్యర్థుల జాబితా విడుదల

సెప్టెంబరు 25, 2025 : రహస్య ఓటింగ్ (ఉదయం 6.00 నుండి మధ్యాహ్నం 3.30 వరకు)

సెప్టెంబరు 25, 2025 : ఓట్ల లెక్కింపు సాయంత్రం 4.00 గంటలనుండి

సెప్టెంబరు 25, 2025 : ఫలితాల ప్రకటన

ఎన్నికల సందర్భంగా పరిశ్రమలో శాంతి, క్రమశిక్షణ మరియు సామరస్య వాతావరణం కొనసాగేందుకు అన్ని సంఘాలు సహకరించాలని, ఎలాంటి ఎన్నికల ప్రచారం సెప్టెంబరు 23వ తేదీ సాయంత్రం 6 గంటల తరువాత నిషేధం అని ఎన్నికల అధికారి స్పష్టం చేశారు. ఎన్నికల షెడ్యూల్ విడుదల కావడంతో అన్ని యూనియన్లు ఎన్నికల పోటీ కోసం సన్నాహాలు ప్రారంభించారు.

# పవన్ బర్త్‌డే సందర్భంగా అభినందనలు





### అన్న చిరుతో సహా సినీ ప్రముఖులు విషెష్

పవర్‌స్టార్‌గా సినీ రంగంలో కోట్ల మంది అభిమానులను సొంతం చేసుకొని.. ఉప ముఖ్యమంత్రిగా ప్రజా సేవలోనూ తనదైన ముద్ర వేస్తున్నారు పవన్ కల్యాణ్. సామాన్యులే కాదు.. సినీ ప్రముఖులు సైతం పవన్‌కు అభిమానులే. సెప్టెంబర్ 2 ఆయన పుట్టినరోజు సందర్భంగా సోషల్ మీడియాలో శుభాకాంక్షలు వెల్లువెత్తుతున్నాయి. ఇప్పటికే ఆయన అప్‌కమింగ్ సినిమా పోస్టర్లు సందడి చేస్తుండగా.. స్టార్స్ ఆయనకు విషెస్ చెబుతున్నారు. 'దీర్ఘాయుష్మాన్ భవ..' అంటూ చిరంజీవి ఓ అరుదైన ఫొటోతో పవన్‌కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలి పారు. చలనచిత్ర రంగంలో అగ్ర నటుడిగా, ప్రజా జీవితంలో జనసేనానిగా, ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్య మంత్రిగా ప్రజలకు నిరంతరం సేవలందిస్తున్న కళ్యాణ్ బాబుకి జన్మదిన శుభాకాంక్షలు. ప్రజా సేవలో నువ్వు చూపుతున్న అంకితభావం చిరస్మరణీయం. ప్రజలందరి ఆశీస్సులతో, అభిమానంతో నిండునూరేళ్ల ఆయురారోగ్యాలతో ప్రజలకు మార్గదర్శకుడిగా నిలవాలని ఆశీర్వదిస్తున్నాను. దీర్ఘాయుష్మాన్ భవ అని చిరంజీవి తమ్ముడిని ఆశీర్వదించారు. మన పవర్ స్టార్, డిప్యూటీ- సీఎం పవన్ కల్యాణ్‌కు హృదయపూర్వక పుట్టినరోజు శుభాకాంక్షలు అంటూ అల్లు అర్జున్ విషెస్ తెలిపారు. నాకు పట్టుదల నేర్పించి.. నాలో ఆత్మవిశ్వాసాన్ని నింపిన నా గురువుకు జన్మదిన శుభాకాంక్షలు. హ్యాపీ బర్త్‌డే కల్యాణ్ మామ అంటూ సాయి దుర్గ తేజ్ విషెస్ తెలిపారు. మీరు లక్షల మందికి స్ఫూర్తి. నిజమైన నాయకుడికి జన్మదిన శుభాకాంక్షలు అంటూ దర్శకుడు జ్యోతి కృష్ణ అభినందించారు. తాను ఒక యోగి, ఒక త్యాగి, నూటికి ఒక్కడు కాదు.. కోటికి ఒక్కడు. అతను అక్కడి అమ్మాయికి ఇక్కడి అబ్బాయి కాదు, ఎక్కడున్నా నేను మీకోసం అంటూ ముందడుగు వేసే వకీల్ సాబ్. తానే ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి వర్యులు పవన్ కల్యాణ్. ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు అని పరుచూరి గోపాలకృష్ణ ప్రకటించారు. చరిత్రలో ఒకే ఒక్కడు. కోట్ల మంది గుండెల్లో ఆశాజ్యోతిగా మారిన మహోన్నత వ్యక్తి పవన్ కల్యాణ్. మీ పుట్టుకే ఒక అద్భుతం. హ్యాపీ బర్త్‌డే మై బాస్. మీరు నిండు నూరేళు ఆరోగ్యంగా, ఆనందంగా, మహోన్నతంగా ఉండాలని హృదయపూర్వకంగా కోరుకుంటూ బండ్ల గణేశ్ శుభాకాంక్షలు తెలిపారు.హ్యాపీ బర్త్‌డే పవన్‌కల్యాణ్ గారు.

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609